APTEL 2009/31957
NEELAGIRI VARTHA TELUGU DAILY
# నీలగిరి వార్త
మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్: | మంగళవారం, 28 అక్టోబర్ 2025 | సంపుటి : 17 | సంచిక : 61 | పేజీలు 12 | వెల : 5/-

## తెలంగాణలో నాలుగు రోజులు భారీ వర్షాలు

తెలంగాణలో రాగల నాలుగు రోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భూపాల పల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మహబూబ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం.

## ఐసీయూలో శ్రేయస్ అయ్యర్!



సిడ్నీ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో టీమ్‌ఇండియా అద్భుత విజయం సాధించింది. అయితే, ఫీల్డింగ్ చేస్తుండగా భారత ఆటగాడు శ్రేయస్ అయ్యర్ గాయపడ్డాడు. క్యాచ్ అందుకొనే క్రమంలో బలంగా నేలను తాకాడు. దీంతో అతడి ప్లీహానికి తీవ్ర గాయమైంది. వెంటనే మైదానం వీడిన అతడిని బీసీసీఐ వైద్యబృందం ఆసుపత్రికి తరలించింది. అయితే, తాజాగా అతడిని ఐసీయూలో చేర్చినట్లు వార్తలు వస్తున్నాయి. అంతర్గతంగా రక్తస్రావం కావడంతోనే మేనేజ్‌మెంట్ ఈ నిర్ణయం తీసుకుందని తెలుస్తోంది. "శ్రేయస్ అయ్యం ప్లీహానికి గాయమైంది. అతడి పరిస్థితిపై వైద్యబృందం టెస్టులు చేయించింది. ఆ రిపోర్టులు వచ్చాయి. అంతర్గతంగా రక్తస్రావం జరిగినట్లు పరీక్షల్లో తేలింది. దీంతో వెంటనే అతడిని ఐసీయూలో చేర్చాం. కనీసం రెండు రోజుల నుంచి ఏడు రోజులపాటు అతడు అబ్జర్వేషన్‌లో ఉంటాడు. బ్లీడింగ్ ఆగిపోవడం, ఇన్ఫెక్షన్ కాకుండా ఉంటే అప్పుడు తదుపరి చర్యలు తీసుకుంటాం. టీమ్ వైద్యుడు, ఫిజియో ఎలాంటి రిస్క్ తీసుకోకుండా శ్రేయస్‌ను ఆసుపత్రిలో చేర్చారు. లేకపోతే ప్రాణాల మీదకు వచ్చి ఉండొచ్చు. ప్రస్తుతం అతడి పరిస్థితి కాస్త నిలకడగానే ఉంది. శ్రేయస్ దృఢమైన వ్యక్తి. తప్పకుండా త్వరలోనే కోలుకుని తిరిగి వస్తాడు" అని క్రికెట్ వర్గాలు వెల్లడించాయి.



## డిజిటల్ అరెస్ట్‌లపై సుప్రీం ఆందోళన

### ప్రణాళిక రూపొందించాలని సిబిఐకి ఆదేశం

**న్యూఢిల్లీ:** డిజిటల్ అరెస్టులపై సిబిఐ దర్యాప్తుల జర గాల్సి ఉందన్న అభిప్రాయాన్ని సుప్రీం పేర్కొంది. వరు సగా జరుగుతోన్న సైబర్ నేరాల కారణంగా పలువురు ఆర్థికంగా దోపిడీకి గురవుతున్నారు. దేశ వ్యాప్తంగా ఈ కేసుల తీవ్రతను పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు ఇటీవల వచ్చిన ఓ కేసును సుమోటాగా తీసుకొని విచారణ జరుపుతోంది ఈ నేరాలపై సీబీఐ దర్యాప్తును పర్యవేక్షిస్తానని పేర్కొంది. డిజిటల్ అరెస్టు కారణంగా తాను రూ.కోటి కోల్పోయానని హరియాణాకు చెందిన ఓ వృద్ధ మహిళ వేసిన కేసు నేపథ్యంలో ఈ విచారణ జరుగుతోంది. ఈ సందర్భంగా సీబీఐ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా చేసిన వాదనలను కోర్టు పరిగణనలోకి తీసుకుంది. మయన్మార్, థాయ్‌లాండ్ వంటి ఆఫ్‌షోర్ లొకేషన్ల నుంచి ఇలాంటి కేసులు వెలుగు చూస్తున్నాయని, ఈ కేసుల దర్యాప్తునకు ఒక ప్రణాళికను రూపొందించాలని సీబీఐను ఆదేశించింది. కేంద్ర ఏజెన్సీ దర్యాప్తులో పురోగతిని పరిశీలిస్తామని, దానిని బట్టి అవసరమైన ఆదేశాలను జారీ చేస్తామని పేర్కొంది. అలాగే డిజిటల్ అరెస్టు కేసులకు సంబంధించి వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో నమోదైన ఎఫ్ఐఆర్ వివరాలను సమర్పించాలని ఆయా ప్రభుత్వాలకు నోటీసులు ఇచ్చింది.

## సుప్రీంకోర్టు తదుపరి సిజెఐగా జస్టిస్ సూర్యకాంత్



### కేంద్రానికి సిఫార్సు చేసిన ప్రస్తుత సిజెఐ గవాయ్

న్యూఢిల్లీ: సుప్రీంకోర్టు కొత్త ప్రధాన నాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ నియామకం కానున్నారు. ఆయన పేరును సీజేఐ భూషణ్ రామకృష్ణ గవాయ్ కేంద్రానికి సిఫారసు చేశారు. జస్టిస్ సూర్యకాంత్ పేరును ఒక లేఖలో కేంద్ర న్యాయశాఖ మంత్రికి ఆయన తెలియజేశారు. గవాయ్ వారసుడి ఎన్నిక పక్రియను కేంద్ర ఇటీవల ప్రారంభించిన నేపథ్యంలో తాజా పరిణామం చోటుచేసుకుంది. నిబంధనల ప్రకారం సుప్రీంకోర్టు సీనియర్ జడ్జిని సీజేఐ పదవికి ఎంపిక చేస్తారు.

# జూబ్లీహిల్స్ గెలిస్తేనే!

## రేవంత్ రెడ్డి జాతకం ఏం చెబుతోంది?

- తెలంగాణలో అధికార పార్టీకి సవాల్ గా మారిన ఉప ఎన్నిక
- అనూహ్యంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి తాజా రిఫరెండం
- ప్రధానంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్ఠ కు ఈ ఎన్నిక ఒక అగ్ని పరీక్ష
- రేవంత్ రెడ్డి ఇష్టంగా అభ్యర్థి ఎంపిక వ్యక్తిగతంగా గెలుపు ఒక ఛాలెంజ్
- ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన వ్యవస్థ హైడ్రా పై విమర్శలు, ప్రశంసలు
- ఉచిత బస్సు,రేషన్ కార్డుల పంపిణీ పైనా మిశ్రమ స్పందనే
- ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన వ్యవస్థ హైడ్రా పై విమర్శలు, ప్రశంసలు
- మంత్రులు తరుచు కీచులాడుకోడం విమర్శలకు మరో ముఖ్యకారణం
- రేవంత్ రెడ్డి పథకాలకు జూబ్లీహిల్స్ ఎన్నిక ఒక జవాబు చెబుతుందా?



చెన్నూరి అన్వేషి (ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త )

వచ్చేనెల 11న జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తెలంగాణలో అధికార పార్టీకి సవాల్ గా మారింది. రెండేళ్ల క్రితం అనూహ్యంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి తాజా ఉప ఎన్నిక రిఫరెండంగానే చెబుతున్న నేపథ్యం. నిజానికి కాంగ్రెస్ పార్టీ సిటింగు సీటు కాకపోయినప్పటికీ, అధికారంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత జరుగుతున్న ఎన్నిక కావడంతో ప్రభుత్వ పనితీరుకు ఇది పరీక్షగానే చెబుతున్నారు. ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్ఠకు ఈ ఎన్నిక ఒక అగ్ని పరీక్షగా వ్యాఖ్యానిస్తున్నారు. 2023 నవంబరు 30న తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఆ తర్వాత ఆరు నెలలకు పార్లమెంటు ఎన్నికల జరిగితే అధికార కాంగ్రెస్ 8 పార్లమెంటు స్థానాలను కైవసం చేసుకుని గౌరవం దక్కించుకుంది. ఇక మున్సిపల్, పంచాయతీ ఎన్నికలు జరగాల్సివున్నా, రకరకాల కారణాలతో ఇప్పటివరకు వాయిదాల మీద వాయిదాలు పడుతూనే

-మిగతా 2లో



## దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా సవరణ

- త్వరలో ఎన్నికలు జరుగున్న రాష్ట్రాల్లో నిర్వహణ
- కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్

**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా ఎన్నికల జాబితా లలో సవరణలను చేపట్టనున్నట్టు కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ప్రక టించారు. తొలిదశ బీహార్‌లో విజయవం తంగా ముగిసిందని మలిదశ త్వరలో ఎన్నికలు జరుగనున్న రాష్ట్రాల్లో నిర్వహి స్తామని అన్నారు. సోమవారంనాడిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ వివరాలను సీఈసీ వెల్లడించారు. రెండో విడతలో 9 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాలు ఉంటాయని చెప్పారు. వీటిలో పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు ఉన్నాయి. వివిధ రాష్ట్రాల్లోని ఓటర్ల జాబితాను నవీకరించ డం, ధృవీకరించడం, అనర్హులైన ఓట ర్లను తొలగించడం, నిజమైన ఓటర్లను మాత్రమే జాబితాలో ఉంచడానికి ఎన్నికల కమిషన్ ఈ పక్రియ చేపడుతోంది. ఎన్నికల జాబితా క్వాలిటీపై ప్రతి

-మిగతా 2లో

## దూసుకొస్తున్న మొంథా తుఫాన్

### సిఎం చంద్రబాబుకు ప్రధాని మోడీ ఫోన్

- అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ
- లోకేశ్‌కు ప్రధాని కార్యాలయంతో సమన్వయ బాధ్యతలు
- మంత్రులు అధికారులతో సమీక్షించిన చంద్రబాబు

**అమరావతి:** మొంథా తుఫాన్ రాష్ట్రం వైపు దూసుకొస్తోంది. ఏపీ సీఎం చంద్ర బాబుకు ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్ చేశారు. మొంథా తుపాను ప్రభావం నేపథ్యంలో పలు అంశాలపై సీఎంతో ప్రధాని చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ముందస్తు చర్యలను మోదీ కి చంద్రబాబు వివరించారు. అనంతరం ఆర్టీజీఎస్‌లో మంత్రులు లోకేశ్, అనిత, సీఎస్ విజయానంద్, ఇతర ఉన్నతాది కారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రధాని కార్యాలయంతో సమన్వయం చేసుకోవాలని మంత్రి లోకేశ్‌కు సీఎం సూచించారు. ప్రతి గంటకూ తుపాను కదలికలను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాలు, వరదలకు అవ కాశం ఉన్న ప్రాంతాల్లో ముందస్తు చర్య లు తీసుకోవాలి. కాల్వ గట్లు పటిష్ఠం చేసి పంటలకు నష్టం జరగకుండా చూ డాలి. వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలి. ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. దీంతో

-మిగతా 2లో

## ఆటో కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ రేవంత్ అమలు చేయలేదు

### హరీశ్‌రావు



**హైదరాబాద్,నీలగిరివార్త అక్టోబర్ 27:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన తరువాత ఆటో డ్రైవర్ల పరిస్థితి పూర్తి అధ్వానంగా తయారైందని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. ఎర్రగడ్డలో ఆటో కార్మి కుల సమస్యలను ఆయన అడిగి తెలుసుక న్నారు. అనంతరం అక్కడి నుంచి తెలంగాణ భవన్‌కు ఆటోలో వెళ్లారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లా డుతూ.. కాంగ్రెస్ అధికా రంలోకి వచ్చాక రాష్ట్రంలో 161 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని ఆరోపించారు. ఆటో కార్మికులను రాహుల్‌గాం ధీ మోసం చేసి ఓట్లు దండుకున్నారని ధ్వజమె త్తారు. వారికి సంవత్సరానికి రూ.12 వేలు ఇస్తామని చెప్పి మోసం చేశారన్నారు. "అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా ఆటో కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్క హామీనీ రేవంత్‌రెడ్డి అమలు చేయలేదు. వారిని రోడ్డున పడేశారు. బాకీ పడిన రూ.24 వేలు వెంటనే చెల్లించాలి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌ను ఓడిస్తేనే.. హామీని నెరవేరుస్తారు. చనిపోయిన ఆటో డ్రైవర్ల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 లక్షల చొప్పున చెల్లించాలి" అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.



## మనీవ్యూకు టోపీ..

## 3 గంటల్లో రూ.49 కోట్లు దోచేశారు

నీలగిరివార్త: రుణాలిచ్చే యాప్‌నకే సైబర్ నేరగాళ్లు కుచ్చుటోపీ పెట్టారు. యాప్ ఏపీఐ సిస్టమ్‌లోకి చొరబడిన హ్యాకర్లు.. మూడు గంటల వ్యవధిలోనే రూ.49 కోట్లు కొట్టేశారు. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. విజ్డమ్ ఫైనాన్స్ కంపెనీ ఆధ్వర్యంలో నడుస్తోన్న మనీవ్యూ యాప్ (Moneyview app)ను హ్యాకర్లు టార్గెట్ చేశారు. దుబాయ్, చైనా, హాంకాంగ్, ఫిలిప్పైన్స్ నుంచి అంతర్జాతీయ ముఠా సైబర్ దాడికి పాల్పడింది. యాప్‌నకు చెందిన ఏపీఐ కీని ఉపయోగించి మూడు

-మిగతా 2లో

## మైనార్టీలను మోసం చేసిన కాంగ్రెస్: కేటీఆర్



### బిజెపి స్కూళ్లో శిక్షణ పొందిన రేవంత్

- బిఆర్ఎస్ హయాంలోనే వారికి మేలు జరిగింది
- మేమూ కొన్ని పొరపాట్లు చేసినా..మేలు చేశాం
- బీఆర్ఎ స్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడి

02



## మేము దండుపాళ్యం బ్యాచ్ అయితే వాళ్లు స్టూవర్ట్ పురం దొంగలా?

- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్
- హరీష్ రావు నోటికి ఎంతొస్తే అంత పచ్చిఅబద్దాలు మాట్లాడుతున్నారు
- హరీష్ రావు వెంటనే మంత్రులకు క్షమాపణ చెప్పాలని డిమాండు

02

# మైనార్టీలను మోసం చేసిన కాంగ్రెస్: కేటీఆర్



**హైదరాబాద్: నీలగిరివార్త** రాష్ట్రంలో మైనార్టీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ మైనారిటీలను మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. మైనార్టీల కోసం రూ.4 వేల కోట్ల బ్జడెట్ పెడతామని చెప్పి ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. తాము కూడా కొన్ని కొన్ని పొరపాట్లు చేసి ఉంటే చేసుండొచ్చు కానీ.. ఇండియాలో మైనార్టీలకు కేసీఆర్ చేసినన్ని పనులు ఇంకెవరూ చేయలేదని కొనియా డారు. హైదరాబాద్‌లోని శంషాబాద్‌లో సోమవారం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ మైనారిటీ నేతల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. ఈ విషయాన్ని ఇతర రాష్ట్రాల్లో అసదుద్దీన్ ఒవైసీ కూడా చెప్పారు.. కానీ ఇక్కడ చెప్పరని విమర్శించారు. రాష్ట్రంలో నడుస్తున్నది కాంగ్రె స్ ప్రభుత్వం కాదని.. ఇది కాంగ్రెస్-బీజేపీ కలిసి నడిపిస్తున్న ప్రభుత్వమని మండి పడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క మైనార్టీ ఎమ్మెల్యే కానీ, ఎమ్మెల్సీ కానీ లేరని అన్నారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలోనైనా ఒక్క మైనార్టీ లీడర్‌ను కూడా ఎన్నుకోలేదని దుయ్యబట్టా రు. షబ్బీర్ అలీ, అజారుద్దీన్ లాంటి వారు కూడా కాంగ్రెస్‌కు కనిపించట్లేదా? అని ప్రశ్నిం చారు. ఎమ్మెల్సీ ఇచ్చినట్లే ఇచ్చి అజారు ద్దీన్‌ను పక్కన పెట్టేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రికెట్‌లో అజారుద్దీన్ కట్ షాట్‌లు కొడితే.. ఇక్కడ అజారుద్దీన్‌నే రేవంత్ రెడ్డి కట్ చేసేశారని ÷ర్ అయ్యారు. బుల్డోజర్ రాజ్యం నడవదని యూపీపై రాహుల్ గాంధీ విమర్శించారని.. ఇక్కడ అదే బుల్డోజర్ రాజ్యం నడుస్తుంటే రాహుల్ గాంధీ ఎందుకు సైలెంట్‌గా ఉన్నారని ప్రశ్నించారు. హైడ్రా గురించి రాహుల్ గాంధీ సైలెంట్‌గా ఉంటారని విమర్శించారు. రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌తో పాటు మరో తొమ్మిది మంది ఎమ్మెల్యే పార్టీ మారారని మండిపడ్డారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలను మీరు ఏ పార్టీలో ఉన్నారని వారిని అడగాలని.. వాళ్లు సమాధానం చెప్పలేరని విమర్శించారు. ఇదే విషయంపై కడియం శ్రీహరిని ప్రశ్నిస్తే.. 'ఎక్కడ ఉండాలో అక్కడే ఉన్నా' అని సమాధానం చెప్పారని.. ఇది వాళ్ల పరిస్థితి అంటూ ఎద్దేవా చేశారు. సీబీఐ, ఈడీ, ఐటీ వంటి సంస్థలు మోదీ జేబు నింపే సంస్థలని రాహుల్ గాంధీ విమర్శిస్తే.. రేవంత్ రెడ్డి మాత్రం కాళేశ్వరం కేసు సీబీఐకి అప్పగిస్తారని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి బంధువుకు కేంద్రంలో కాంట్రాక్టులు వస్తాయని.. బదులుగా రేవంత్ రెడ్డి కూడా బీజేపీ నేతలకు లాభం చేకూరుస్తారని ఆరోపించారు. మోదీ తెచ్చిన చట్టాలను బీజేపీ పాలిత రాష్ట్రాలకంటే తొందరగా ఇక్కడ రేవంత్ అమలు చేస్తారని విమర్శించారు.



# మేము దండుపాళ్యం బ్యాచ్ అయితే వాళ్లు స్టూవర్ట్ పురం దొంగలా?

### రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్

### హరీష్ రావు నోటికి ఎంతొస్తే అంత పచ్చిఅబద్దాలు మాట్లాడుతున్నారు

### హరీష్ రావు వెంటనే మంత్రులకు క్షమాపణ చెప్పాలని డిమాండు

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

మేము దండుపాళ్యం బ్యాచ్ అయితే వాళ్లు స్టూవర్ట్ పురం దొంగలా? అంటూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మండిపడ్డారు. హరీష్ రావు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ మంత్రివర్గాన్ని దొంగల ముఠా దండుపాళ్యం బ్యాచ్ అంటూ మాట్లాడిన మాజీ మంత్రి టి.హరీష్ రావు వెంటనే మంత్రులకు క్షమాపణ చెప్పాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. మేము దండుపాళ్యం బ్యాచ్ అయితే వాళు (బీఆర్ఎస్) స్టూవర్ట్ పురం దొంగలా? అంటూ మండిపడ్డారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ కేబినెట్ మీటింగ్ లో మంత్రులు కమీషన్ల పంపకాల గూర్చి మాట్లాడుకున్నారని, సీఎం రేవంత్ రెడ్డిపి ప్రభుత్వం మీద, పాలన మీద పట్టులేదంటూ హరీష్ రావు అబద్దపు ఆరోపణలు చేశారన్నారు. గతంలో మంత్రిగా, ఉద్యమ నాయకుడిగా పనిచేసిన హరీష్ రావు రాజకీయాల కోసం కేబినెట్ లో మాట్లాడని అంశాలను మాట్లాడినట్లుగా తప్పుడు ప్రచారం చేయడం సిగ్గుచేటని లక్ష్మణ్ మండిపడ్డారు. హరీష్ రావు నోటికి ఎంతొస్తే అంత పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారన్నారు. బలహీన వర్గాల మంత్రులు ఉన్న కేబినెట్ ని దండుపాళ్యం బ్యాచ్ అని ఎలా అంటాడు? అని ప్రశ్నించారు. తక్షణమే మంత్రులకు హరీష్ రావు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

# జూబ్లీహిల్స్ గెలిస్తేనే!

మొదటి పేజీ తరువాయి

ఉన్నాయి. ఇలాంటి సమయంలో అనూహ్యంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రావడం, నేరుగా ప్రజల తీర్పు ఇవ్వనుండటం వల్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పనితీరుకు పరీక్షగానే భావిస్తున్నారు.

2023 డిసెంబరులో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో ప్రధానంగా హైదరాబాదులో ఆక్రమణల తొలగింపునకు ఆయన ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన వ్యవస్థ హైడ్రా. దీనిపై రకరకాల విమర్శలు, ప్రశంసలు వినిపిస్తున్నాయి. అయితే ప్రజలు ఏమనుకుంటున్నారనేది ఇంతవరకు స్పష్టం కాలేదు. అదేవిధంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపైనా మిశ్రమ స్పందనే ఉంది. ఇక రేషన్ కార్డుల పంపిణీ, గృహ నిర్మాణాలు ఇలా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు కార్యక్రమాలపై ఇప్పటివరకు ప్రజాభిప్రాయం ఏంటో తెలుసుకునే అవకాశం లేకుండాపోయింది. వీటిన్నటికీ జూబ్లీహిల్స్ ఎన్నిక ఒక జవాబు చెబుతుందా? అనే ఉత్కంఠ కొనసాగుతోంది.

మరోవైపు కాంగ్రెస్ పార్టీలో పరిస్థితులు ఏమంత ఆశాజనకంగా లేవనే టాక్ వినిపిస్తుంది. చాలాకాలం తర్వాత కాంగ్రెస్ సంస్కృతిని చూస్తున్న ప్రజలు రాష్ట్రంలో కాంగ్రెస్ నేతల తీరుపై అసంతృప్తిగా ఉన్నారని కూడా అంటున్నారు. మంత్రులు కూడా బహిరంగంగా కీచులాడుకోవడం విమర్శలకు కారణమవుతోంది. ఈ పరిస్థితులలో ప్రజాభిప్రాయం ఎలా ఉందనేది ఆసక్తిరేపుతోంది. కాంగ్రెస్ అంతర్గత రాజకీయాలు ప్రజలను ప్రభావితం చేస్తున్నాయా? లేదా? అన్న చర్చ నడుమ జరగనున్న ఈ ఎన్నిక ఒక స్పష్టతనిచ్చే అవకాశం ఉందంటున్నారు. అంతేకాకుండా జూబ్లీహిల్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిమతం మేరకు అభ్యర్థి ఎంపిక జరిగింది. దీంతో వ్యక్తిగతంగా కూడా ఇక్కడ గెలుపు సీఎం రేవంత్ ప్రతిష్టకు పరీక్షగానే చెబుతున్నారు.

ఈ పరిస్థితుల్లో జూబ్లీహిల్స్ లో గెలిస్తే రేవంత్ రెడ్డి నాయకత్వంపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని చెప్పుకోవచ్చునని అంటున్నారు. అంతేకాకుండా ఇన్నాళ్లు కీచులాటల కు దిగుతున్న మంత్రులు, ఇతర నేతలు కూడా సైలెంటు అవ్వాల్సిన అవసరం ఉంటుందని అంటున్నారు. మరోవైపు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు కూడా ప్రజామోదం లభించినట్లు అవుతుందని అంటున్నారు. ముఖ్యంగా హైడ్రా మరింత దూకుడుగా పనిచేసే అవకాశం ఉంటుందని అంటున్నారు. లేనిపక్షంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలన్నీ పునఃసమీక్షించుకోవాల్సి వుంటుందని అంటున్నారు. దీంతో జూబ్లీహిల్స్ ఎన్నిక సీఎం రేవంత్ రెడ్డి జాతకాన్ని మార్చేదిగా వ్యాఖ్యానిస్తున్నారు.

# దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా సవరణ

మొదటి పేజీ తరువాయి

ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీలు లేవనెత్తుతున్నందున ఎస్ఐఆర్ ప్రక్రియ చేపట్టడం అవసరమైందని సీఈసీ చెప్పారు. 1951 నుంచి 2004 వరకూ 8 సార్లు ఎస్ఐఆర్ నిర్వహించామని, చివరిసారిగా 21 ఏళ్ల క్రితం 2002-2004 మధ్య చేపట్టామని చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల బిహార్‌లో తొలి విడత ఎస్ఐఆర్ పూర్తి చేసినట్లు చెప్పారు. ఎస్ఐఆర్ ఫేజ్-2 షెడ్యూల్‌ను ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 28 నుంచి నవంబర్ 3 వరకూ ప్రింటింగ్/ ట్రైనింగ్ ఉంటుంది. నవంబర్ 4 నుంచి డిసెంబర్ 4 వరకూ హౌస్ టు హౌస్ ఎన్యూమరేషన్ ఫేజ్ ఉంటుంది. హియరింగ్/వెరిఫికేషన్ ప్రక్రియ డిసెంబర్ 9 నుంచి 2026 జనవరి 31 వరకూ జరుగుతుంది. 2026 ఫిబ్రవరి 7న తుది ఎన్నికల జాబితా విడుదలవువుంది.రెండో విడత ఎస్ఐఆర్ జరుగనున్న రాష్ట్రాల్లో ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్ , తమిళనాడు, గోవా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, గుజరాత్, కేరళ, రాజస్థాన్ ఉన్నాయి. కేంద్ర పాలిత ప్రాంతాల్లో అండమాన్ నికోబార్ ఐలాండ్స్, లక్షద్వీప్, పుదుచ్చేరి ఉన్నాయి.

## మనీవ్యాకు టోపీ.. 3 గంటల్లో రూ.49 కోట్లు దోచేశారు

మొదటి పేజీ తరువాయి

గంటల వ్యవధిలో రూ.49 కోట్లను 653 నకిలీ ఖాతాల్లోకి బదిలీచేశారని బెంగళూరులోని సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ (CCB) వెల్లడించింది. దుబాయ్‌లోని భారత సంతతికి చెందిన వ్యక్తి ఈ దాడికి సూత్రధారని వెల్లడించింది. బెళగా విలోని ఇస్మాయిల్ నుంచి వర్చువల్ ప్రైవేట్ సర్వర్(VPS)ను కొనుగోలు చేసి, సైబర్ దాడికి పాల్పడ్డాడు.ఈ కేసులో బెంగళూరుకు చెందిన సీసీబీ.. ఇస్మాయిల్‌తో పాటు మహా రాష్ట్రకు చెందిన మరో వ్యక్తిని అరెస్టు చేసింది. ఈ రెండో నిందితుడు పేరు మీద ఉన్న నకిలీ ఖాతాకు కూడా డబ్బు బదిలీ అయింది. అలాగే ఇతర బ్యాంక్ ఖాతాల్లోని రూ.10 కోట్లను అధికారులు ఫ్రీజ్ చేశారు. ల్యాప్‌టాప్‌లు, పెన్‌డ్రైవ్ లను సీజ్ చేశారు. దుబా య్‌లో ముగ్గురు, హాంకాంగ్‌లో ఇద్దరు అనుమానితులను గుర్తించారు. వారిని పట్టుకునేం దుకు అంతర్జాతీయ సంస్థలతో కలిసి పనిచేస్తున్నట్లు వెల్లడిం చారు. కాగా, మనీవ్యా వంటి యాప్‌లు.. బ్యాంకులు, సర్వర్లతో కమ్యూనికేట్ చేయడానికి అనుమతించే డిజిటల్ ఇంటర్‌ఫేస్‌నే ఏపీఐ అంటారు.

# దూసుకొస్తున్న మొంథా తుఫాన్

మొదటి పేజీ తరువాయి

అప్రమత్తమైన అధికార యంత్రాంగం అన్ని విధాలుగా చర్యలు చేపట్టింది. ఇక మొంథా తుఫాన్ ప్రభావంపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో ప్రధాని నరేంద్ర మోడీ ఫోన్లో మాట్లాడారు. కేంద్ర సాయం పూర్తి స్థాయిలో ఉంటుందని ప్రధాని హామీ ఇచ్చారు. ఇక మొంథా తుఫాను ప్రభావంపై సచివాలయం నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. తుఫానుపై ఆర్టీజీఎస్‌లో మంత్రులు, అధికారులతో చర్చించారు. ప్రతీ గంటకు తుఫాన్ కదలికలను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వర్షాలు, వరదలకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. కాలువ గట్లు పటిష్టం చేసి పంట నష్టం జరగకుండా చూడాలని అధికారులకు చెప్పారు. ఈ సమీక్షలో మంత్రులు లోకేష్, అనిత, సీఎస్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రోవైపు ప్రస్తుతం కాకినాడకు 680 కి.మీ దూరంలో ఉన్న మొంథా తుఫాన్.. 16 కి.మీ వేగంతో తీరాన్ని సమీపిస్తోంది. దీని ప్రభావంతో కృష్ణా జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. గుంటూరు, బాపట్ల, ఎన్టీఆర్, పల్నాడు, పశ్చిమ గోదావరి జిల్లాలకు భారీ వర్షాలు పడనున్నాయి. మంగళవారం రాత్రికి తుఫాన్ తీరాన్ని తాకే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

## లాటరీలో మూడు మద్యం దుకాణాలు వచ్చేశాయ్..



**తెలంగాణ:నీలగిరివార్త** రాష్ట్రంలోని ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలో మద్యం దుకాణాల లైసెన్సుల కేటాయింపు ప్రక్రియ కొనసాగుతోంది. ఉమ్మడి మెదక్ జిల్లా కలెక్టర్ల పర్యవేక్షణలో లక్కీ డ్రా ద్వారా లైసెన్సులను కేటాయించనున్నారు. ఈసారి దరఖాస్తుల సంఖ్య తగ్గినప్పటికీ, ప్రభుత్వానికి ఆదాయం మాత్రం గణనీయంగా పెరిగింది. నెల 4వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ఉమ్మడి మెదక్ జిల్లాలోని 243 వైన్స్ దుకాణాలకు గాను 8,634 దరఖాస్తులు వచ్చాయి. ఒక్కో దరఖాస్తు ఫీజును ప్రభుత్వం రూ. 3 లక్షలకు పెంచడంతో.. కేవలం దరఖాస్తుల రూపంలోనే ప్రభుత్వానికి రూ. 259.02 కోట్ల భారీ ఆదాయం సమకూరింది. గత పాలసీ కాలంలో దరఖాస్తు ఫీజు రూ. 2 లక్షలు ఉన్నప్పుడు 12,227 దరఖాస్తులు రాగా.. అప్పుడు రూ. 244.54 కోట్ల ఆదాయం వచ్చింది. ఫీజును పెంచడం వలన దరఖాస్తుల సంఖ్య 3,593 తగ్గినప్పటికీ.. ప్రభుత్వానికి అదనంగా రూ. 14.48 కోట్ల ఆదాయం లభించింది. రెండేళ్ల గడువుతో ఈ లైసెన్సులు కేటాయించనున్నారు.

జిల్లా కలెక్టర్ ప్రవీణ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ లక్కీ లాటరీలో కొన్ని ఆసక్తికర సన్నివేశాలు చోటు చేసుకున్నాయి. సంగారెడ్డి పట్టణానికి చెందిన రాజేశ్వర్ గౌడ్ అతని సిండికేట్ మొత్తం 24 షాపులకు టెండర్లు వేయగా.. వారికి ఏకంగా మూడు వైన్స్ షాపులు (షాప్ నెంబర్ 1, 3, 8) లాటరీ ద్వారా దక్కాయి. అదేవిధంగా.. నారాయణఖేడ్ ప్రాంతానికి చెందిన నరసింహ గౌడ్, దిలీప్ గౌడ్, ప్రభు గౌడ్ ల సిండికేట్‌కు కూడా వరుసగా మూడు షాపులు (షాప్ నెంబర్ 82, 83, 84) దక్కడంతో.. వారు కూడా హ్యాట్రిక్ కిక్‌ను ఆస్వాదించారు. సదాశివపేట మున్సిపాలిటీలోఉన్న 16వ నెంబరు వైన్స్ షాపు వరుసగా ఏడేళ్లుగా ఒకే గ్రూప్‌కు దక్కుతుండటం గమనార్హం. గతంలో 'సరిత' పేరుపై దక్కిన షాపు, ఈసారి కూడా అదే మహిళ పేరుపై డ్రా వెళ్లడంతో ఆ గ్రూప్ సంతోషం వ్యక్తం చేసింది. ఎక్సైజ్ శాఖ అధికారులు ఈ లాటరీ ప్రక్రియలో నెంబర్ కన్ఫ్యూజన్ రాకుండా ప్రత్యేక గుర్తులు ఉన్న టోకెన్లను ఏర్పాటు చేశారు.

సంగారెడ్డి జిల్లాలో జరిగిన వైన్స్ టెండర్ల ప్రక్రియలో ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. మునిపల్లి మండలం తాటిపల్లికి చెందిన షాప్ నెంబర్ 24 లైసెన్సు కోసం ఎక్సైజ్ శాఖ నిబంధనల ప్రకారం కనీసంగా 20 దరఖాస్తులు రావాలి. కానీ ఈ షాపునకు కేవలం 19 దరఖాస్తులు మాత్రమే అందడంతో.. అధికారులు ఆ టెండర్ ప్రక్రియను నిలిపివేశారు. ఈ షాపు టెండర్ ప్రక్రియను డిసెంబర్ 1వ తేదీ లోపు తిరిగి రీషెడ్యూల్ చేస్తామని అధికారులు వెల్లడించారు.

# రాహుల్‌ను విమర్శించే స్థాయి నీదికాదు

### హరీష్ రావుకు మంత్రి పొన్నం గట్టిగా సమాధానం

**హైదరాబాద్:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గురించి మాట్లాడే స్థాయి హరీశ్ రావుకు లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు వ్యాఖ్యలపై మంత్రి పొన్నం స్పందించారు. ఆటో డ్రైవర్లను ఆదుకునే బాధ్యత తమదని చెప్పారు. కేబినెట్ పై హరీశ్ రావు చేసిన ఆరోపణలు అవాస్తవమని కొట్టిపారేశారు. డైవర్షన్ పాలిటిక్స్ ను హరీష్ రావు బంద్ చేయాలని హెచ్చరించారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కంటోన్మెంట్ ఫలితాలు రిపీట్ కాబోతున్నాయని స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ లో తమ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో దూసుకుపోతుందన్నారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ఓడిపోతే కనీసం రేవంత్ రెడ్డికి బుద్ధి వస్తుందని.. ఆటో కార్మికులకు ఇస్తానన్న హామీలు నెరవేరుస్తారని బీఆర్ఎస్ మాజీమంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ. 12000 ఇస్తామని మోసం చేసిందని దుయ్యబట్టారు.

## తుపాను ఎఫెక్ట్.. 43 రైళ్లు రద్దు..

**ఆంధ్రప్రదేశ్:** రాష్ట్రాన్ని మొంథా తుపాను భయపెడు తోంది. ఇప్పటికే రాష్ట్రంలో తుపాను ప్రభావం మొదలై.. పలుచోట్ల వర్షం కురుస్తోంది. ఈ నేపథ్యంలో ఈస్ట్ కోస్ట్ రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. మొంథా తుపాను ప్రభావం కారణంగా భారీ వర్షాలు కురవనున్న నేపథ్యంలో ప్రయాణికుల భద్రతను దృష్టిలో పట్టుకుని పలు రైళ్లను ఈస్ట్ కోస్ట్ రైల్వే రద్దు చేసింది. విశాఖపట్నం మీదుగా నడిచే 43 రైళ్లను ఈస్ట్ కోస్ట్ రైల్వే రద్దు చేసింది. 27,28,29వ తేదీలలో విశాఖపట్నం మీదుగా నడిచే 43 రైళ్లను రద్దు చేస్తున్నట్లు ఈస్ట్ కోస్ట్ రైల్వే ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ 43 రైళ్లల్లో సూపర్ ఫాస్ట్, ఎక్స్‌ప్రెస్, మెము, ప్యాసింజర్ రైళ్లు ఉన్నాయి.

# మొంథా తుపాను.. రూ.3000 సాయం.. ప్రకటించిన సీఎం



**ఆంధ్రప్రదేశ్:** రాష్ట్రంపై మొంథా తుపాను ప్రభావం నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మొంథా తుపాను ఏపీ తీరం వైపు దూసుకువస్తున్న నేపథ్యంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లు. ఎస్పీలతో సమీక్షించారు. టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం.. అధికారులకు పలు సూచనలు చేశారు. పునరావాస కేంద్రాల్లో అన్ని సదుపాయాలు కల్పించాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. అలాగే పునరావాస కేంద్రాల్లో ఉండే ఒక్కో కుటుంబానికి 3000 రూపాయలు చొప్పున అందించాలని అధికారులను ఆదేశించారు. నగదు సాయంతో పాటుగా ఒక్కో కుటుంబానికి 25 కిలోల బియ్యం, ఇతర నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో ప్రజల కోసం వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని.. అత్యవసర వైద్య సేవలు అందించేలా జిల్లాల్లో వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

మరోవైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై మొంథా తుపాను ప్రభావాన్ని గంటగంటకూ అంచనా వేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఎలాంటి పరిస్థితి వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. మొంథా తుపాను వలన ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాతావరణం మీద, తుపాను కదలికల మీద ప్రజలకు ఎప్పటికప్పుడు వాస్తవ సమాచారం అందించాలని సూచించారు. సముద్రతీర ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేయాలని.. వారిని వెంటనే పునరావాసం కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు.

నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
మంగళవారం
28.10.2025

# నవంబర్ 1న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్

**రాకేష్ కిషోర్ పై వెంటనే దేశద్రోహం కేసు నమోదు చేయాలి.**

**- సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి,ఆర్ గవాయి పైన జరిగిన దాడి చేసిన రాకేష్ కిషోర్ ని అరెస్ట్ చేయాలి**

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 27:**

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) గవాయి మీద జరిగిన దాడిని ఖండిస్తూ ఎల్కతుర్తి మండల కేంద్రంలో అడ్డూరి అనిల్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి అధ్యక్షతన జరిగిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పిఎస్ హనుమకొండ జిల్లా ఇన్చార్జి కందుకూరి సోమన్న మాదిగ ఎంఎస్పి హనుమకొండ జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయి మీద జరిగిన దాడి ముమ్మాటికీ కావాలని జరిగిన దాడి ఇది ఈ దాడి న్యాయ వ్యవస్థ భారత ప్రజాస్వామ్య వ్యవస్థపై మరియు దళిత సమాజంపై జరిగిన దాడిగా భావించుకుంటాం. తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఈ కేసును సుమోటగా తీసుకొని దాడికి పాల్పడిన రాకేష్ కిషోర్ ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు .నవంబర్ 1న హైదరాబాద్ లో జరిగే దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శనకు ఎల్కతుర్తి మండల%శీ% నుండి ప్రతి గ్రామ%శీ% నుండి బస్సులను ఏర్పాటు చేసుకొని అధిక సంఖ్యలో జనం తరలివచ్చి హైదరాబాదులో జరిగే దళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ ఎల్కతుర్తి మండల కో ఇన్చార్జి బొంకూరి కార్తీక్ మాదిగ చింతలపల్లి గ్రామ ఉపాధ్యక్షులు శనిగరపు వంశీ మాదిగ ఎల్తూరి సురేష్ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు దామర గ్రామ శాఖ అధ్యక్షులు గంగారపు రాజుమాదిగ అడ్డూరి ప్రశాంత్ నారపాక రవీందర్ ఎర్రోళ్ల సతీష్ దాట్ల రవి తదితరులు పాల్గొన్నారు



# ఎంఐఎం కి వోట్ వేయకపోవడమే మన బలం

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నారపరాజు రాంచందర్ రావు కీలక వ్యాఖ్యలు**

**ఈ ఎన్నికలో అసలు పోటీ తమకు, ఎంఐఎం పార్టీకి మధ్యనే!**

**నియోజకవర్గానికి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు చేసిందేమీ లేదు**

**(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నిక సమీపిస్తున్న వేళ బీజేపీ తన ప్రచారంలో దూకుడు పెంచింది. ఈ ఎన్నికలో అసలు పోటీ తమకు, ఎంఐఎం పార్టీకి మధ్యేనని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజలు బీజేపీకి ఓటు వేయకపోతే, మజ్లిస్ సీట్ల సంఖ్య 8కి పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

**జూబ్లీహిల్స్ ఎన్నికపై పార్టీ భవిశ్యత్ వ్యూహాలు, సమీక్షా సమావేశం**

జూబ్లీహిల్స్ స్థానాన్ని ఎలాగైనా కైవసం చేసుకునేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాంచందర్ రావు అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ప్రచారంలో నగరంలోని కార్పొరేటర్లు, పార్టీ శ్రేణులను విస్తృతంగా భాగస్వామ్యం చేయాలని ఈ సందర్భంగా నిర్ణయించారు.

**నియోజకవర్గానికి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు చేసిందేమీ లేదు**

రాంచందర్ రావు మాట్లాడుతూ, జూబ్లీహిల్స్‌లో ఎంఐఎంను ఆపాలంటే బీజేపీని గెలిపించాలి అని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు చేసిందేమీ లేదని ఆయన విమర్శించారు. 2028లో జరిగే సాధారణ ఎన్నికల్లో బీజేపీ గెలుపుకు జూబ్లీహిల్స్‌ఉపఎన్నిక నాంది పలకాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. నామినేషన్ల పర్వం ముగియడంతో ఇతర పార్టీలు కూడా ప్రచారాన్ని ముమ్మరం చేశాయి.ఈ ఉపఎన్నికకు నవంబర్ 11న పోలింగ్, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు జరగనుంది.



# శ్రీ భద్రకాళి అమ్మవారి దేవస్థానంలో

**మొదటి కార్తిక మాస సోమవారం సందర్భంగా**

**శ్రీ భద్రేశ్వర స్వామికి లక్ష పుష్పార్చన.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో కార్తీక మాసము మొదటి సోమవారమును పురస్కరించుకొని దేవాలయములో శ్రీ భద్రేశ్వరస్వామి వారికి అభిషేకములు నిర్వహించిన తదువరి లక్ష పుష్పార్చన నిర్వహించారు. సాయంకాలం కార్తీక దీపోత్సవం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయుట జరిగినది. ఈ దీపోత్సవంలో అనేక మంది భక్తులు పాల్గొన్నారు. అనంతరం దీపోత్సవంలో పాల్గొన్న ముత్తయిదువలకు శ్రీయుత కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ఆదేశాల ప్రకారముగా వాయినాలు ఇవ్వడం జరిగినది. ఈ దీపోత్సవం కార్యక్రమాన్ని దేవాలయ కార్యని ర్వహణాధికారి శ్రీమతి రామల సునీత మొదటి దీపాన్ని వెలిగించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్త శ్రీ తానువునూరి వీరన్న, దేవాలయ సిబ్బంది మరియు శ్రీ లక్ష్మి శ్రీనివాస సేవా ట్రస్ట్ సభ్యులు అనేక మంది భక్తులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఓటర్ల మద్దతు ఎవరికి?

# టెన్షన్ టెన్షన్ అవుతున్న అభ్యర్థులు








**చెన్నూరి అన్వేషి (ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల హీట్ రోజురోజుకీ పెరుగుతోంది. ఈ ఎన్నికల్ని కేవలం ఒక నియోజకవర్గ పోరు అని చెప్పడం సరైంది కాదు, ఇది మూడు ప్రధాన పార్టీల ప్రతిష్ఠాత్మక పోరాటంగా మారింది.జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఇప్పుడు తెలంగాణలో అత్యంత కీలకంగా మారింది. కాంగ్రెస్ పార్టీకి,బీఆర్ఎస్ పార్టీకి,బీజేపీ కి సమాంతరంగా ఈ ఎన్నిక సవాల్ విసురుతోంది.

**యాదవ వర్గం నుంచి వచ్చిన నవీన్ యాదవ్ కు అదే ప్లస్ అనినమ్మకం**

ఇది ఏ ఒక్క పార్టీకి అత్యంత కీలకమని చెప్పలేం. అన్ని పార్టీలు ఇక్కడ పాగా వేసి తమ సత్తా చాటుకోవాలని చూస్తున్నాయి. ఇందులో భాగంగా మూడు పార్టీల నేతలు జూబ్లీహిల్స్ ను చుట్టేస్తున్నారు. స్లమ్ ఏరియాల నుంచి లగ్జరీ అపార్ట్మెంట్స్ దాకా అందర్నీ కలుస్తున్నారు. తాము చేయాలనుకున్న పనులను చెబుతూ ప్రత్యర్థి పార్టీలపై రకరకాల ప్రచారాలు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి నవీన్ యాదవ్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. జూబ్లీహిల్స్ లో బలమైన యాదవ సామాజిక వర్గం నుంచి వచ్చారు కాబట్టి అది ఆయనకు ప్లస్ అవుతుందని భావిస్తున్నారు. అలాగే అధికార కాంగ్రెస్ పార్టీకి ఎంతైనా కొంత సానుకూలత ఉంటుందని ఆయన ఉద్దేశం. పైగా ఎంఐఎం మద్దతు ఉండటంతో ముస్లిం ఓట్లు తనకే గంపగుత్తగా పడతాయని ఆశి స్తున్నారు.

**సెంటిమెంటును నమ్ముకుంటున్న బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత**

దీంతో పాటు ఇప్పటికే రెండుసార్లు పోటీ చేసి ఓడిపోయారు కాబట్టి ఆ సానుభూతి కూడా కలిసొస్తుందని

కాంగ్రెస్
ఎ ా రీ ట

అంచనా!మరోవేపు బీఆర్ఎస్ పరిస్థితి చూస్తే మాగంటి సునీత సెంటిమెంటును ఎక్కువగా నమ్ముకుంటున్నారు. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ చనిపోవడం వల్ల వచ్చిన ఎన్నిక కాబట్టి ప్రజలు తనకి మద్దతు ఇస్తారని పైగా గోపీనాథ్ కు జూబ్లీహిల్స్ లో ఉన్న పట్టు తనకు ప్లస్ పాయింట్ గా భావిస్తున్నారు సునీత. కెసిఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి పనులు కూడా తనకు ఓట్లు తెస్తాయని ఆశిస్తున్నారు. అలాగే కేసిఆర్ హయంలో ఇచ్చిన సబ్సిడీ గొర్రెలు యాదవ కమ్యూనిటీ ని తమ వైపు చూసేలా చేస్తాయని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు.

**బీజేపీ అభ్యర్థి ప్రదీప్ రెడ్డి కి గతంలో పోటీ చేసిఓడిపోయిన సెంటిమెంట్**

ఇటు బీజేపీ విషయానికి వస్తే లంకల ప్రదీప్ రెడ్డి గతంలో పోటీ చేసి ఓడిపోయారు కాబట్టి ఆ సెంటిమెంట్ కొంత వర్కౌట్ అవుతుందని భావిస్తున్నారు. పైగా జూబ్లీహిల్స్ లో బిజెపి పార్టీకి మంచి పట్టు ఉంది కాబట్టి అవి ఓట్లు తెచ్చి పెడతాయి అంటున్నారు ప్రదీప్ రెడ్డి. అందులోనూ కిషన్ రెడ్డి సపోర్ట్ బలంగా ఉంది. ఆ విషయాలపై ఆయన ఫోకస్ పెడుతున్నారు. అయితే జూబ్లీహిల్స్ లో ఎవరికి ఎంత ఓట్లు వస్తాయనేది అప్పుడే చెప్పలేము. ఈసారి ఓఆర్ఆర్ బాధితులు, ఫార్మాసిటీ బాధితులు కూడా జూబ్లీహిల్స్ లో పోటీ చేస్తున్నారు. కాబట్టి ఎవరి ఓట్లు ఎటువైపు చీలిపోతాయి అనేది అంత ఈజీగా చెప్పలేము. మరి ఎవరికి జూబ్లీహిల్స్ కుర్చీ దక్కుతుందో చూడాలి.జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఇప్పుడు తెలంగాణలో అత్యంత కీలకంగా మారింది. కాంగ్రెస్ పార్టీకి, బిఆర్ఎస్ పార్టీకి, బిజెపికి సమానంగా ఈ ఎన్నిక సవాల్ విసురుతోంది. ఇది ఏ ఒక్క పార్టీకి అత్యంత కీలకమని చెప్పలేం. అన్ని పార్టీలు ఇక్కడ పాగా వేసి తమ సత్తా చాటుకోవాలని చూస్తున్నాయి. ఇందులో భాగంగా మూడు పార్టీల నేతలు జూబ్లీహిల్స్ ను చుట్టేస్తున్నారు. స్లమ్ ఏరియాల నుంచి లగ్జరీ అపార్ట్మెంట్స్ దాకా అందర్నీ కలుస్తున్నారు. తాము చేయాలనుకున్న పనులను చెబుతూ ప్రత్యర్థి పార్టీలపై రకరకాల ప్రచారాలు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి నవీన్ యాదవ్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. జూబ్లీహిల్స్ లో బలమైన యాదవ సామాజిక వర్గం నుంచి వచ్చారు కాబట్టి.. అది ఆయనకు ప్లస్ అవుతుందని భావిస్తున్నారు. అలాగే అధికార కాంగ్రెస్ పార్టీకి ఎంతైనా కొంత సానుకూలత ఉంటుందని ఆయన ఉద్దేశం. పైగా ఎంఐఎం మద్దతు ఉండటంతో ముస్లిం ఓట్లు తనకే గంపగుత్తగా పడతాయని ఆశిస్తున్నారు.

# అటు వైన్స్ ఇటు మిల్లు మధ్యలో

# నత్తనడకన రోడ్ మరమ్మత్తు పనులు!

**ఎల్కతుర్తి**
**సిద్దిపేట ఎన్‌హెచ్-563**
**లింక్ రోడ్ జాప్యం ప్రజల**
**సహనానికి పరీక్ష!ఇది రాష్ట్ర ప్రభుత్వ**
**నిర్లక్ష్యమా? లేక కేంద్రం**
**వైఫల్యమా? కాంట్రాక్టర్ల**
**దుస్సాహసమా?**

**ఎల్కతుర్తి నీలగిరి వార్త**
**( ప్రత్యేక ప్రతినిధి) అక్టోబర్ 27:**

హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల పరిధిలోని ఎన్‌హెచ్ 563 జాతీయ రహదారికి అనుసంధానమయ్యే ఎల్కతుర్తి సిద్దిపేట లింక్ రోడ్ పనులు కొన్ని నెలలుగా నత్తనడకన సాగుతూ వాహన రాకపోకల్లో గందరగోళం ట్రాఫిక్ సమస్యలు మరియు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి ప్రస్తుతం ఈ రహదారి పనులు వైన్ షాప్ మరియు రైస్ మిల్లు మధ్య పూర్తిగా ఆగిపోవడంతో వాహనాలు నిలిచిపోవడం లారీలు ట్రాక్టర్లు సడలకుండా నిలబడటం రోజువారీ దృశ్యమైంది అదనంగా రైస్ మిల్లు నుండి వెలువడే బియ్యపు పొట్టు, దుమ్ము, పొల్యూషన్ వలన వాతావరణం కాలుష్యమై వాహన దారులు పాదచారులు స్థానికులు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు అంతేకాకుండా ఈ మిల్లుకు అనుకోని ఉన్న ప్రైవేట్ పాఠశాల కూడా ఉంది ఈ మిల్లు నుండి వెలువడిన బియ్యం పొట్టు (ఉనుక) వలన దాని క్రింద పాములు విషపు కీటకాలు నివాసం ఉండడం వలన ప్రక్కనే ఉన్న పాఠశాల పిల్లలకు ఎప్పటికి అయిన ప్రమాదం జరిగే అవకాశం ఉంది మరియు రోడ్ మరమ్మతుల విషయంలో తవ్వకాలు చేసిన తర్వాత రహదారిని సరిగా పునర్నిర్మించకపోవడం వర్షాల సమయంలో గుంతల్లో నీరు నిలవడం వలన ప్రమాదాలు చోటుచేసుకునే పరిస్థితి ఏర్పడింది పని ఆలస్యం వెనుక ఉన్న కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం పనితీరుపై అధికారులు మౌనం వహించడం ప్రజల్లో ఆగ్రహం కలిగేలా చేస్తుంది ఎవరికి కాంట్రాక్ట్ ఇచ్చారు? ఎందుకు ఇంత కాలంగా పనులు ఆగిపోయాయి? ఉన్నతాధికారులు ఎక్కడున్నారు?"అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు ఆర్‌బి శాఖ అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు పర్యవేక్షణలో ఉన్న ఇంజనీర్లు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆగ్రహంగా ప్రశ్నిస్తున్నారు ప్రభుత్వం అధికారులు కాంట్రాక్టర్ల మధ్య నిర్లక్ష్యం బాధ్యతారాహిత్యం లాభాల దోపిడీనే ఈ జాప్యానికి మూలం అని ప్రజలు ఆరోపిస్తున్నారు పనులు వెంటనే పూర్తి చేయకపోతే పెద్ద ఎత్తున నిరసనలు రహదారిపై ఆందోళనలు చేస్తాం అని స్థానికులు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి రోడ్







పూర్తయ్యే వరకు తాత్కాలిక సురక్షిత మార్గం ఏర్పాటు చేయాలి దుమ్ము ధూళి గాలిలో ఎగిరి వాహన దారుల కళ్ళల్లో పడకుండా రోజు నీటితో దుమ్ము ధూళి లేవకుండా చేయాలి దాదాపు ఈ ప్రదేశంలో నెలకు నాలుగు కంటే ఎక్కువ ప్రమాదాలు జరుచున్నవి కాబట్టి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రోడ్ మరమ్మతు పనులు జరిగే ప్రదేశాల్లో హెచ్చరిక బోర్డులు అమర్చాలి ఇది ప్రజల డైమండ్ అని హెచ్చరిస్తున్నారు అదే విధంగా వైన్ షాప్ వద్ద పార్కింగ్ నియంత్రణ అలాగే రైస్ మిల్ పొల్యూషన్ తగ్గించే చర్యలు తక్షణమే తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు"ప్రజల ప్రాణాలతో ఆటలు ఆడే ఈ నిర్లక్ష్యాన్ని ప్రభుత్వం సహించకూడదు ఎన్‌హెచ్563 రహదారి జాప్యానికి కారణమైన కాంట్రాక్టర్ల పేర్లు బహిర్గతం చేసి తక్షణ చర్యలు తీసుకొని త్వరగా రోడ్ మరమ్మత్ పనులు చేసే విధంగా చర్యలు తీసుకుంటుందా లేదా వేచిచూడాల్సిన అంశం

## కార్తీక మాసం మొదటి సోమవారం రాజన్న సన్నిది భీమేశ్వరాలయం లో భక్తుల కిటకిట

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఈ నేపద్యంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు కార్తిక మాసం సందర్భంగా అర్చకులు ప్రతి రోజు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.. కార్తీకమాసంలో శివుడిని దర్శించి కార్తిక దీపం వెలిగిస్తే కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం రాజన్న ఆలయంలో భక్తులు కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు ఆలయ అధికారులు సిఆర్ సి ఎఫ్ పోలీసులు ఏఎస్ఐ మహేందర్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది తదితరులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసారు



## బాలవికాస ఆధ్వర్యంలో ఏడు జిల్లాలకు స్నేహ వర్క్ షాప్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

నాలుగు రోజుల కౌమార బాలికల సంఘాల తయారీలో భాగంగా "స్నేహ"వర్క్ షాప్ 7 జిల్లాలకు జయశంకర్ భూపాలపల్లి, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, వరంగల్, ములుగు, హనుమకొండ కొమరం భీమ్ మసిఫాబాద్, బాలవికాస కాజీపేటలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా సెర్ప్ అడిషనల్ సీఈఓ కాత్యాయని దేవి ,యూనిసెఫ్ విభాగము నుండి మురళి , చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ జోన్స్ గారు, టెక్నికల్ కన్సల్టెంట్, సెర్ప్ హెచ్డి విభాగం నుండి లింగయ్య గౌడ్ సరిత, హనుమకొండ వరంగల్ జిల్లాకు సంబంధించినటువంటి అడిషనల్ డిఆర్డిఓ ఏడు జిల్లాల నుంచి డిపిఎంలు ఏపీఎం లు హాజరు కావడం జరిగింది.కౌమార బాలికలకు సాధికారత కల్పించడం మంచి ఆరోగ్యాన్ని పోషకాహారాన్ని ప్రోత్సహించడం కౌమార దశలో ఉన్న బాలికలను వారి విద్య కరియరు మార్గ దర్శకత్వం ఉపాధిని కొనసాగించేలా చేయడం బాలికలకు భద్రత అందించడం ఆర్థిక సంసిద్ధత వ్యవస్థాపక నైపుణ్యాన్ని కలిగించడం కౌమార బాలికలకు కన్వర్మెంట్ సర్వీస్ డెలివరీ కోసం సింగిల్ విండో ఫ్లాట్ ఫార్ములా కౌమార స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేయడం, కౌమరా బాలికల సర్వతోముఖాభివృద్ధి కి స్నేహ తొడ్పాడుతుంది, భారతదేశం ప్రపంచం లోనే అధిక కౌమరా జనాభా ఉన్న దేశం,వారి అవసరాలు, వారి ఆలోచనలు, ప్రస్తుత సమాజంలో, ఉన్న సామజిక మధ్యమా ఇంటర్నెట్ సమాచార %ూ×% యుగం డ్రగ్స్, మద్యం, దూరాలవాట్లు, త్వరగా అలవాటు చేసుకునే వయస్సు ఏది మంచి చెడు, నిర్ణయం తీసుకోలేని వయస్సు కాబట్టి ఈ వయస్సు ఆడపిల్లలను సేఫ్టీ, న్యూట్రిషన్, ఎంపవర్మెంట్, హెల్త్ ఆడోలసెంట్ గర్ల్స్.ఈ విషయాలు పై పనిచేసి వారి సంఘాలు ఏర్పాటు చేసి వారిని అభవృద్ధి వైపు నడిపించాలని ఈ కార్యాక్రమం ఉద్దేశం.




## సింగరేణిలో విజిలెన్స్ వారోత్సవాలు...

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియాలోని జీఎం కార్యాలయంలో విజిలెన్స్ వారోత్సవాలను నిర్వహించారు. వారం రోజుల పాటు జరుగనున్న వారోత్సవాలలో మొదటి రోజు ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ పాల్గొని ఉద్యోగులకు, కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతు కేంద్ర విజిలెన్స్ కమిషన్ ఆదేశాల మేరకు 1987వ సంవత్సరంలో సింగరేణి సంస్థలో నిఘా విభాగం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి.వెంకన్న ఐ.ఆర్.టి.ఎస్ ఆధ్వర్యంలో సంస్థలో విజిలెన్స్ విభాగం పనిచేస్తుందని అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా ఉద్యోగులందరినీ చైతన్యపరిచి అవినీతి నిర్మూలనలో అందరినీ భాగస్వాములను చేయడం విజిలెన్స్ అవగాహన వారోత్సవాల యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. సింగరేణి సంస్థలో ఏమైనా అక్రమాలు జరుగుతున్నట్లు ఉద్యోగులు, కార్మికులు, అధికారులు గుర్తిస్తే వెంటనే విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేయాలని అన్నారు. అట్టి వారి పేర్లు గోప్యంగా ఉంచబడతాయి అని దేశ ప్రగతికి అవరోధం అయిన అవినీతిని నిరోధించే బాధ్యత ఏ కొద్ది మంది మీదనో వదిలివేయకుండా ప్రతి ఉద్యోగి అవినీతి వలన దేశానికి సంస్థలకు జరిగే నష్టాన్ని గుర్తించి అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడినప్పుడే అవినీతి నిర్మూలన సాధ్యమవుతుందని అన్నారు. ఇందులో భాగంగా సింగరేణి స్కూల్ లోని విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం అధికారులు ఉద్యోగులచే విజిలెన్స్ సమగ్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ టు జిఎం విజయ్ ప్రసాద్ ఏ.ఐ.టి.యు.సి బ్రాంచ్ సెక్రటరీ ఎస్. సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, సి.ఏం.ఓ.ఏ.ఐ జాయింట్ సెక్రటరీ రవి, సీనియర్ పి.ఓ సత్యనారాయణ, జిఎం ఆఫీస్ హెచ్.ఓ.డి.లు ఇతర అధికారులు, ఉద్యోగులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ లో కారును పోలిన ఎన్నికల గుర్తుల కేటాయింపు

**గత ఎన్నికలలో బీఆర్ఎస్ కు చేటు కల్గించిన కారునుపోలిన గుర్తులుచపాతీ రోలర్,రోడ్ రోలర్,షిప్,సోప్ డిష్ ,టీవీ,సింబల్స్ఈసీ కేటాయింపు**

**2018 ఎన్నికల్లో కారును పోలిన గుర్తులతో 20కి పైగా స్థానాల్లో నష్టంకారును పోలిన గుర్తులతో స్వతంత్ర అభ్యర్థులకే ఎక్కువ ఓట్లుకారును పోలిన ఎన్నికల గుర్తులతో మరోసారి బీఆర్ఎస్ లో భయం**

**చెన్నూరి అన్వేషి**

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

గతంలో అసెంబ్లీ, లోక్ సభలో ఎన్నికలలో బీఆర్ఎస్ కు చేదు అనుభవాలను మిగిలించిన కారును పోలిన ఎన్నికల గుర్తులు మరోసారి ఆ పార్టీని భయపెడుతున్నాయి. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ఇండిపెండెంట్ లకు కారును పోలిన ఫ్రీ సింబల్స్ కేటాయించడం సమస్యగా ఆ పార్టీకి సమస్యగా మారింది.గతంలో అసెంబ్లీ, లోక్ సభలో ఎన్నికలలో బీఆర్ఎస్ కు చేదు అనుభవాలను మిగిలించిన కారును పోలిన ఎన్నికల గుర్తులు మరోసారి ఆ పార్టీని భయపెడుతున్నాయి.జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ఇండిపెండెంట్ లకు కారును పోలిన ఫ్రీ సింబల్స్ కేటాయించడం సమస్యగా ఆ పార్టీకి సమస్యగా మారింది. ఇండిపెండెంట్ లకు చపాతీ రోలర్, రోడ్ రోలర్, షిప్, సోప్ డిష్ , టీవీ వంటి ఫ్రీ సింబల్స్ ను ఈసీ కేటాయించింది. ఈ సింబల్స్ కారు గుర్తును పోలి ఉంటాయని గతంలోనే బీఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. మరోసారి అవే గుర్తులను ఇండిపెండెంట్ అభ్యర్థులకు కేటాయించడం బీఆర్ఎస్ కు మింగుడు పడని పరిణామంగా చెప్పవచ్చు.గతంలో 2019 భువనగిరి లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన చేసిన ప్రస్తుత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి 5000 ఓట్ల మెజారిటీతో గెలవగా, ఇక్కడ కారు గుర్తును పోలిన రోడ్డు రోలర్ గుర్తుతో పోటీ చేసిన అభ్యర్థికి ఏకంగా 25 వేల ఓట్లు వచ్చాయి. దీంతో బీఆర్ఎస్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ఓటమి ఎదుర్కోవాల్సి వచ్చింది.2018 ఎన్నికల్లో కారు గుర్తును పోలిన గుర్తుల ల వల్ల బీఆర్ఎస్ అభ్యర్థులకు 20కి పైగా స్థానాల్లో నష్టం జరిగిందని బీఆర్ఎస్ వాపోయింది. గుర్తింపు పొందిన పార్టీల అభ్యర్థుల కన్నా కారును పోలిన గుర్తులతో బరిలో ఉన్న స్వతంత్ర అభ్యర్థులకే ఎక్కువ ఓట్లు పోలవడాన్ని ఇందుకు రుజువుగా చూపింది.మునుగోడు, జహీరాబాద్, సిర్పూర్, డోర్నకల్ లో 2018 ఎన్నికల్లో రోడ్డు రో లర్ గుర్తుకు సీపీఎం, బీఎస్పీ కన్నా ఎక్కువ ఓట్లు వచ్చాయని ఆ పార్టీ పేర్కొంది. నర్సంపేట,చెన్నూరు, దుబ్బాక, సిద్దిపేట,అసిఫాబాద్, బాన్సువాడ,గద్వాల, నాగార్జునసాగర్ లలో కెమెరా గుర్తుకు కూడా బీఎస్పీ సీపీఎం కన్నా ఎక్కువ ఓట్లు వచ్చాయని నివేదించింది.నకిరేకల్ నుంచి పోటీ చేసిన చిరుమర్తి లింగయ్య కు 8509 ఓట్ల మెజారిటీ రాగా, ఇక్కడి నుంచి సమాజ్ వాదీ ఫార్వర్డ్ బ్లాక్ నుంచి ట్రక్కు గుర్తుపై పోటీ చేసిన దుబ్బ రవికి ఏకంగా 10,383 ఓట్లు వచ్చాయి, అప్పటి కోదాడ ఎన్నికల్లోను బీఆర్ఎస్ తరపున గెలిచిన ఎమ్మెల్యేకు 756 ఓట్లు మెజారిటీ రాగా స్వతంత్ర అభ్యర్థికి ఏకంగా 5240 ఓట్లు రావడానికి బీఆర్ ఎస్ గుర్తు చేసింది. గతంలో అసెంబ్లీ, లోక్ సభలో ఎన్నికలలో బీఆర్ఎస్ కు చేదు అనుభవాలను మిగిలి



ంచిన కారును పోలిన ఎన్నికల గుర్తులు మరోసారి ఆ పార్టీని భయపెడుతున్నాయి. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ఇండిపెండెంట్ లకు కారును పోలిన ఫ్రీ సింబల్స్ కేటాయించడం సమస్యగా ఆ పార్టీకి సమస్యగా మారింది. గతంలో అసెంబ్లీ, లోక్ సభలో ఎన్నికలలో బీఆర్ఎస్ కు చేదు అనుభవాలను మిగిలించిన కారును పోలిన ఎన్నికల గుర్తులు మరోసారి ఆ పార్టీని భయపెడుతున్నాయి.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఇండిపెండెంట్ లకు కారును పోలిన ఫ్రీ సింబల్స్ కేటాయించడం సమస్యగా ఆ పార్టీకి సమస్యగా మారింది. ఇండిపెండెంట్ లకు చపాతీ రోలర్, రోడ్ రోలర్, షిప్, సోప్ డిష్ , టీవీ వంటి ఫ్రీ సింబల్స్ ను ఈసీ కేటాయించింది. ఈ సింబల్స్ కారు గుర్తును పోలి ఉంటాయని గతంలోనే బీఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. మరోసారి అవే గుర్తులను ఇండిపెండెంట్ అభ్యర్థులకు కేటాయించడం బీఆర్ఎస్ కు మింగుడు పడని పరిణామంగా చెప్పవచ్చు.గతంలో 2019 భువనగిరి లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన చేసిన ప్రస్తుత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి 5000 ఓట్ల మెజారిటీతో గెలవగా, ఇక్కడ కారు గుర్తును పోలిన రోడ్డు రోలర్ గుర్తుతో పోటీ చేసిన అభ్యర్థికి ఏకంగా 25 వేల ఓట్లు వచ్చాయి. దీంతో బీఆర్ఎస్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ఓటమి ఎదుర్కోవాల్సి వచ్చింది.2018 ఎన్నికల్లో కారు గుర్తును పోలిన గుర్తుల ల వల్ల బీఆర్ఎస్ అభ్యర్థులకు 20కి పైగా స్థానాల్లో నష్టం జరిగిందని బీఆర్ఎస్ వాపోయింది. గుర్తింపు పొందిన పార్టీల అభ్యర్థుల కన్నా కారును పోలిన గుర్తులతో బరిలో ఉన్న స్వతంత్ర అభ్యర్థులకే ఎక్కువ ఓట్లు పోలవడాన్ని ఇందుకు రుజువుగా చూపింది.మునుగోడు, జహీరాబాద్, సిర్పూర్, డోర్నకల్ లో 2018 ఎన్నికల్లో రోడ్డు రో లర్ గుర్తుకు సీపీఎం, బీఎస్పీ కన్నా ఎక్కువ ఓట్లు వచ్చాయని ఆ పార్టీ పేర్కొంది. నర్సంపేట,చెన్నూరు, దుబ్బాక, సిద్దిపేట,అసిఫాబాద్, బాన్సువాడ,గద్వాల, నాగార్జునసాగర్ లలో కెమెరా గుర్తుకు కూడా బీఎస్పీ సీపీఎం కన్నా ఎక్కువ ఓట్లు వచ్చాయని నివేదించింది.నకిరేకల్ నుంచి పోటీ చేసిన చిరుమర్తి లింగయ్య కు 8509 ఓట్ల మెజారిటీ రాగా, ఇక్కడి నుంచి సమాజ్ వాదీ ఫార్వర్డ్ బ్లాక్ నుంచి ట్రక్కు గుర్తుపై పోటీ చేసిన దుబ్బ రవికి ఏకంగా 10,383 ఓట్లు వచ్చాయి, అప్పటి కోదాడ ఎన్నికల్లోను బీఆర్ఎస్ తరపున గెలిచిన ఎమ్మెల్యేకు 756 ఓట్లు మెజారిటీ రాగా స్వతంత్ర అభ్యర్థికి ఏకంగా 5240 ఓట్లు రావడానికి బీఆర్ ఎస్ గుర్తు చేసింది.

# జూబ్లీహిల్స్‌లో గెలుపు ఖాయమైంది కానీ మెజార్టీ ఎంత అన్నదే తేలాలి

**సోమవారం శంషాబాద్ లోబీఆర్ఎస్ మైనార్టీనేతలసమావేశంలోకేటీఆర్ బుల్డోజర్ రాజ్యం నడవదని యూపీ పై రాహుల్ గాంధీ విమర్శించారు అదే బుల్డోజర్ రాజ్యం నడుస్తుంటే ఎందుకు సైలెంట్‌గా ఉన్నారు కేసీఆర్ ప్రారంభించిన మైనార్టీ స్కూళ్ల వల్ల ఎంతో మంది డాక్టర్లు మోదీని చౌకీదార్ చోర్ అని రాహుల్ అంటే కాదు నాపెద్దన్నంటున్నరేవంత్ సీఎం అవుతానని రేవంత్ రెడ్డి కలలో కూడా అనుకోలేదని ఎద్దేవా!**

**(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)**

బుల్డోజర్ రాజ్యం నడవదని యూపీ పై రాహుల్ గాంధీ విమర్శించారు. కానీ, తెలంగాణలో అదే బుల్డోజర్ రాజ్యం నడుస్తుంటే రాహుల్ గాంధీ ఎందుకు సైలెంట్‌గా ఉన్నారు? అని ప్రశ్నించారు. రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌తో పాటు మరో తొమ్మిది మంది ఎమ్మెల్యే పార్టీ మారారన్నారు.పెద్ద పెద్ద లీడర్లను తీసుకొచ్చి తెలంగాణ కాంగ్రెస్ మైనార్టీ డిక్లరేషన్ ప్రకటించింది. మార్పు తెస్తాం అంటూ ప్రచారం చేసింది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నారు. మైనార్టీలను కాంగ్రెస్ ఓటు బ్యాంక్‌గా చూస్తోందని ఆరోపించారు.సోమవారం శంషాబాద్ లో నిర్వహించిన బీఆర్ఎస్ మైనార్టీ నేతల సమావేశంలో ఆయన మాట్లాడారు.రెండేళ్ల క్రితం మైనార్టీల కోసం 4వేల కోట్ల బడ్జెట్ పెడతామన్నారు. పెట్టారా? లేదు. మైనార్టీ సబ్ ప్లాన్ కూడా తెస్తామని చెప్పి కాంగ్రెస్ మాట తప్పింది. రెండేళ్లు అయిపోయాయి. ఇంకో మూడేళ్లలో కూడా వీళ్లు చేసేది ఏమీ ఉండదని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన షాదీ ముబారక్ కింద లక్ష రూపాయలు ఇస్తే కాంగ్రెస్ పార్టీ అంతకంటే ఎక్కువ ఇస్తామని చెప్పిందని గుర్తు చేశారు.

**కేసీఆర్ ప్రారంభించిన మైనార్టీ స్కూళ్ల వల్ల ఎంతో మంది డాక్టర్లు**

కేసీఆర్ ప్రారంభించిన మైనార్టీ స్కూళ్ల వల్ల ఎంతో మంది విద్యార్థులు డాక్టర్లు అవుతున్నారని కేటీఆర్ చెప్పారు. నాలుగు ఉన్న మెడికల్ కాలేజీలు కేసీఆర్ 34కు పెంచారన్నారు. పదేళ్లలో ఎన్నో పనులు చేసినప్పటికీ మేం కూడా కొన్ని కొన్ని పొరపాట్లు చేసి ఉంటే చేసుండొచ్చని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కానీ ఇండియాలో మైనార్టీలకు కేసీఆర్ చేసినన్ని పనులు ఇంకెవరూ చేయలేదని తెలిపారు. మైనార్టీల సంక్షేమం కోసం అత్యధికంగా కేసీఆర్ ఖర్చు చేశారన్నారు.ఈ విషయాన్ని ఇతర రాష్ట్రాల్లో అసదుద్దీన్ ఒవైసీ కూడా చెప్పారు. కానీ ఇక్కడ చెప్పరు అని కేటీఆర్ అన్నారు.

**సీఎం అవుతానని రేవంత్ రెడ్డి కలలో కూడా అనుకోలేదని ఎద్దేవా!**

సీఎం అవుతానని రేవంత్ రెడ్డి కలలో కూడా అనుకోలేదని ఎద్దేవా చేశారు. మోదీ స్కూల్లోచదివాను. చంద్రబాబు కాలేజీకి వెళ్లాను.రాహుల్ దగ్గర ఉద్యోగం చేస్తు




న్నానని రేవంత్ బహిరంగం గానే చెబుతున్నారన్నారు. మోదీని చౌకీదార్ చోర్ అని రాహుల్ అంటే రేవంత్ రెడ్డి కాదు కాదు. ఆయన నా పెద్దన్న అని చెబుతారని కేటీఆర్ విమర్శించారు. సీబీఐ,ఈడీ,ఐటీ వంటి సంస్థలు మోదీ జేబు సంస్థలు అని విమర్శిస్తే రేవంత్ రెడ్డి మాత్రం కాళేశ్వరం కేసు సీబీఐకి అప్పగిస్తారన్నారు. ఒక సంవత్సరం క్రితం పొంగులేటి ఇంటిపై ఈడీకి రైడ్స్ అయినా అంతా సైలెంట్ గా ఉందన్నారు. రేవంత్ రెడ్డి బంధువుకు కేంద్రంలో కాంట్రాక్టులు వస్తే.. బదులుగా రేవంత్ రెడ్డి కూడా బీజేపీ నేతకు లాభం చేకూరుస్తారని కేటీఆర్ ఆరోపించారు. మోదీ తెచ్చిన చట్టాలను బీజేపీ పాలిత రాష్ట్రాలకంటే తొందరగా రేవంత్ తెలంగాణలో అమలు చేస్తారని విమర్శించారు. రాష్ట్రంలో నడుస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం కాదు. కాంగ్రెస్ బీజేపీ కలిసి నడిపిస్తున్న ప్రభుత్వం అని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు.ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి ఒక్కటి కూడా అమలు చేయట్లేదని విమర్శించారు. మైనార్టీ విద్యార్థులకు ఆర్థిక సాయం అందిస్తామని చెప్పి కాంగ్రెస్ మాట తప్పిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క మైనార్టీ ఎమ్మెల్యే కానీ,ఎమ్మెల్సీ కానీ లేరని తెలిపారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలోనైనా ఒక్క మైనార్టీ లీడర్‌ను కూడా ఎన్నుకోలేదని విమర్శించారు. క్రికెట్‌లో అజారుద్దీన్ కట్ షాట్‌లు కొడితే ఇక్కడ అజారుద్దీన్‌నే రేవంత్ కట్ చేశారని కేటీఆర్ అన్నారు.నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పడానికి మైనారిటీలు కలిసి రావాలని కేటీఆర్ పిలుపు నిచ్చారు. జూబ్లీహిల్స్‌లో గెలుపు ఖాయమైంది. కానీ మెజార్టీ ఎంత అన్నదే తేలాలన్నారు.

## ఎల్లారెడ్డిలో నాల్గవ రోజు సామూహిక కుంకుమార్చన ఘనంగా నిర్వహించడం జరిగింది

**హాజరైన గౌడ సంఘం నాయకులు పిఎసిఎస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్.**

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి:ది**

ఎల్లారెడ్డిలో జరుగుతున్న రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా నాలుగో రోజు వైభవంగా సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు, గౌడ సంఘం నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. భక్తి శ్రద్ధలతో అమ్మవారికి కుంకుమార్చనలు చేశారు.ఈ పవిత్రమైన కార్యక్రమంలో పిఏసీఎస్ (పిఎసిఎస్ ) వైస్ చైర్మన్ మొత్తమల ప్రశాంత్ గౌడ్ కూడా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు దగ్గరుండి ఏర్పాట్లు సమీక్షించారు.కుంకుమార్చనల్లో పాల్గొన్న భక్తులు మరియు నాయకులు అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు పాల్గొన్నారు.



# జర్నలిస్ట్ కాలనీ రోడ్లను వెంటనే మరమతు చేయండి

## రోడ్లపైన పొంగి పొర్లుతున్న డ్రైనేజీ

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట బిజెపి అధ్యక్షుడు బిక్షపతి యాదవ ఆధ్వర్యంలో వివిధ కాలనీలలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే క్షేత్రస్థాయి పర్యటన కార్యక్రమంలో భాగంగా నిజాంపేటలోని మల్లికార్జున స్వామి టెంపుల్ ముందు నుండి ఉన్న రహదారులను బిజెపి నాయకులు పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ జర్నలిస్ట్ కాలనీకి సంబంధించిన రోడ్లు గత కొన్ని సంవత్సరాలుగా మరమ్మతులకు నోచుకోలేకుండా ఉందని సాయిబాబా గుడి సమీపంలో డ్రైనేజీ నిత్యం పొంగిపొర్లతో ఆ డ్రైనేజీ రహదారి గుండా ప్రవహిస్తూ ఉంటుందని ఈ రహదారి మరమ్మత్తుల గురించి డ్రైనేజీ సమస్యల గురించి నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు ఎన్నిసార్లు వినతి పత్రాలు సమర్పించిన దున్నపోతు పైన వర్షం కురిసినట్టుగా ఉంది కానీ సమస్యకు మాత్రం పరిష్కారం చూపడం లేదని ఈ యొక్క మార్గం గుండా డబుల్ బెడ్ రూమ్ ,సాయినగర్ అదేవిధంగా వివిధ పాత్రికేయ మిత్రుల నివాస కాలనీ ఆయన జర్నలిస్ట్ కాలనీ తో పాటుగా తెలుగు విశ్వవిద్యాలయంలో చదువుకునే వివిధ విద్యార్థులు కూడా ఇదే మార్గాన్ని ఉపయోగిస్తారని డ్రైనేజీ రోడ్డు పైన నిత్యం ప్రవహిస్తూ ఉండడం ద్వారా దాని వలన అంటూ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు



ముద్రునిద్రను విడనాడి డ్రైనేజీ మరియు రోడ్డు మరమ్మత్ సమస్యలకు పరిష్కారం చూపించినట్లైతే కార్పొరేషన్ ఆఫీస్ ముట్టడిస్తామని ఈ సందర్భంగా అధికారులను హెచ్చరించారు ఈ కార్యక్రమంలో దాసి నాగరాజు, జనరల్ సెక్రెటరీ సచిన్, శ్రీనివాస్ గుప్తా, సెక్రెటరీ సతీష్ కృష్ణ, బీజేవైఎం అధ్యక్షులు ఎన్ ఆర్ కె ముదిరాజ్, ఐటీ సెల్ కన్వీనర్ కిషన్, సీనియర్ నాయకులు మల్లేశం గౌడ్ తో పాటుగా ఇతర బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మైసమ్మ ఆలయాన్ని కూల్చివేయకూడదు

### - ఎన్కతలలో అడ్డుకున్న గ్రామస్తులు

### పోలీసుల రంగ ప్రవేశం

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి మోమిన్పేట్**



అభివృద్ధి పేరుతో మైసమ్మ ఆలయాన్ని కూల్చివేస్తామనడం సరైనది కాదని మోమిన్ పేట్ మండలం, ఎన్కతల గ్రామానికి చెందిన రైతులు మండిపడ్డారు. టీజీఐఐసీ అధికారులు కూల్చివేతకు సిద్ధమవగా సోమవారం రైతులు పనులను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని 198 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిలో అనాదిగా మైసమ్మ గుడి ఉందన్నారు. ఇక్కడ కొలువైన మైసమ్మ తల్లిని తరాలుగా కొలుస్తున్నట్లు తెలిపారు. ఇక్కడి భూమిని రైతులకు కేటాయించడంతో దశాబ్దాలుగా గ్రామ రైతులు సాగు చేసుకుంటున్నట్లు తెలిపారు. ఇటీవల పారిశ్రామిక అభివృద్ధి కోసం ఈ భూమిని ప్రభుత్వం సేకరించి టీజీఐఐసీకి అప్పగించిందన్నారు. కాగా పరిశ్రమల అభివృద్ధి కోసం పనులు చేపట్టారన్నారు. ఇందులో భాగంగా మైసమ్మ గుడిని తొలగించేందుకు ఐఐసి అధికారులు సిద్ధమయ్యారని అన్నారు. తరాలుగా తాము కొలుస్తున్న అమ్మవారి గుడిని తొలగించడం సరైనది కాదని ఐఐసీ అధికారులకు తెలిపారు. పనులు నిలిపివేయవలసిందిగా డిమాండ్ చేశారు. దీంతో అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మోమిన్ పేట్ ఎస్ఐ అరవింద్ నేతృత్వంలో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఇరు వర్గాలతో చర్చించి సమస్యను సామరస్య పూర్వకంగా పరిష్కారం చేసుకోవాలని సూచించారు. అభివృద్ధిని గ్రామస్తులు అడ్డుకోకూడదని, ఇదే సమయంలో ప్రజల మనోభావాలను కూడా అధికారులు గౌరవించాలని ఎస్ఐ అరవింద్ అన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భాగంగా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తో కలిసి ప్రచారంలో పాల్గొన్న

### మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి. నవీన్ యాదవ్ ని భారీ మెజారిటీతో గెలుపించేందుకు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తెలంగాణ రాష్ట్ర కార్మిక మరియు గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తో కలిసి జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని షేక్ పేట్ ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ గారు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి జరుగుతున్న ప్రజా పాలన విధానాన్ని చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు అనునిత్యం తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయి అని మండిపడ్డారు.జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ పై అసత్యలను అంటకట్టి గెలువాలని చూడటం వారి భ్రమ మాత్రమే అన్నారు.. చిన్న శ్రీశైలం యాదవ్ తో సహాయం కోరిన వారే ఈరోజు అసత్యాన్ని ప్రచురించడం చాలా బాధాకరం అన్నారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.నవీన్ యాదవ్ గెలుపై నియోజకవర్గం ప్రజలు గట్టి నమ్మకంతో ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆవుల రాజిరెడ్డి, రవీందర్ రెడ్డి, నర్సింహా రావు గార్లతో పాటు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీలలో ఎన్నకలు నిర్వహించాలని కోరుతూ

### కలెక్టర్ కు వినతిపత్రం

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కొంపల్లి, దూలపల్లి, గుండ్లపోచంపల్లి, దుండిగల్ మేడ్చల్ మరియు తుంకుంట మునిసిపాలిటీలలో ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఎన్నికలు లేకపోవడం వల్ల ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, ఎన్నికలు జరిగితే వారికి ఉపశమనం కలుగుతుందని తెలిపారు. వార్డుల విభజన, రిజర్వేషన్లు పూర్తి చేసి త్వరలో ఎన్నికలు నిర్వహించాలని కోరుతున్నము.జెమ్మి నాగామణి కొంపల్లి. మాజీ సర్పంచ్ కావలి గణేష్ .మాజీ సర్పంచ్ దుండిగల్ .బైరి ఈశ్వర్ మాజీ సర్పంచ్ గుండ్లపోచంపల్లి .యు. సత్యనారాయణ మాజీ చైర్మన్ మార్కెట్ కమిటీ మేడ్చల్ మలన్‌లలి అనిత లలి మాజీ జడ్పీటీసీ శామీర్పేట్ జె. దేవరాజ్ మాజీ కౌన్సిలర్ మేడ్చల్ మున్సిపాల్ యు.మహేష్ మాజీ వార్డ్ మెంబర్ లింగపూర్ బి.మదుసూదన్ మాజీ వార్డ్ మెంబర్ దులపల్లి.పాల్గొన్నారు.



# సీఎం సొంత జిల్లాలో మాతా శిశు హాస్పిటల్ లో వైద్యుల నిర్లక్ష్యం

### - బాలింత మృతి పట్ల సమగ్ర విచారణ జరపాలి

### - బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి

**తాండూరు, అక్టోబర్27 నీలగిరివార్త:**

తాండూరు పట్టణంలో రాజీవ్ కాలనీ వద్ద మాతా శిశు హాస్పిటల్ లో బాలింత చనిపోవడం చాలా బాధాకరమని ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశాయి. కేవీన్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ.చంద్రప్ప ,మార్ఫ్స్ ఎంఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు పెద్దోళ్ళ ఆనంద్ కుమార్,సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్, పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్ లు మాట్లాడుతూ వైద్యుల నిర్లక్ష్య%శీ% కారణంగానే గత నెల నుండి స్థానిక మాత శిశు హాస్పిటల్ లో బాలింతాలు చనిపోవడం జరుగుతుందని అన్నారు. బాధితులకు సకాలంలో సరైనటువంటి వైద్యం అందక గర్భిణులు, బాలింతలు మృత్యువాత పడడం జరుగుతుందని అన్నారు. నెల రోజుల్లోనే డెలివరీ కోసం వచ్చిన పేద కుటుంబాలకు చెందిన మహిళలు చనిపోవడం చాలా బాధాకరం అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి గర్భిణీ బాలింతల కోసం సరైన వైద్యం విధానాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. డ్యూటీలో ఉండాల్సిన డాక్టర్లు తమ సొంత హాస్పిటల్ పెట్టుకొని ప్రభుత్వ డాక్టర్లు ప్రైవేట్ హాస్పిటల్ నడిపిస్తూ ఉంటే అధికారులు చర్యలు తీసుకోకుండా ఏం చేస్తున్నారో ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు.డ్యూటీలో నిర్లక్ష్యం చేస్తూ గర్భిణీ ,బాలింతల మృతికి కారణమవుతున్న డాక్టర్లపై సిబ్బందిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉన్నత అధికారులు వెంటనే స్పందించి హాస్పిటల్ ని ఎప్పటికప్పుడు సందర్శించి కావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అన్నారు. త్వరలో ప్రభుత్వ హాస్పటల్ సమస్యల పైన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, పిడిఎస్ యు డివిజన్ అధ్యక్షుడు నవీన్, వీరేశం, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బాలింత మృతి పట్ల ఆందోళన చేస్తున్న ప్రజా, విద్యార్థి సంఘాలు



# ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన 106 ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 106 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ సుధీర్ తో పాటు డి ఆర్ ఓ మంగీ లాల్, లకు విన్నవిస్తూ ఫిర్యాదు లు సమర్పించారు. అట్టి ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. భూ సమస్య లు , ఇతర సమస్యలపై సంబంధించి పిర్యాదు లు వచ్చాయన్ని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవో వాసు చంద్ర , తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ల నిర్లక్ష్యం - బాలింత మృతి

### - తాండూర్ మాత శిశు ఆసుపత్రిలో ఘటన

### - ఆందోళన చేపట్టిన కుటుంబ సభ్యులు

**తాండూరు,అక్టోబర్ 27 నీలగిరివార్త :**



మృతురాలు రజిత

డాక్టర్ల నిర్లక్ష్యానికి బాలింత మృతి చెందిన సంఘటన తాండూర్ మాత శిశు ఆసుపత్రిలో చోటు చేసుకుంది. కోటపల్లి మండలం ఎన్నారం గ్రామానికి చెందిన రజిత ఆదివారం మాత శిశువు ఆసుపత్రికి ప్రసవం కోసం వచ్చింది.రజితకు వైద్యులు ఆపరేషన్ చేశారు. తల్లీ బిడ్డలు ఇద్దరు బాగానే ఉన్నప్పటికీ సోమ వారం తెల్లవారుజామున (ఫిట్స్) రావడంతో ఆమె పరిస్థితి విషమించిందని, చివరకు మృతి చెందిందని వైద్యులు తెలిపారు.ఈ సంఘ టనతో కుటుంబ సభ్యులు ఆవేదనకు గురై ఆసుపత్రి ముందు ఆందోళన చేపట్టారు. వైద్యుల నిర్లక్ష్య కారణంగానే బాలింత మృతి చెందిందని కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు.

# సూరారం డివిజన్ షాపూర్ నగర్ సంజయ్ గాంధీ నగర్ లలో అస్తవ్యస్తంగా ఉన్న భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చాలి

### సిపిఎం కుతుబుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

జలమండలి జనరల్ మేనేజర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో సిపిఎం నాయకులువినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ సూరారం డివిజన్లో షాపూర్ నగర్ సంజయ్ గాంధీ నగర్ లలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ను మెరుగుపరచాలని పూర్తిగామట్టితో నిండిపోయిన భూగర్భ డ్రైనేజీ పైపులలో వ్యర్థాలను వెంటనే తొలగించాలనిడిమాండ్ చేశారు. మ్యాన్ హోల్స్ పైకప్పులు పూర్తిగా జామ్ అయిపోయి మట్టి తీయటానికి కూడా ఇబ్బందులు అవుతున్నాయని కంప్లైంట్ ఇచ్చిన ప్రతిసారి వచ్చి తూతూ మంత్రంగా అప్పటివరకు సమస్యను పరిష్కారం చేసి వెళ్లడం జరుగుతుందని ఆరోపించారు.వెంటనే మళ్ళీ రెండు మూడు రోజుల తర్వాత అదే పరిస్థితి వచ్చి మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుందని గతంలో కూడా జలమండలి జనరల్ మేనేజర్ గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందనిఅన్నారు. అయినా ఇప్పటివరకు సమస్యను పరిష్కారం చేయలేదని చాలా రోజులు మాన్యువల్స్ దగ్గర మురుగునీరు జామ అవ్వటం వలన భూగర్భ జలాలు కూడా కలుషితమై బోరు నీళ్లలో మురుగునీరు ఆనవాళ్లు కనబడుతున్నాయని ఇప్పటికే జీడిమెట్ల ప్రాంతంలో భూగర్భ జలాలు మొత్తం పారిశ్రామిక వ్యర్థ జలాల వలన కలుషితం అయిపోయయని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచి ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పసుల అంజయ్య స్థానిక వాస్తవ్యులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో ఉద్యాన పంటల సాగు విస్తరణ లక్ష్యాలను సాధించి

### , రైతుల ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు

### వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

సోమవారం ఐ.డి.ఓ.సి కాన్ఫరెన్స్ హాల్ నందు ఉద్యాన వన శాఖ ఆధ్వర్యంలో అయి ల్ ఫామ్ సాగు అవగాహనా సద స్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రైతుల ఆదాయం పెరిగేలా ప్రతి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయిల్ పామ్ తోటల పెంపక విస్తీర్ణం పెంచడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.జిల్లా లో 2500 ఎకరాలలో పంట సాగు లక్ష్యం గా ఉందని,సాగు కోసం రైతులను గుర్తించి అవగాహన కల్పించాలని, సబ్సిడీలు, అంతర పంటల ఆదాయం, డ్రిప్ రాయితీలు తదితర వివరాలను రైతులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. విజయవంతమైన రైతులను రోల్ మోడల్‌గా చూపించి, బ్యాంకులు, ఉపాధి హామీ పథకం ద్వారా సహకారం అందించాలని తెలిపారు. జిల్లాలో అయిల్ ఫామ్ పంటల సాగు ద్వారా రైతులకు లబ్ధి చేకూరేలా అమలు చేయాలన్నారు.పండ్ల తోటలు, కూరగాయలు, ఆధునిక సాగు పద్ధతులు, కోల్డ్ స్టోరేజ్, ప్రాసెసింగ్ యూనిట్లు తదితర వంటి సదుపాయాలను సమర్థవంతంగా అందించాలన్నారు. తెలంగాణ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ ద్వారా తక్కువ నీటితో అధిక దిగుబడులకై రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్ పద్ధతులపై ప్రభుత్వం రాయితీలు అందిస్తోందని తెలిపారు.వర్గాల వారీగా రాయితీలు అందుబాటులో




ఉండటంతో, రైతులు సాగు ఖర్చు తగ్గించుకుని ఆదాయం పెంచుకునే అవ కాశం ఉందన్నారు.ప్రతి నెలకు ఒకరోజు రైతు వేదికలో మండల స్థాయి అధికారులు సంబంధిత శాఖలతో రైతుల సమావేశాలు నిర్వహించి, పథకాలపై పూర్తి అవగాహన కల్పించడంతో పాటు,రైతులకు లబ్ధి చేకూరేలా గ్రామ స్థాయిలో కార్యాచరణను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు.ఉద్యాన వన శాఖ అధికారి అయిల్ ఫామ్ పంటల సాగు పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సత్తా ర్, వ్యవసాయ అధికారి రాజా రత్నంకో ఆపరేటివ్ అధికారి నాగార్జున, చైర్మన్లు, ఉద్యానవన, వ్యవసాయ శాఖ, మండల స్థాయి అధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియ పూర్తి అయ్యింది

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో జిల్లాలోని 59 మద్యం షాపులకు లాటరీ ద్వారా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆధ్వర్యంలో మద్యం షాపుల కేటాయింప ప్రక్రియ సజావుగా జరిగింది. జిల్లాలోని 59 మద్యం షాపులకు గాను 1808 మంది టెండర్లు వేయడం జరిగింది. ఇందులో వికారాబాద్ సర్కిల్ లో 12, తాండూర్ 18, పరిగి 15, కొడంగల్ 8, మోమినిపేట్ 6 మద్యం షాపులకు టెండర్లు తీసుకోవడం జరిగింది. మద్యం షాపుల కేటాయింపు కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ కే.విజయభాస్కర్, అబ్కారీ, పోలీస్ శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం వ్యూహాత్మక కార్యాచరణ..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

జూబ్లీహిల్స్ నియో జకవర్గ ఉప ఎన్నిక నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు యే లక్ష్యంగాబేగంపేటలోని హెూటల్ దప్లాజాలో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , మంత్రివర్గ సభ్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ , ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ లు తదితర శాసనసభ్యుల సమక్షంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశంలో పంజాగుట్ట కార్పొరేటర్ కార్పొరేటర్లు బాబా ఫసియుద్దీన్, సీఎన్ రెడ్డి , అల్విన్ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహాలు, ఎత్తుగడలు, కార్యాచరణకు సంబంధించి సమావేశంలో చర్చించుకున్నట్లు తెలిపారు. విద్యావంతుడు, యువతలో మంచి పేరు ఉన్న వ్యక్తి, జూబ్లీహిల్స్ నియోజకవర్గంను అభివృద్ధి పథంలో నిలబెట్టే సత్తా ఉన్న నవీన్ యాదవ్ ని గెలి పిచ్చి కోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.



## జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి..

### బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సినీ నిర్మాత పేదల పాలిటి పెన్నిధి అయిన చిన్న శ్రీశైలం కుమారుడు నిఖార్సయిన నాయకుడునిజాయతి గల నాయకుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పక్షాన నడిచే రథసారధి నవీన్ యాదవ్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ జూబ్లీహిల్స్ ప్రాంతంలో ఉన్న ఎస్సీ ఎస్టీ మైనార్టీ కులాల ప్రజలను అభ్యర్థించడం జరిగింది. ఈ సందర్భంగా భేరీ రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ సినీ కార్మికులకు అండగా నిలిచిన నేత, కష్టమని వచ్చిన వారికి నేనున్నాను అని నీడనిచ్చే నాయకుడు, సమస్య అని వస్తే నేనున్నా అని తోడు వచ్చే సేవకుడు మొత్తానికి ప్రజల పాలిట ఒక కల్మశం లేని కపటం లేని నాయకుడు యువ నేత నవీన్ యాదవ్ జూబ్లీహిల్స్ ప్రాంతంలో ఉన్న ఎస్సీ ఎస్టీ మైనార్టీ కుల సంఘాల నాయకులతో చర్చిస్తూ భావితరాలు బాగుండాలనే ఉద్దేశంతో ప్రజల కష్టసుఖాలను పంచుకునే నాయకుడు మనకు ఉన్నాడు అని కుల సంఘాల నాయకులు అందరూ కలిసి ప్రజలను అప్రమత్తం చేసి సరైన నాయకుడు నవీన్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో ఎన్నుకోవాలని కోరారు కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు శంకర్ యాదవ్, మధుకర్ యాదవ్, మాజీ సర్పంచ్ దాస్ యాదవ్, సుధాకర్ యాదవ్, యాదగిరి యాదవ్, కృష్ణ గౌడ్, రాజు ముదిరాజ్, పద్మశాలి సంఘం మధు, నాయి బ్రాహ్మణ సంఘం సాయిలు, రజక సంఘం కిషోర్, మరియు వివిధ బిసి సంఘాల నాయకులు పాల్గొన్నారు జూబ్లీహిల్స్ నవీన్ యాదవ్ కు మద్దతు తెలిపినారు.



## శుభాకాంక్షల వెల్లువ

**హయత్ నగర్ నీలగిరి వార్త (అక్టోబర్ 27):**

ఎల్బీనగర్ జోన్ డిసిపిగా ఇటీవల నూతనంగా బాధ్యతలను స్వీకరించిన డాక్టర్ బి. అనురాధా రెడ్డి ని సోమవారం ఎల్బీనగర్ లోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వర్డ్ అండ్ డీడ్ ఇండియా సంస్థ సీఈవో ఎబినేజర్ ,మరియు వర్డ్ అండ్ జూనియర్ కళాశాలల లెక్చరర్ వెంకటరమణారెడ్డి, ధనరాజు, ఆనంద్. లు పాల్గొన్నారు




# ప్రకృతిని ఆరాధించే పవిత్రమైన పండుగ ఛట్ పూజ

### నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

ప్రకృతిని ఆరాధించే పవిత్రమైన ఛట్ పూజ సందర్భంగా, సూర్యభగవానుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజల జీవితాల్లో వెలుగు, సమృద్ధి నింపాలని మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ అన్నారు.నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 7వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ కాలనీ వాసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఛట్ పూజలో ముఖ్య అతిధిగా మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్, సీనియర్ నాయకులు బొర్రా చందు గార్లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీహార్, జార?ండ్ మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్గఢ్, చండీగఢ్, గుజరాత్, గయ, రాంచీ, ఢిల్లీ, ముంబై తదితర ప్రాంతాల్లో ప్రముఖంగా కార్తీకమాసంలో జరుపుకునే పూజ ఛట్ పూజ. ఛట్ పూజను దళ ఛట్, ఛతి, సూర్య షష్ఠి అని కూడా అంటారు. మన ప్రాచీన పండుగల్లో ఛట్ పూజ ఒకటి. భూమ్మీద తమకు మనుగడ కల్పిస్తున్న సూర్యభగవానుడికి కృతజ్ఞతలు చెప్పుకుంటూ, ఆయురారోగ్య, ఆనందాలను ప్రసాదించమని ప్రార్థిస్తారు. సూర్యుని ఆరాధించడంవల్ల కుష్టు వంటి దీర్ఘకాలిక వ్యాధులు కూడా నయమౌతాయని నమ్ముతారు. పవిత్ర నదిలో పుణ్యస్నానం చేసి నీటిలో వీలైనంత ఎక్కువసేపు నిలబడి



సూర్యభగవానుని ఆరాధిస్తారు. దీపాలు వెలిగించి పండ్లు, ఫలాలు ప్రసాదంగా సమర్పిస్తారు.ఈ కార్యక్రమంలో 191 ఎన్టీఆర్ కాలనీ ప్రెసిడెంట్ రాజేష్ రామ్, వైస్ ప్రెసిడెంట్ లు పవన్, దత్తు, జనరల్ సెక్రటరీ పగడాల శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ నర్సింహా, ఉపేందర్, కాలనీ వాసులు జితేంద్ర, శంభు, ఓం ప్రకాష్,దినేష్, రామ్ పర్వేష్, మలేష్, రమేష్, హరీందర్, రవీందర్, సైలేష్, పరమేశ్వర్, మనోజ్, ఆయుష్,పూర్ణ, మధు, శ్రీనివాస్, ఆనంద్, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో వరి ధాన్యం, పత్తి కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని

### రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు.

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ అదనపు కలెక్టర్లు, జిల్లా పౌరసరఫరాలు, వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి, రవాణా శాఖల అధికారులతో వరి ధాన్యం,పత్తి కొనుగోలు, అకాల వర్షాల కారణంగా తీసుకోవలసిన జాగ్రత్తలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి మాట్లాడుతూ తుఫాను వల్ల అకాల వర్షాల నేపథ్యంలో వరి ధాన్యం, పత్తి కొనుగోలు ప్రక్రియకు ఎలాంటి అవాంతరాలు ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పా లిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయని, ప్యాడి క్లీనర్లు, తేమ యంత్రాలు అవసరం మేరకు సమకూర్చాలని తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి మాట్లాడుతూ తుఫాను తీవ్రత అధికంగా ఉన్నందున అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. తుఫాను తీవ్రత తగ్గేవరకు హార్వెస్టింగ్ ప్రక్రియ నిలిపి వేయాలని, హార్వెస్టింగ్ చేసిన ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రైతులు నష్ట పోకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పత్తి కొనుగోలు కపాస్ కిసాన్ యాప్ ద్వారా చేయడం జరుగుతుందని, ఈ యాప్ లో కౌలు రైతులు కూడా సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారుల సహాయంతో వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. వరి ధాన్యం, పత్తి రైతులు తేమ శాతం నిబంధనల ప్రకారం ఉండేలా చూసుకోవాలని, తేమ శాతాన్ని పెంచాలని కేంద్రానికి విజ్ఞప్తి చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ స్టిఫెన్ రవీంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వరి ధాన్యం




కొనుగోలు కేంద్రాలు ప్రారంభిం చాలని, వర్షాల దృష్ట్యా ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయలు అదనంగా అందించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పాలను కవర్లను అందుబాటులో ఉంచాలని, ధాన్యం తడవకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ మాట్లాడుతూ పత్తి కొనుగోలు ప్రక్రియ కొరకు చర్యలు చేపట్టాలని, కపాస్ కిసాన్ యాప్ లో రైతుల వివరాలు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటిస్తూ పత్తి కొనుగోలు చేయాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా నుండి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, రెవిన్యూ అదన కలెక్టర్ లింగ్యా నాయక్, ట్రైని కలెక్టర్ హర్స్ చౌదరి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, సివిల్ సప్లై డిస్టిక్ మేనేజర్ మోహన్ కృష్ణ, సివిల్ సప్లై అధికారి సుదర్శన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మా అమృతం కిచెన్, కేటరింగ్ ప్రారంభోత్సవం..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

కొండాపూర్ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన మా అమృతం కిచెన్ కేటరింగ్ ను ముఖ్యఅతిధులుగా పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ , కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్, స్థానిక నాయకులతో కలసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మా అమృతం కిచెన్ కేటరింగ్ యాజమాన్యం శిరీష్, ప్రవీణ్ లకి పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ, కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ లు శుభాకాంక్షలు తెలియజేశారు. మరిన్ని శాఖలుగా అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ , కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, సుద్దపల్లి విజయకృష్ణ, గోపాల్ రెడ్డి, మధు ముదిరాజ్, రమణ, శ్రీనివాస్, రాజ్, వినోద్, మంజు, హేమ, సరస్వతి, జోషి, యాదగిరి, హరి తదితరులు పాల్గొన్నారు.




## హయత్ నగర్ లో విద్యార్థులతో కలిసి సైకిల్ ర్యాలీ నిర్వహించిన హయత్ నగర్ సిఐ పల్సం నాగరాజు గౌడ్

**హయత్ నగర్ నీలగిరి వార్త (అక్టోబర్ 27):**

పోలీస్ స్మారక దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం హయత్ నగర్ సిఐ పల్సం నాగరాజు గౌడ్ సిబ్బంది, విద్యార్థులు మరియు స్థానిక ప్రజలతో కలిసి హయత్‌నగర్ ప్రభుత్వ పాఠశాల గాంధీ విగ్రహం - ప్రధాన రహదారి - కెప్టెన్ కుక్ - పాత హయత్‌నగర్ - ప్రభుత్వ ఉన్నత పాఠశాల మీదుగా హయత్‌నగర్ వద్ద సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.



## హయత్ నగర్ లో ఘనంగా బిజాటో సెరామిక్స్ ప్రారంభోత్సవం

**హయత్ నగర్ నీలగిరి వార్త (అక్టోబర్ 27):**

హయత్ నగర్ ఆర్టీసీ కాలనీ లో ఎన్ సైదుల్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన బిజాటో సెరామిక్స్ ను సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫౌండర్ సైదులు రెడ్డి మాట్లాడుతూ ..మా వద్ద నాణ్యతో కూడిన నాణ్యమైన సానిటరీ టైల్స్ ఎలక్ట్రికల్ లైట్స్ పవర్ గాడ్స్ వంటివి అందుబాటు ధరలకే అందుబాటులో లభిస్తాయని, ప్రారంభ ఆఫర్ 25% డిస్కౌంట్ కొద్ది రోజులు మాత్రమే ఇవ్వబడుతుందని వారు తెలిపారు. హయత్ నగర్ పరిసర కాలనీ వాసులకు అతి చేరువలో ఉండే విధంగా బీజాటో సెరామిక్సును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ అవకాశాన్ని పరిసర కాలనీవాసులు సద్విని యోపరుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు




## ఉచితంగా కృత్రిమ కాళ్లు పంపిణీ

**హయత్ నగర్ నీలగిరి వార్త :**

తెలంగాణ అమెరికా తెలుగు సంఘం వారి సహకారంతో ప్రమాదవశాత్తు కాళ్లు కోల్పోయిన వికలాంగులకు ఉచితంగా కృత్రిమ కాళ్లు పంపిణీ కొరకు క్లీనింగ్ క్యాంప్ ను ఆదివారం హయత్ నగర్ వెంకటేశ్వర కాలనీలోని పోద్దార్ ఇంటర్నేషనల్ స్కూల్లో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహకులు మాట్లాడుతూ.. ఖమ్మం రోటరీ ట్రస్ట్ అనే సంస్థ వారు రోటరీ క్లబ్ ఖమ్మం గత 36 సంవత్సరాలు నుంచి రోటరీ క్లబ్ ఖమ్మం ఆధ్వర్యంలో ప్రమాదవశాత్తు షుగర్ వలన కాళ్లు కోల్పోయిన వికలాంగులకు సుమారు 36 వేల మందికి కాళ్లు అందించడం జరిగిందని, ఈ విషయాన్ని తెలుసుకున్న అమెరికాలో ఉండే నవీన్ రెడ్డి అనే అతను మా యొక్క గ్రామంలో కూడా క్యాంపులు ఏర్పాటు చేయాలని కోరారని వారి కోరిక మేరకు హయత్ నగర్ లోని పోద్దార్ ఇంటర్నేషనల్ స్కూల్లో గత 20 రోజుల నుంచి రిజిస్ట్రేషన్ లను చేయడం జరిగిందని తెలిపారు. ఈ రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు ఆదివారం నిర్వహించిన నిర్వహించిన క్యాంపులో మొత్తం వికలాంగులు 50 మంది ద రావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో రవీందర్రావు లింగయ్య పరమేష్ రాఘవ మహిత పాల్గొన్నారు.



# నవంబర్ 1న హైదరాబాదులో జరిగే దళితుల ఆత్మగౌరవ ప్రదర్శనను జయప్రదం చేయండి

### బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ ఎమ్మార్పీఎస్, ఎం.ఎస్.పి. సూర్యాపేట జిల్లా ఇన్చార్జి

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 27**

మునగాల:సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గా బి.ఆర్. గవాయి గారిపై జరిగిన దాడిని ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ గారి నాయకత్వంలో లినవంబర్ 1న హైదరాబాద్ లో జరిగే లిదళితుల ఆత్మగౌరవ మహా ప్రదర్శన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సోమవారం కోదాడ పట్టణం లో జరిగిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల సూర్యాపేట జిల్లా ఇన్చార్జి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ, భారతదేశానికి అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు అలాంటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిర్ గవాయి గారిపై దాడి చేసిన రాకేష్ కిషోర్ పై చట్టపరంగా ఎలాంటి శిక్ష ను నేటి వరకు తీసుకుపోవడాన్నిఖండిస్తూ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో దేశమే హైదరాబాద్ వైపు చూసే విధంగా నవంబర్ 1న లక్షలాది మందితో హైదరాబాదులో చేపట్టే ఆత్మగౌరవ ప్రదర్శన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు తమ తమ, సొంత గ్రామాల నుండి జాతి ప్రజలను పెద్ద ఎత్తున పాల్గొనేలా చేసి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు,ఈకార్యక్రమంలో ఏపూరి రాజు మాదిగ ఎంఎస్పి జిల్లాఅధికారప్రతినిధి, ఎమ్మెస్పీ రాష్ట్రనాయకులు కొండపల్లి ఆంజనేయులు, ఎమ్మెస్పీ రాష్ట్రనాయకులు యలమర్తి రాము మాదిగ,ఎమ్మెస్పీ రాష్ట్రనాయకులు వడ్డేపల్లి కోటేష్, పిహెచ్పిఎస్ జాతీయనాయకులు కర్ల విజయరావు, ఎం.ఎస్.పి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య,ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు, ఎంఎస్పి మునగాల మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను, ఎమ్మార్పీఎస్ కోదాడ మండల అధ్యక్షులు పిడమర్తి చిన్న వెంకట్రావు, ఎమ్మార్పీఎస్ చిలుకూరు మండల అధ్యక్షులు మల్లెపంగు సూరి, ఎమ్మార్పీఎస్ అనంతగిరి మండల అధ్యక్షులు కొండపల్లి సూర్య ప్రకాష్, ఎంఎస్పి, అనంతగిరి మండల అధ్యక్షులు ఆకారపు కొండలు, ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు కుడుముల శ్రీను, ఎంఎస్పి పట్టణ నాయకులుఎస్.కె మౌలానా, ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిది కాంపాటి సోమయ్య , ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకులు పందింటి నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# “ప్రభుత్వం నిషేధించిన పేకాటను,, ఆడుతున్న 12 మంది వ్యక్తులపై కేసు నమోదుచేసి

### “తహసిల్దార్ కార్యాలయంనందు ఐదులక్షల సొంతపూ-చికస్తూతో బైండోవర్ “

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 27**

మునగాల:తేదీ 23 10 2025 నా గురువారం సాయంత్రం 04:00 గంటల సమయంలో నరసింహులగూడెం గ్రామ శివారులో మొత్తం 12 మంది వ్యక్తులు ప్రభుత్వం నిషేధించబడిన అందరు బాహర్ అనే పేకాట ఆడుతూ పట్టుబడగా పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి వారిపై కేసు నమోదు చేసి మళ్ళీ ఇలాంటి చట్ట వ్యతిరేకమైనచర్యలకు పాల్పడకుండా, సోమవారం తేదీ 27 10 2025 న 1) ఖమ్మంపాటి అశోక్, గ్రామం బృందావనపురం గ్రామం 2) చింతమల్ల ప్రభుదాస్ గ్రామం నరసింహులగూడెం,3) బెజవాడ వెంకన్న, గ్రామం రేపాల 4) ఖమ్మంపాటి శ్రీనివాస్, బృందావనపురం గ్రామం, 5) ముంత కృష్ణ, మునగాల గ్రామం, 6) షేక్ సైదా, నర్సింహులగూడెం గ్రామం 7) ఉయ్యాల కాటంరాజు నరసింహులగూడెం గ్రామం 8) జుట్టు కొండ రామారావు,విజయ రాఘవపురం గ్రామం, 9) బొల్లం సత్యనారాయణ, జగన్నాధపురం గ్రామం, 10) బోల్లెద్దు రామకృష్ణ రామయ్య, 11) కేశ బోయిన నాగరాజు, మల్లయ్య, అనే వారిని మునగాల తహసిల్దార్ వి సరిత, సమక్షంలో ఐదులక్షల సొంత పూచి పూచి కస్తూతో బైండోవర్ చేయడం జరిగింది,కావున మునగాల మండల పరిధిలో ఎవరైనా చట్టం నిషేధించబడిన అందరు బాహర్ అనే పేకాట ఆడినచో అట్టి వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకొనబడునుతెలిపారు.



# అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలిగించవద్దు

### మున్సిపల్ కమీషనర్ సిఏచ్.హన్మంతరెడ్డి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట పట్టణంలో పబ్లిక్ హెల్త్ డిపార్ట్ మెంట్ వారి ఆధ్వర్యంలో జరుగుచున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం పనులలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ అధికారులు,సిబ్బంది సహకారంతో పనులు చేయాలని మున్సిపల్ కమీషనర్ సిఏచ్.హన్మంత రెడ్డి అన్నారు. సోమవారం రోజున మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు కో - ఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో ఇప్పటి వరకు త్రవ్వి పెట్టిన ప్రాంతాలలో గ్రావెల్ డస్ట్ పోసి లెవెలింగ్ చేయాలని ,ఇక ముందు అండర్ గ్రౌండ్ కొరకు రోడ్డు మధ్యలో త్రవ్వే టప్పుడు మంచి నీటి పైపు లైన్ డ్యామేజ్ కాకుండా ఏజెన్సీ వారు కో ఆర్డినేషన్ చేసుకోవాలని అన్నారు. మరియు ఇప్పటి వరకు డ్యామేజ్ చేసిన నీటి సరఫరా పైపు లైన్ ,జంక్షన్ పనులను,మ్యాన్ వల్ పనులను వెంటనే పూర్తి చేయాలని అన్నారు. పట్టణ ప్రజలు అండర్ గ్రౌండ్ నిర్మాణము పనికి సహకరించి త్వరత గతిన పనులను పూర్తి చేయాలని అన్నారు. అదే విధంగా పట్టణంలో నిర్మాణం చేస్తున్న వాటర్ ట్యాంక్ ల నిర్మాణం,పైపు లైన్ పనులను పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఇఇ యమ్.కిరణ్ ,డి.ఇ లు సత్యారావు,రమాదేవి,ఏ .ఇ లు బండి అనిల్,తిరుమలయ్య, ఎస్.ఎస్ .ఆర్ .ప్రసాద్ ,రంజిత్ , సయ్యద్ సమ్మి, ఏజెన్సీ సిబ్బంది శివ,అనిల్ కుమార్ ,జీవన్ మున్సిపల్ లైన్ మెన్ లు పాల్గొన్నారు



# నేలమర్రి మాదావరం మధ్యలో బ్రిడ్జిని త్వరగా పనులు పూర్తి చేయాలి

### నేలమర్రి నుండి ఇతర ప్రాంతాలకు స్కూల్ లోకి పోతున్న విద్యార్థులు ఆటోలు దిగబడి బడి మానేయాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది తాత్కాలిక ఏర్పాటు చేసిన అప్రోచ్ రోడ్డు పై వాహనాల రాకపోకలకు ఇబ్బంది పడుతున్న ప్రజలు సిపిఎం పార్టీ జిల్లాకమిటీసభ్యులు బచ్చలకూర స్వరాజ్యం

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 27**



మునగాల :-నేలమర్రి మాధవరం మధ్యలో ఏర్పాటు చేస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులు కాంట్రాక్ట్ జాప్యం వలన వాహనదారులు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వెంటనే బ్రిడ్జి నిర్మాణం పూర్తిచేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం డిమాండ్ చేశారు. సోమవారం నేలమర్రి మాధవరం గ్రామాల మధ్య ఏర్పాటు చేస్తున్నా బ్రిడ్జి నిర్మాణం పనులు జరుగుతున్నందువలన పక్కన ఏర్పాటు చేసిన తాత్కాలిక అప్రోచ్ రోడ్డు సక్రమంగా లేకపోవడం మరమతులు సరిగా చేయకపోవడం వలన వాహనాలు దిగబడు తున్నాయని బైకులు స్లిప్ అయ్యి కిందపడి దెబ్బలు తలుగుతున్నాయని సిపిఎం పార్టీ జిల్లాకమిటీసభ్యులు బచ్చలకూర స్వరాజ్యం అన్నారు. ప్రభుత్వ అధికారుల వెంటనే స్పందించి కాంట్రాక్టర్ స్పందించి అప్రోచ్ రోడ్డును సరి అయిన విధంగా చూడాలని, బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి అయ్యేవరకు వాహనదారులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాత్కాలిక అప్రోచ్ రోడ్డుకు గుణలు ఏర్పాటు నీళ్ల వరద పోయే విధంగా ఏర్పాటు చేసి ప్రజలకు చూడాలని ప్రజలకు అసౌకర్యం లేకుండా చూడాలని కోరినారు.

# ఇందిరమ్మ కాలనీ ఏర్పడి 20 సంవత్సరాలు పైచిలుకే

### .. కనీసం ప్రభుత్వ పాఠశాల లేదులి కలెక్టర్ కీ వినతిపత్రం అందజేసిన కాలనీవాసులు

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ అక్టోబర్ 27**

మిర్యాలగూడ పేరు వింటేనే దేశంలో ఏ రాష్ట్రం పోయిన,ప్రాంతం పోయిన మిర్యాలగూడ నియోజకవర్గం అభివృద్ధి బాటలో ముందు ఉందని చెప్పవచ్చు. మన ఆసియా ఖండంలోనే రైస్ మిల్లులు ఉండటంలో రెండో స్థానం నిలిచిన విషయం మనందరికీ తెలిసిన విషయమే. కానీ వివరాల్లోకెళ్తే మిర్యాలగూడ ఇందిరమ్మ కాలనీ ఏర్పడి 20 సంవత్సరాలు పైచిలుక అవుతుంది. కనీసం ప్రభుత్వ పాఠశాల లేక విద్యార్థినీ విద్యార్థులు చాలా ఇబ్బంది గురి అవుతున్నారు. ఇందిరమ్మ కాలనీలో కనీసం 2000 కుటుంబాలు పైగా నివసిస్తున్నారు. విద్యార్థిని విద్యార్థులు బైపాస్ దాటి బడికి వెళ్లాలంటే చాలా ఇబ్బంది ఫాలో అవుతున్నారు. నిత్యం రసిగా ఉండే ప్రదేశం బైపాస్ , నిత్యం ఏదో ఒక యాక్సిడెంట్ కావడం విద్యార్థిని విద్యార్థులకు భయాందోళనకు మారింది. ఈ విషయం దృష్టిలో పెట్టుకొని కాలనీ సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలు, లీడర్లు కలసి ఇట్టి విషయం గురించి కలెక్టర్ కీ వివరించి వినతి పత్రం అందజేశారు



# దేవరకొండ పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్

**దేవరకొండ నీలగిరి వార్త**

నల్గొండ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు దేవరకొండ పోలీస్ స్టేషన్లో సోమవారం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని విద్యార్థులకు ఏఎస్పీ మౌనిక ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మౌనిక మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు దారుడికి ఫిర్యాదుదారుడు 14 కాలముల ఫిర్యాదు తీసుకొని దర్యాప్తు ఎలా జరిగింది? ఎప్పుడు జరిగింది? ఎవరు చేశారు. వివరాలను సంఘటన స్థలంలో వివరించి నేరం రుజువు అవుతే కేసు నమోదు చేసుకొని చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం దేవరకొండ పోలీస్ స్టేషన్ 125 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చారిత్రక కారుడు యునుస్ ఫర్హాన్ చారిత్రక ఫోటోలను ప్రదర్శనగా ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు నారాయణ రెడ్డి, చారిత్రక కారుడు యునుస్ ఫర్హాన్, హెడ్ కానిస్టేబుల్ కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ రక్తదాన శిబిరం

**దేవరకొండ నీలగిరి వార్త**

పోలీస్ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని సోమవారం స్థానిక లయన్స్ కంటి భవనంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏ ఎస్ పి పి. మౌనిక ప్రారంభించారు102 యూనిట్లు రక్తం సేకరించినట్లు ప్రెసిడెంట్ నల్ల మాద నారాయణరెడ్డి తెలిపారు. ఎం ఎస్ ఎన్ బ్లడ్ బ్యాంక్ హైదరాబాద్ వారి చేత బ్లడ్ యూనిట్లను సేకరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏ ఎస్ పి ప్రెసిడెంట్ నల్లమాద నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితి లో రక్తం ఎంతో ఉపయోగపడుతుందని రక్తదాతలు అయ్యి ఎందరికో ప్రాణదాతలు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ లకుమారపు మల్లయ్య, జెడ్ సి వనం శ్రీనివాసులు , దేవరకొండ సీఐ వెంకట్ రెడ్డి, దిండి రూరల్ సీఐ బిసన్న, మల్లెపల్లి సిఐ నవీన్ కుమార్, నాంపల్లి సిఐ రాజు, లయన్స్ భవన్ చైర్మన్ లయన్ సముద్రాల ధనంజయ లయన్స్ గాజుల రాజేష్, సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ రాము చౌహన్, పాస్ట్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ, తిప్పర్తి రుక్మారెడ్డి, వనం బిక్షమయ్య నీల బుచ్చయ్య, చిలుకూరి కాశీనాథ్ ,శ్రీనివాస్ రెడ్డి, జైపాల్ రెడ్డి వెంకటేశ్వరరావు,శికిలంమెట్ల బాలరాజు , ఎం. శివ నారాయణ, బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు



# మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తప్పవు

### “కారు డ్రైవ్ చేసేవారు సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలి” “ద్విచక్ర వాహనం నడిపేవారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి” ఎస్సై బి ప్రవీణ్ కుమార్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 27**



మునగాల:మైనర్లకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, మునగాల మండల ఎస్సై ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. సోమవారం ఆయన ఒక పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ.. మైనర్లకు వాహనాలు ఇవ్వడం, ఆటో ల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకున్న వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు,కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, దానితోపాటు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్,కారు డ్రైవ్ చేసేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. ప్రతి ఒక్క వాహనదారుడు ట్రాఫిక్ నియమ నిబంధనను పాటించాలని మండల ప్రజలకు సూచించారు.

# పోలీస్ అమరవీరుల సంస్మరణ క్యాండిల్ ర్యాలీ

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా సోమవారం రాత్రి జిల్లా కేంద్రంలో జరిగిన క్యాండిల్ ర్యాలీ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ పీఎస్ఆర్ సెంటర్ నందు ప్రారంభించి కల్నల్ సంతోష్ బాబు చౌరస్తా వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాల్లో జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనీ పోలీసు త్యాగాలకు గుర్తుగా శ్రద్ధాంజలి ఘటిస్తున్నారని అన్నారు. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని పోలీసు త్యాగాలను ప్రజలు గుర్తించాలని ఈ సందర్భంగా ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమం నందు ఎస్పీ వెంట డిఎస్పి ప్రసన్నకుమార్, డిఎస్పి నరసింహ చారి, రూరల్ సిఐ రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, పట్టణ ఎస్ఐలు శివతేజ, సురేష్ ,ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, పౌరులు , యువత పాల్గొన్నారు





# విద్యార్థులు సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలి

## ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి రవిబాబు

**ఖమ్మం రూరల్, నీలగిరి వార్త అక్టోబర్ 27:**

విద్యార్థులు విద్యతోపాటు సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవిబాబు అన్నారు ఖమ్మం రూరల్ మండలం మండలం ఎం వెంకటాయపాలెం గ్రామంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపును సోమవారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి కళాశాల ప్రిన్సిపల్ డి రాజ్యలక్ష్మి అధ్యక్షత వహించారు. డిస్టిక్ ఇంటర్మీడియట్ విద్యాధికారి కె రవి బాబు గారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సామాజిక బాధ్యత కూడా అలవర్చుకోవాలని సూచించారు. మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారిని కె శ్రీదేవి హాజరై ప్రసంగించారు, జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సామాజిక బాధ్యతతో క్రమశిక్షణతో వారం రోజులపాటు పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ రాజారాం హాజరై సైబర్ నేరాల పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు గుర్రం అచ్చయ్య, బందెల వెంకయ్య, ఎడ్లపల్లి వెంకట రామయ్య, చావా యాదయ్య, మందటి నాగమణి, రెంటాల వెంకన్న, గ్రామ కార్యదర్శి జై శ్రీ లక్ష్మీ, రామయ్య గ్రామ పెద్దలు హాజరై సలహాలు సూచనలను ఇచ్చారు. ఈ వారం రోజులు చేపట్టబోయే ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపుకు గ్రామ పెద్దలు, ప్రభుత్వ అధికారులు,పోలీస్ డిపార్ట్మెంట్ వారు సహకరించి ఈ ఎన్ఎస్-ఎస్ క్యాంపును దిగ్విజయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు పి చంద్రకళ జి వెంకటేశ్వర్లు కళాశాల అధ్యాపకులు రాజారత్నం, సుమామాలిని, నాగలక్ష్మి,వేంకటలష్మి, స్వరూప, భవాని తదితరులు పాల్గొన్నారు




# గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ ని కలిసిన

## సిపిఎం రంగసాయిపేట ఏరియా కమిటీబృందం .

## నిధులు మంజూరైన పనులు ప్రారంభం కానీ 17 వ డివిజన్ వసంతపూర్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ సోమవారం 27 సిపిఎం రంగసాయిపేట ఏరియా కమిటీ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ నీ కలిసి వినతి పత్రం అందించారు గతంలో గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీలో విలీనమైన 17వ డివిజన్ వసంతాపూర్ గ్రామ అభివృద్ధికి పట్టణ ప్రగతి క్రింద గత టిఆర్ఎస్ ప్రభుత్వం 50 లక్షల నిధులను మంజూరు చేసినప్పటికీ నిధులు లేవనే సాకుతో అట్టి పనులను పక్కన పెట్టారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ జనరల్ ఫండ్ నుండి దళితవాడల అభివృద్ధికై 60 లక్షలు మంజూరు చేశారు అభివృద్ధి పనులకై నిధులు మంజూరై ఆరు నెలలు గడుస్తూ ఉన్నా వసంతాపూర్ గ్రామ బొడ్రాయి నుండి దళిత కాలనీ వరకు 15 ఫీట్ల రోడ్డు ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణం పనులను ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు ప్రారంభించలేకపోయారు జాప్యం గూర్చి కమిషనర్ చొరవ తీసుకోవాలని మెమోరాండం అందించగా స్థానిక %ఖు వ% ని సదరు పనులకు సంబంధించిన పూర్తి వివరాలను అందించాలని వెంటనే పనులను ప్రారంభించే విధంగా చొరవ తీసుకోవాలని ఆదేశాలను అందించారు ఈ కార్యక్రమంలో సిపిఎంఏరియా కమిటీ నాయకులు ధర్మారపు సాంబమూర్తి తాటిపాముల ఉదయశ్రీ తాత స్వాతి ఈసంపల్లి మంజుల ఎండి రజియా ఎండి షమీనా తోట మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# బస్సు ప్రమాద మృతుడి కుటుంబ సభ్యులను ఫోన్లో పరామర్శించిన మల్లు భట్టి విక్రమార్క

**ముదిగొండ, అక్టోబర్ 27, నీలగిరి వార్త.**



ఇటీవల కర్నూలు సమీపంలో జరిగిన ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ప్రమాదంలో మృతిచెందిన ఖమ్మం జిల్లా, ముదిగొండ మండలం, వల్లభి గ్రామానికి చెందిన చిట్టూజు మేఘనాథ్ తండ్రి శ్రీనివాస్ కుటుంబాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (డిప్యూటీ సీఎం) మల్లు భట్టి విక్రమార్క ఫోన్ ద్వారా పరామర్శించారు. కర్నూలు వద్ద జరిగిన ఈ దురదృష్టకర బస్సు ప్రమాదంలో వల్లభి గ్రామ నివాసి అయిన మేఘనాథ్ మరణించడం పట్ల డిప్యూటీ సీఎం తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, ఈ విషాద సమయంలో ప్రభుత్వం అండగా ఉంటుందని, తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. మేఘనాథ్ మృతి తీరని లోటని పేర్కొంటూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకున్న ఉప ముఖ్యమంత్రి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. డిప్యూటీ సీఎం తమను పరామర్శించడం, ధైర్యం చెప్పడం పట్ల మేఘనాథ్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# కమిషన్ల కోసం పనిచేసే మంత్రులను భర్తరఫ్ చేయాలి

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని గెలిచివస్తే మంత్రి పదవి ఇస్తానని మోసం చేశారు

## యువత రాజకీయాల్లోకి రావాలి

## తెలంగాణను ఏలుకోవాలి

## మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, అక్టోబర్ 27 :**




తెలంగాణ రాష్ట్రంలో కమిషన్ల కోసమే పనిచేసే మంత్రులను బర్తరఫ్ చేయాలని తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన రథయాత్ర సోమవారం ఖమ్మం చేరుకుంది. ఈ సందర్భంగా ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పార్టీ అధ్యక్షులు కపిలవాయి దిలీప్ కుమార్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం కోసం పనిచేయని వారు నేడు మంత్రులుగా కమీషన్ల కోసమే పని చేస్తున్నారని వారిని వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. నిరుద్యోగ సమస్య పరిష్కారానికై 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలన్నారు. ప్రైవేటు పరిశ్రమల్లో స్థానికులకు 95శాతం ఉద్యోగాలు కల్పించేలా చట్టం చేయాలన్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేటు విద్యాసంస్థల్లో 25శాతం పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలన్నారు. రాజీవ్ యువవికాసం పేరిట 5 లక్షల మంది నిరుద్యోగులకు వ్యక్తిగత రుణాలు ఇస్తామని చెప్పిన వాగ్దానాన్ని తక్షణమే అమలు చేయాలన్నారు. అంబేద్కర్ అభయహస్తం పేరిట దళితులకు 12 లక్షల ఆర్థిక సహాయం అందించాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మహిళలకు తులం బంగారం, గృహలక్ష్మీ పథకం క్రింద రూ. 2500లు చెల్లించాలన్నారు. అదేవిధంగా విద్యార్థులకు స్కూటీలు, ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు, ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కాంగ్రెస్ లో గెలిచి వస్తే మంత్రి పదవి ఇస్తానని మోసం చేశారని, మూడు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోబోతుందని జోష్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన రథయాత్ర ఖమ్మం చేరుకుందని, మిగతా జిల్లాల్లో కూడా ఈ యాత్ర కొనసాగుతుందని తెలియజేశారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ అధికార ప్రతినిధి గౌర బీరప్ప, రాష్ట్ర ఉపాధ్యక్షులు మోత్కూరి వెంకటాచారి, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ గంట్యాల నరసింహారావు, కార్యదర్శి నూనె భాస్కరరావు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎస్.కె జానీ మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పత్తి రైతులను ఆదుకుంటుంది



## రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మాత్యులు కొండా సురేఖ.

## ఏనుమాముల మార్కెట్ యార్డులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



ప్రభుత్వం పత్తి రైతులను ఆదుకుంటుందని రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మాత్యులు కొండా సురేఖ తెలిపారు. వరంగల్ లోని ఏనుమాముల మార్కెట్ యార్డ్ లో మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన సి సి ఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ, ప్రారంబించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆసియా ఖండం లోనే రెండవ అతిపెద్దదైన వరంగల్ వ్యవసాయ మార్కెట్లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించుకోవడం సంతోషదాయకమన్నారు. రైతు సంతోషంగా ఉంటేనే దేశం సంతోషంగా ఉంటుందని దృఢంగా నమ్మి దిగంత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి హయాంలో 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా, గిట్టుబాటు ధర, సబ్సిడీ మీద విత్తనాల పంపిణీ,ఇండస్ట్రియల్ పాలసీని తీసుకురావడం వల్ల రైతులకు ఎంతో మేలు జరిగిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఇందిరమ్మ రాజ్యంలో రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్ కు తీసుకొచ్చి గరిష్ఠ ధరను పొందాలని మంత్రి కొండా సురేఖ చెప్పారు. ఎనుమాముల మార్కెట్ కు వచ్చిన పత్తి బస్తాను కొనుగోలు చేస్తామని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని సూచించారు. తేమను దృష్టిలో ఉంచుకొని ధర నిర్ణయించడం జరుగుతున్నందున, తేమ వల్ల రైతులు నష్టపోకుండా పరిశీలించేందుకు కమిటీని వేయడం జరిగిందన్నారు. ప్రత్తి విక్రయించిన మూడు నుండి ఐదు రోజుల్లోనే సంబంధిత రైతు బ్యాంక్ అకౌంట్కు నేరుగా డబ్బులు జమవుతాయన్నారు. రైతుల సంక్షేమం కొరకు రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రైతు రుణమాఫీ చేసిన ఘనత ప్రభుత్వానికి దక్కుతుందన్నారు సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నామని, వడ్లు కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతులకు డబ్బులు జమ అవుతున్నాయని అన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు. సీసీఐ ద్వారా మద్దతు ధరకు పత్తి కొనుగోలు చేసేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు ఏ ఇబ్బందీ లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నారని, వరి, మొక్క జొన్న కేంద్రాలు ప్రారంభించి రైతులకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగిందని తెలిపారు. తేమ పేరుతో రైతులను ఇబ్బందులు పెట్టాలని చూస్తే ప్రభుత్వం ఉపేక్షించదన్నారు. వ్యవసాయ అధికారుల వద్ద తేమ యంత్రాలు ఉన్నాయని, రైతుల పొలాల వద్దనే తేమ శాతం పరిశీలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పత్తి రైతులకు నష్టం చేయాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సంవత్సరం 32298 క్వింటాళ్ల పత్తి మార్కెట్ యార్డ్ కు వచ్చిందని, జిల్లాలో మొత్తం 23 జిన్నింగ్ మిల్లులో సామర్థ్యం రోజుకు 4980 బెల్లు అని అన్నారు. మద్దతు ధర 8110 రూపాయలు కల్పించడం జరిగిందని, తేమశాతం 8 శాతానికి మించ కూడదని, ఇంటి వద్దనే పత్తి ఆరబెట్టుకుని నాణ్యతగా పత్తిని సీసీఐ కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. రైతుల సౌకర్యార్థం ఆన్లైన్లోనే రైతుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఏఈఓ ల ద్వారా చేపట్టి రైతులకు జిన్నింగ్ మిల్లుల వద్ద వేచి ఉండే ఇబ్బంది లేకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రత్తిని అమ్ముకునేవా రైతులు నేరుగా మార్కెట్ కు మిల్లులకు రాకుండా కిసాన్ కపాస్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకొని ఆయా మిల్లులకు కేటాయించిన తేదీల్లో అమ్ముకోవాలన్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1800 5995779, వాట్సప్ నెంబర్ 889728 1111 కు సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. అనంతరం వ్యవసాయ మార్కెట్లో అగ్రిటెక్ ను సందర్శించి వ్యవసాయంలో ఆధునీకరణపై ప్రదర్శించిన వ్యవసాయానికి సంబంధించిన వివిధ రకాలైన యంత్రాలు, పనిముట్లు పరికరాలను పరిశీలించిన మంత్రి వ్యవసాయంలో వినూత్న పద్ధతులను పాటించి సాంకేతికతను వినియోగించుకొనిఅగ్రిటెక్లో ఉన్న యంత్రాలను రైతులు సబ్సిడీ ధరలపై కొనుగోలు చేసి తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలను పొందాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, సిసిఐ జనరల్ మేనేజర్ మోహిత్ శర్మ, మార్కెటింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ,డిసిఓ నీరజ, కాటన్ కొనుగోలు అధికారి కృష్ణారెడ్డి, వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, మార్కెటింగ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హరీష్ రావు వ్యాఖ్యలను ఖండించిన

## కాంగ్రెస్ ఎస్సీ ఎస్టీ మైనార్టీ శాఖల మంత్రి అట్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యేలు, ఎంపీ, ఎమ్మెల్సీ లు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



హైదరాబాద్ లోని బంజారాహిల్స్ లోని ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ నివాసంలో వారి అధ్యక్షతన నిర్వహించిన మీడియా సమావేశంలో రాజ్యసభ ఎంపీ శ్రీ అనిల్ యాదవ్, మనుకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామ్యూలే, ఎంపీ అనిల్ యాదవ్, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూరు వెంకట్, తో కలిసి పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ మా యొక్క కాంగ్రెస్ మంత్రులను దండుపాలెం బ్యాచ్ అని హరీష్ రావు విమర్శించడం సిగ్గుచేటు తాడిచెట్టు లా పెరిగాడు హరీష్ రావు కి కొంచం కూడా ఇంగిత జ్ఞానం లేదనీ మా సీఎం రేవంత్ రెడ్డి అంటారు దానిని నేడు నిజం చేశారు.పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడుతూ దండుపాలెం బ్యాచ్ అనడం కాదు మీరు పెద్ద ఘరానా మోసగాళ్ళు స్టువర్టుపురం దొంగలు రాష్ట్రాన్ని పదేళ్లు అప్పుల పాలు చేసిన మీరు మా గురించి మాట్లాడం సిగ్గుచేటు.మీరు చేసే పనులకే మీ ఇంటి నుంచి మీ సోదరి బయటికి మా నాన్న చుట్టూ దొంగలు అన్నారు అన్నది నిజం అని కాదు ప్రెస్ మీట్ సమాధానం చెప్పగలరా కేటిఆర్, హరీష్ రావు తూ మీ బతుకులు చెడ" అని జనాలు మిమ్మల్ని తిట్టినా మీకు ఇంకా సిగ్గు శరం రావడం లేదు ఇకనైనా బుద్ధిని మార్చుకొని సరిగా ఉండండి కేటీఆర్, హరీష్ రావు. మంత్రి వర్గ సమావేశంలో ప్రజలకు అవసరం అయ్యే మీటింగ్ పెట్టారు తప్ప దండు పాళ్యం లాగా దోచుకోవడం కోసం మేము మీటింగ్ పెట్టలేదు. అప్పటి తెరాస,ఇప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 10సంవత్సరాలు ఎంత దోచుకున్నారో తెలంగాణ ప్రజలు చూసారు. ఎవరి స్థాయిని అయినా ఆ భగవంతుడు నిర్ణయిస్తాడు.నీ భజన మండలి తో మమ్మల్ని తిట్టాంచావు...అలా తిట్టించడం ఎంత వరకు సమంజసం. తెలంగాణా ఏర్పాటులో కాంగ్రెస్ పార్టీ పాత్ర చాలా కీలకం మేమే గొప్పవాళ్ళము మా త్యాగాలే గొప్పవి అని మీరు అనుకుంటే అది మీ మూర్ఖత్వం.మేము అధికారం లోకి వచ్చి 20 నెలలు మాత్రమే అవుతుంది.. అధికారం లేక మమ్మల్ని ఓర్వలేక ఇంత టార్గెట్ చెయ్యడం పద్ధతి కాదు.2014 ఎన్నికల సమయములో మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చరా పార్టీ అధికారంలోకి వస్తే దళిత ముఖ్యమంత్రి, ఇంటికో ఉద్యోగం లాంటి హామీలు ఏమయ్యాయి ముఖ్యమంత్రిని మంత్రులను ఏకవచనంతో భూతులు మాట్లాడడం మీకే వదిలేస్తున్నామారు.మీరు అధికారంలో వున్న 10 సంవత్సరాలలో ఎప్పుడు ఐనా ఒక్క నియామకపత్రం ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇచ్చారా?రాష్ట్రాన్ని మీ హయాంలో మీరు అప్పుల కుప్పగా చేసారు.అయినా కానీ మేము వాటికీ మిత్తిలు కట్టుకుంటూ అభివృద్ధి,సంక్షేమ పథకాలు అమలు పరుస్తున్నాము.
మేము అధికారంలోకి వచ్చిన 20నెలలకే మీరు బాకీ కార్డు అంటూ.నా నా హంగామా చేస్తున్నారు.మీ హయాంలో మీరు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసాము అని గర్వంగా చెప్పే దమ్ము ఉందా హరీష్ రావు గంజ దొంగలు కూడా మిమ్మలను మీ కుటుంబాన్ని చూసి సిగ్గు పడుతున్నారు మీకు తెలుసా..కేటీఆర్, హరీష్ రావు మీ అయ్యా మీ పార్టీ నాయకులతో మీటింగ్ ఎక్కడ పెట్టాలి ఫామ్ హౌస్ లో దొర బుద్ధి చూపిస్తే బిఆర్ఎస్ పార్టీ నాయకులు 400 మంది గొర్రెల అందరు వెళ్ళారు సిగ్గు లేదా మీకు అసలు.మా పార్టీ లో ఐపిఎస్, డాక్టర్లు ఉన్నత స్థాయిఉద్యోగాలు చేసి ఒక సభ్యత సంస్కారం ఉన్నవాళ్ళము మీ లాగా దొంగలము కాదు.పింక్ గొర్రెలారా మా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు మీద పిచ్చి పిచ్చి కూతలు కూస్తే నాలిక చిరేస్తానట్టు బహిరంగంగా హెచ్చరించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# పత్తి కొనుగోలులో రైతులకు అనుకూలంగా ఉండే పద్ధతులనే పాటించాలి

**రైతులు సిసిఐ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి.8వేల 110 రూపాయల మద్దతు ధరతో సిసిఐ పత్తి కొనుగోలు చేస్తుంది. స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

రైతులు సిసిఐ కొనుగోలు కేంద్రాలకే పత్తి తీసుకురావాలి.ధాన్యం, మక్కలు, పత్తి అన్ని పంటలను మద్దతు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది.రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది .రైతులు నష్టపోకుండా వారు పండించిన పంటకు మద్దతు ధర కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి పంటలను కొనుగోలు చేస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ పరిధిలో చిల్పూర్ మండలం రాజవరం గ్రామంలోని సిరి కాటన్ ఇండస్ట్రీస్ లో ఏర్పాటు చేసిన సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పత్తి కొనుగోలు లో రైతులకు అనుకూలంగా ఉండే పద్ధతులనే పాటించాలని సిసిఐ అధికారులకు సూచించారు. అధికారులు రైతులకు అందుబాటులో ఉంటూ వారికి అండగా ఉండాలని తెలిపారు. రైతులు ముందుగా కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుక్ చేసుకొని పత్తిని కొనుగోలు కేంద్రానికి తీసుకు రావాలని అన్నారు. 8శాతం తేమ ఉండే విధంగా పత్తిని అరబెట్టుకొని తీసుకురావాలని అప్పుడే కనీస మద్దతు ధర 8,110 రూపాయలు అందుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగు నీరు, విద్యుత్ లైట్లు, పంట తడవకుండా సరిపడా టార్పాలిన్ లను అందుబాటులో ఉండే విధంగా మిల్లు యజమానులు, సిసిఐ అధికారులకు సూచించారు. రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు



చేస్తుందని తెలిపారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోతే వ్యాపారుల వద్ద రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉందనే ఉద్దేశ్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి పంటలను కొనుగోలు చేస్తుందని వెల్లడించారు. రైతులు పండించిన వరి ధాన్యం, మక్కలు పత్తి పంటలను స్వయంగా ప్రభుత్వమే కొనుగోలు చేస్తూ రైతులకు మద్దతు ధర అందిస్తుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని ఉపయో గించుకొని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్దనే పంటను విక్రయించాలని సూచించారు. రైతులకు అండగా నిలుస్తున్న సీఎం రేవంత్ రెడ్డి గాకి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల ఆశీర్వాదలు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, ఆర్డీవో, సిసిఐ అధికారులు, తహసీల్దార్, ఎంపిడివో, ఇతర అధికారులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మన అగ్రిటెక్ సంస్థ సేవలు అద్భుతం

**ఆధునిక వ్యవసాయ పరికరాలు అందిస్తున్న రమేష్ కు అభినందనలు. ఆధునిక వ్యవసాయాన్ని రైతన్నలు అందిపుచ్చుకోవాలి. -మంత్రి కొండా సురేఖ.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఆసియాలోనే రెండవ అతి పెద్ద మార్కెట్ అయిన ఎనమాముల వ్యవసాయ మార్కెట్ ను దేవాదాయశాఖ మరియు అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అపరాల యార్డ్ లో పాషికంటి రమేష్ నేతృత్వంలో రైతులు మూస పద్ధతులను కాకుండా ఆధునిక వ్యవసాయం వైపు మళ్లాలని దృఢ సంకల్పంతో 2016లో నెలకొల్ప బడి గత 10 సంవత్సరాలుగా విశిష్ట సేవలను అందిస్తున్న మన అగ్రిటెక్ సంస్థను నేడు మంత్రి కొండా సురేఖ సందర్శించారు ఈ సందర్భంగా మన అగ్రిటెక్ అధినేత పాషికంటి రమేష్ మరియు వారి సిబ్బంది మంత్రిని పుష్పగుచ్ఛం అందించి ఆహ్వానించారు

ఈ సందర్భంగా పాషికంటి రమేష్ మంత్రి కొండా సురేఖకి మన అగ్రిటెక్ లో వివిధ రకాల ఆధునిక వ్యవసాయ పనిముట్లతో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను మంత్రి సందర్శించారు ఒక్కో స్టాల్స్ లో ఏర్పాటు చేసిన పనిముట్ల గురించి అధినేత రమేష్ మంత్రి కొండా సురేఖకు వివరించారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూమన అగ్రిటెక్ ద్వారా విశిష్ట సేవలను అందిస్తూ రైతులకు ఎంతగానూ తోడ్పాటును అందిస్తున్న మన అగ్రిటెక్ సంస్థ యాజమాన్యాన్నీ మంత్రి అభినందించారుమారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు ఆధునిక వ్యవసాయాన్ని అందిపుచ్చుకోని వ్యవసాయ రంగంలో రైతులు లాభాల బాట పట్టాలని మంత్రి ఆకాంక్షించారు.ప్రస్తుత పరిస్థితుల్లో వరి నాట్లు వేయాలన్న ఇతర వ్యవసాయ పనులకు కూలీల కొరత చాలా ఎక్కువ ఉండి రైతులు ఆర్థిక భారాన్ని మోయలేక పోతున్నారు.ఆధునిక పరికరాలు వాడడం



వలన ఆర్థికబారం తగ్గడమే కాకుండా రైతులకు అధిక దిగుబడి ఆశించే అవకాశం ఎక్కువ ఉంటుంది తినే ఆహారం వల్లనో మరే ఇతర కారణాల వల్ల వ్యవసాయ పనులు చేయలేకపోవడం జరుగుతుంది అలాంటి వాళ్లకు ఆధునిక వ్యవసాయ పరికరాలు చాలా ఉపయోగ కరమైనవి.మన అగ్రిటెక్ లో డ్రోన్ స్ప్రేయర్ ఇతర వ్యవసాయ పరికరాలు చిన్న సన్నకారు రైతుల నుండి పెద్ద వాళ్ళ వరకు అందరికి ఉపయోగ పడే ఆధునిక పరికరాలు అందుబాటులో ఉన్నాయి.ఇంత పెద్ద మొత్తంలో ఆధునిక పరికరాలు ఏర్పాటు చేసిన మన అగ్రిటెక్ వారికి నా అభినందనలు రైతులకు ఇలానే సహాయ సహకారాలను అందిస్తూ వారికి ఆధునిక వ్యవసాయం లో మన అగ్రిటెక్ తోడ్పాటును అందించాలని మంత్రి ఆకాంక్షించారు.ప్రభుత్వం తరపున ఎల్లప్పుడు తాము సహాయసహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి,పిఏసిఎస్ చేర్మెన్ కేడల జనార్ధన్ మార్కెటింగ్ శాఖ అధికారులు,ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు,పోలీస్ ఉన్నతాధికారులు,రైతులు, వ్యవసాయ ప్రేమికులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్లు**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 27:**

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామస్థులు తమ గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక సరిగ్గా జరగలేదని, ఇండ్లు ఉన్నవారికి ఇళ్ళను ఎంపిక చేశారని, దీనిపై విచారించి ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పిడి హౌసింగ్ కు రాస్తూ నిబంధనల ప్రకారం తగుచర్యలను చేపట్టాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. బోనకల్ మండలం గోవిందాపూర్ గ్రామానికి చెందిన విశ్వేశ్వరరావు సర్వే నెంబర్ 17 స్థలం నెం. 42లో 5 సెంట్లు నివాస స్థలం 1991లో ప్రభుత్వం తన తండ్రి బాలయ్యకి మంజూరు చేసిందని, దీనిని ఇస్రం కుటుంబ రావు అనే వ్యక్తి పంచాయతీ రికార్డులలో అక్రమంగా ఎక్కించుకొని ఆక్రమించుకున్నారని, తన తండ్రి స్థలం తనకు ఇప్పించాలని దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగం పర్యవేక్షకులు, తహసిల్దార్ బోనకల్ మండలంకు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి నివేదిక అందించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. సింగరేణి మండలం మాణిక్యారం ప్రాంతానికి చెందిన కొత్తూరి వీరమ్మ తన భర్త కొత్తూరి



కృష్ణమూర్తి స్వాతంత్ర్య సమరయోధులు కొంత కాలం క్రితం మృతి చెందారని, తనకు ఇల్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నా నని తనకు ఖమ్మంలో ఇంటి స్థలం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ అవకాశం మేరకు ప్రతిపాదనలు అందించాలని అన్నారు ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ , డీఆర్డిఓ ఎన్. సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వలన

**పరకాల పట్టణ అభివృద్ధి వెనుకబడింది. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

పరకాల పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి, పట్టణ సుందరీకరణ నా లక్ష్యంపరకాల మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సోమవారం పరకాల పట్టణ కేంద్రంలోని 1,2,12,13,14 వార్డులలో అధికారులు స్థానికులతో కలిసి సైడ్ డ్రైనేజ్, పారిశుధ్య,రోడ్డు నిర్మాణ పనులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రత్యక్షంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరకాల పట్టణం ముంపుకు గురి కాకుండా ప్రణాళికా బద్ధంగా అంచల వారిగా నగరాన్ని తలపించేలా సుందరీకరణ చేసి అభివృద్ధి చేస్తానని అందుకు ప్రజల సహకారం అవసరమని అన్నారు.టి యు ఎఫ్ ఐ డి సి నిధుల ద్వారా చేపట్టిన అభివృద్ధి నిర్మాణ పనులను త్వరితగతన పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని అన్నారు.గతంలో వచ్చిన నిధులు సక్రమంగా ఉపయోగించుకోకపోవడం వల్ల నిరుపయోగం అయ్యాయని తెలిపా రు.గత ప్రభుత్వ పాలకులు వర్షపు నీరు పారుదల డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేయకుండా నిధులను దుర్వినియోగం చేశారని ఆరోపించారు.తను ఎమ్మెల్యే అయిన తర్వాత



ఒక ప్రత్యేకమైన డి పి ఆర్ వ్యవస్థతో డ్రైనేజీ రోడ్లు తాగునీటి వ్యవస్థను వచ్చే 40 సంవత్సరాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. పూర్తి_స్థాయిలో ఉపయోగిస్తున్నామ న్నారు. పరకాల పట్టణాన్ని ఆరు జోన్లుగా విభ జించి జనన ఆధారంగా వచ్చిన నిధులను పూర్తిస్థాయిలో ఉపయోగిస్తు న్నా మన్నారు. 3,4,6 జోన్లో మొదటి ఫేజ్ లో,1,2,5 జోన్లు 2 ఫేస్ లో అభివృద్ధి చేస్తామన్నారు. పరకాలను విద్యా కేంద్రంగా అభివృద్ధి చేస్తామని, ఇందులో భాగంగానే యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, టాస్క్, ఇండోర్ స్టేడి యం అభివృద్ధి, స్విమ్మింగ్ పూల్, ఏర్పాటు చేస్తున్నామన్నారు.

# ఫార్మసీ అధికారి కొత్తపల్లికి తెలుగు మాతృశ్రీ వైద్య సేవా పురస్కారం

**తుంబూరి చేతుల మీదుగా పురస్కారం ప్రధానం అభినందించిన సాంస్కృతిక సేవా సంస్థ తెలుగు భాషా కల్చరల్ అసోసియేషన్**

**ఖమ్మం, నీలగిరి వార్త అక్టోబర్ 27:**

జిల్లా పరిధిలోని కామేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మసీ అధికారిగా విధులు నిర్వహిస్తున్న కొత్తపల్లి కృష్ణారావును తెలుగు మాతృశ్రీ వైద్య సేవా పురస్కారం వరించింది. కొత్తపల్లి తన విధులు నిర్వహించడంతోపాటు జాతీయ స్థాయిలో జరుగుతున్న సాహిత్య కార్యక్రమాలలో పాల్గొని కవితలు ఆలపించడం వైద్య ఆరోగ్యశాఖలో ఎన్సీడీ యోగ ప్రాణామాయ ప్రక్రియలలో ఉత్తమ ఫలితాలు సాధించి ప్రజల మన్ననలను పొందారు పలు రంగాలతో పాటు వైద్యరంగంలోనూ ఆయన చేసిన సేవలను ఈ సంస్థ గుర్తించి ఆయనకు ఈ పురస్కారాన్ని అందజేశారు స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఆదివారం రాత్రి తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ, తెలుగు భాష కల్చరల్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో కవి సమ్మేళనం పురస్కారాల అవార్డుల కార్యక్రమాలను నిర్వహించారు. కవి సమ్మేళనం అనంతరం జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయ సీఈవో తుంబూరు దయాకర్ రెడ్డి, తెలుగు కళా రత్నాలు సాహిత్య సేవా సంస్థ డైరెక్టర్ యువి రత్నంలు కొత్తపల్లికి పురస్కారం అందజేసి అభినందించారు ఉత్తమ వైద్య సేవ పురస్కారం అందుకున్న కొత్తపల్లి కృష్ణారావును కామేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ నెల్లూరు చందన, డాక్టర్ శిరీష, స్టాఫ్ నర్స్ పుష్పలత, హెచ్ఈఓ వెంకటేశ్వర్లు, సూపర్వైజర్ సీనియర్ ఉద్యోగులు స్వరూప, సరిత తదితరులు ఆయనను అభినందించారు



# లాటరీ పద్ధతిన మద్యం షాపుల కేటాయింపు

**67 మద్యం షాపులకు డ్రా తీసిన.-జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హనుమకొండ వరంగల్ అర్బన్ జిల్లా పరిధిలోని 67 మద్యం షాపులకు లాటరీ డ్రా ను సోమవారం తీశారు. హనుమకొండలోని అంబేద్కర్ భవన్ లో ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ అధికారులు మద్యం షాపుల కేటాయింపునకు సంబంధించి లాటరీ డ్రాను తీసేందుకు ఏర్పాట్లు చేయగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ హాజరై డ్రా తీశారు. 67 మద్యం షాపులకు గాను 3175 దరఖాస్తులు రాగా లాటరీ పద్ధతిన డ్రాను తీశారు. ఒక్కో మద్యం దుకాణానికి సంబంధించి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల సమక్షంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ డ్రా తీసి సంబంధిత నెంబర్ ను ప్రకటించారు. మద్యం షాపుల కేటాయింపునకు సంబంధించి లాటరీ పద్ధతిన డ్రా లో కేటాయించబడిన అభ్యర్థికి కేటాయింపు పత్రం ఎక్సైజ్ అధికారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఎక్సైజ్ శాఖ సిఐలు,ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.





# మొగిలిచర్ల, విశ్వనాధపురం విద్యుత్ సబ్ స్టేషన్ ల నిర్మాణ పనులను పరిశీలించిన

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

గీసుగోండ మండలం మొగిలిచర్ల, విశ్వనాధపురం గ్రామాలలో నిర్మాణంలో ఉన్న 33/ 11 కేవీ విద్యుత్ సబ్టేషన్ నిర్మాణ పనులను సోమవారం పరకాల ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి సంబంధిత శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. సబ్‌స్టేషన్‌ల నిర్మాణ పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను సూచించారు. గ్రామాల్లో లోఓల్టేజ్ సమస్యలు రాకుండా వ్యవసాయ, గృహాలకు, పరిశ్రమలకు నిరంతర విద్యుత్ అందించేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.



# నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన

## మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చాహత్ బాజ్ పాయ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

బల్దియా పరిధి 12వ డివిజన్ దేశాయి పేట లో గల నెహ్రూ మెమోరియల్ స్కూల్ నుండి టౌన్ షిప్ సమీపం లో కాకతీయ కెనాల్ వరకు బల్దియా జనరల్ ఫండ్ నిధులు రూ.50 లక్షల అంచనా వ్యయం తో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు,13 వ డివిజన్ పరిధి లోని గణేష్ నగర్ ప్రాంతం లో బల్దియా జనరల్ ఫండ్ నిధులు రూ.99 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న అంతర్గత సి సి రోడ్డు పనులు,ఎం హెచ్ నగర్ లో సి- బిట్ తో పాటు డివిజన్ లో దెబ్బతిన్న రోడ్డు నిర్మాణ పనులు, శ్రీనివాస్ కాలనీ లో నిర్మించ తలపెట్టిన యూ జీ డి, సి సి రోడ్డు పనులు,గణేష్ నగర్ లో అంతర్గత,ఇతర లేన్ పనులు,సి సి రోడ్డు పనులతో పాటు 22 వ డివిజన్ కొత్తవాడ ప్రాంతం లో బల్దియా జనరల్ ఫండ్ నిధులు రూ.50 లక్షల అంచనా వ్యయం తో అలంకృత బ్యూటీ పార్లర్ నుండి హాయ్ బ్యూటీ పార్లర్ వరకు, తోట మైదానం కౌసర్ చికెన్ సెంటర్ నుండి మనీ కర హోమ్ ఫుడ్ వరకు నిర్మించ తలపెట్టిన సిసి రోడ్లు డ్రైన్ ఇరువైపుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ.ఈ కార్యక్రమం లో నగర మేయర్ గుండు సుధారాణి, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, కార్పొరేటర్లు కావేటి కవిత, సురేష్ జోషి, బస్వరాజు కుమార స్వామి, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# 40వ డివిజన్ లోని కాలం చెల్లిన విద్యుత్ స్తంభాలను వెంటనే తొలగించాలి

## కార్పొరేటర్ మరుపల్ల రవి.

**నీలగిరి వార్త.**

డివిజన్లో తుప్పు పట్టిన ఇనుప కరెంటు స్తంభాలను శిథిలావస్థలో ఉన్న సిమెంటు కరెంటు స్తంభాలను వెంటనే తొలగించి నూతనంగా స్తంభాలను 15 రోజులలోపు ఏర్పాటు చేయకపోతే సబ్ స్టేషన్ల ముందు ఆందోళన కార్యక్రమం చేపడతామని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి హెచ్చరించారు సోమవారం రోజున కరీమాబాదులోని సబ్ స్టేషన్ కార్యాలయంలో ఏ డి ఈ పాలడుగుల చంద్రమౌళి ఏఈ దేవర సంపత్ లకు కార్పొరేటర్ మరుపల్ల రవి ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు వినతిపత్రం ఇచ్చినారు డివిజన్లో తరచుగా కరెంటు నిలిచిపోవడం అనేక ప్రాంతాలలో విద్యుత్ వైర్లు కిందికి వేలాడుతున్నాయని ఎన్నో ఏళ్ల క్రితం వేసిన ఇనుపస్థంబములు తుప్పు పట్టినవని కొన్ని సిమెంటు స్తంభాలు శిథిలావస్థలో ఉన్నాయని లో వోల్టేజి కారణంగా ఇంటిలోని కరెంటు సంబంధించిన వస్తువులను పాడైపోతున్నాయని నూతనంగా కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని గతంలో ఎలక్ట్రికల్ అధికారులకు తెలియపరిచి బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించినందున అధికారులు తూతూ మంత్రంగా నాలుగు కరెంటు పోల్స్ను వేసి ఆందోళన చేయకుండా ప్రయత్నించినారని మరుపల్ల రవి అన్నారు ఇప్పటికైనా ఎలక్ట్రికల్ అధికారులు డివిజన్లోని కరెంటు సమస్యను పట్టించుకోనట్లయితే నవంబర్ 15వ తారీఖున ఆందోళన చేపడతామన్నారు వినతి పత్రం ఇచ్చిన వారిలో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు వనం కుమార్ మరుపల్ల గౌతం శెట్టి మోహన్ పోలెపాక రాజన్ బాబు గజ్జి సాంబయ్య కళ్యాణపు వెంకటేశ్వర్లు ఎండి వహీదా పోలేపాక మల్లేశం కుండె రాజు వేల్పుగొండ నర్సింగ చింతపట్ల ప్రశాంత్ లు ఉన్నారు.



# 34వ డివిజన్లోని పునరుద్ధరించిన చారిత్రాత్మక మెట్ల బావిని ప్రారంభించిన

## మంత్రి కొండ సురేఖ, మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చాహత్ బాజ్ పాయ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

బల్దియా పరిధి 34 వ డివిజన్ లో జనరల్ ఫండ్ నిధులు రూ.50 లక్షల వ్యయం తో పునరుద్ధరించిన మెట్ల బావిని ప్రారంభించి ఇక్కడే గల మైసమ్మ ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండ సురేఖ ఈ కార్యక్రమం లో నగర మేయర్ గుండు సుధారాణి బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, డిఆర్ ఓ విజయలక్ష్మి, కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి స్థానిక నాయకులు సామంతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో టీయూడబ్ల్యూజే ఘన విజయం

## గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టుల సంబురాలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హనుమకొండ ఎంతో ప్రతిష్టాత్మకంగా, హోరా హోరీగా జరిగిన హైదరాబాద్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ ఎన్నికల్లో టీయుడబ్ల్యూజే మద్దతుతో పోటీ చేసిన ఫ్రెండ్స్ ప్యానెల్ అఖండ మెజారిటీతో ఘన విజయం సాధించింది. దీంతో హనుమకొండ బాలసముద్రంలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు ఆధ్వర్యంలో సోమవారం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర, జిల్లా నాయకులు, ప్రెస్ క్లబ్ బాధ్యులు సంబురాలు జరుపుకున్నారు. ప్రెస్ క్లబ్ ఆవరణలో బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసుకుని హైదరాబాద్ లో ఐజేయూ విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, రాష్ట్ర హౌసింగ్, వెల్ఫేర్ కన్వీనర్ వల్లాల వెంకటరమణ మాట్లాడుతూ హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో ఐజేయూ ఘన విజయానికి ఎంతో కృషి చేసి ప్యానల్ ను గెలిపించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో విషసర్పాలన్నీ ఏకమై, ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా, చారిత్రాత్మక తీర్పుతో చెంపపెట్టు లాంటి సమాధానం చెప్పి, ఫ్రెండ్స్ ప్యానెల్ మొత్తాన్ని అనూహ్య మెజారిటీతో గెలిపించిన హైదరాబాద్ జర్నలిస్టులకు ధన్యవాదాలు తెలిపారు. టీయూడబ్ల్యూజే పట్ల ఉన్న విశ్వాసాన్ని, అభిమానాన్ని చాటుకున్న హైదరాబాద్ జర్నలిస్టులకు వారు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రెస్ క్లబ్ సభ్యుల విశ్వాసాన్ని వమ్ము చేయకుండా వారి రుణాన్ని తీర్చుకోడానికి నిరంతరం కృషి చేస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బోల్ల అమర్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకనాల సంతోష్, పెండెం వేణుమాధవ్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు పివి. మదన్ మోహన్, గడ్డం కేశవమూర్తి, పిన్నా శివ కుమార్, యూనియన్ నాయకులు సిహెచ్ సోమ నర్సయ్య,కెంచ కుమారస్వామి, మాదం రజినీకుమార్, డాక్టర్ పొడిశెట్టి విష్ణువర్ధన్, సాయిరాం, యాంసాని శ్రీనివాస్, మంచాల రాజు, ముదిగిరి ఓదెలు, అల్లె రామారావు, రామ్మోహన్, సంపతి ప్రభాకర్, తాండూరి గోపి, కొమ్మాలు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# నిబద్ధతతో ప్రజా సమస్యలను పరిష్కరించాలి

## బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్.

## గ్రీవెన్స్ కార్యక్రమం లో భాగం గా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించిన కమిషనర్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

అధికారులు నిబద్ధతతో ప్రజా సమస్యలను పరిష్కరించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు.సోమవారం ప్రజావాణి గ్రీవెన్స్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి విద్యార్థులను స్వీకరించి పరిష్కారార్థమై ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు.ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదులు విభాగాల వారిగా :1. టౌన్ ప్లానింగ్..49,2.ఇంజనీరింగ్.223.రెవేన్యూ.12,4. హెల్త్ శానిటేషన్.11,5.నీటి సరఫరా..03,6. హార్టికల్చర్.01మొత్తం =98,ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్ ఎస్ ఈ సత్యనారాయణ,సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, సి హెచ్ ఓ రమేష్ డి ఎఫ్ ఓ శంకర్ లింగం ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి, సమ్మయ్య ఎం హెచ్ ఓ డా.రాజేష్ పన్నుల అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరం విజయవంతం చేయాలని ఏసీపీ పిలుపు

**ముదిగొండ, అక్టోబర్ 27, నీలగిరి వార్త.**

పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 31న నేలకొండపల్లి మార్కెట్ యార్డులో రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి తెలిపారు.సోమవారం నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,"పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ జరగబోయే ఈ రక్తదాన శిబిరంలో ప్రజాప్రతినిధులు, యువతీ%-%యువకులు, సిబ్బంది అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి" అని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో కూసుమంచి సీఐ సంజీవ్, ముదిగొండ సీఐ మురళి, స్థానిక ఎస్సై పి. సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా నాయకుడు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు వేడుకలకు ముదిగొండ సిద్ధం

**ముదిగొండ, అక్టోబర్ 27, నీలగిరి వార్త.**



తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి, ఖమ్మం జిల్లా ప్రజల ఆత్మీయ నాయకుడు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు వేడుకలకు ముదిగొండ మండలం సిద్ధమైంది. ప్రజల ఉత్సాహంతో ముదిగొండ సెంటర్ నేడు పండుగ వాతావరణంలో మెలిగేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి.నేడు అన్నదాన కార్యక్రమం మరియు కేక్ కటింగ్ నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం జిల్లా ఎంపీ రామ సాయం రఘురాం రెడ్డి విచ్చేయనున్నారు.ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ వేడుకకు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను సేవా కార్యక్రమాలతో అర్థవంతంగా జరుపుకుందాం" అనిముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ దేవరపల్లి అనంతరెడ్డి పిలుపునిచ్చారు.అన్నదానం ద్వారా మానవతా విలువలను ప్రతిబింబించే ఈ వేడుక,ప్రజా సేవలో అగ్రగామి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికు ప్రజల అభిమానానికి ప్రతీకగా నిలవనుంది.

# డివిజన్ లో పర్యటించి సమస్యలను వెంటనే పరిష్కరించిన

## 21 డివిజన్ కార్పొరేటర్ ఎం.డి పూర్ ఖాన్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

21వ డివిజన్ పరిధిలోని ఎల్బీనగర్ లో సోమవారం ఉదయం స్థానిక కార్పొరేటర్ "ఎండి పూరా?న్" పర్యటించి కాలనీ వాసుల సమస్యలను అడిగి తెలుసుకొని తక్షణమే మున్సిపల్ పారిశుద్ధ సిబ్బందితో చెత్త చెదరాన్ని తీయించి పరిశుభ్రం చేయించారు. కాలువకు ఇరువైపూల ఉన్న మూళ్ళ పోదలను పిచ్చి చెట్లను తొలగింప చేయించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటర్ ఇన్స్పెక్టర్ బీమయ్య సార్, మున్సిపల్ జవాన్ వినయ్, పాల్గొన్నారు.



# 57 మద్యం షాపులకు డ్రా తీసిన.

## జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ నాని గార్డెన్స్‌లో సోమవారం 4 మద్యం దుకాణాల లైసెన్స్ దారుల ఎంపిక 20252027 కార్యక్రమం డ్రా పద్ధతి ద్వారా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి డ్రా ప్రక్రియను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్, ఇతర సంబంధిత అధికారులు, అభ్యర్థులు పాల్గొన్నారు.డ్రా కార్యక్రమం పూర్తిగా పారదర్శకతతో నిబంధనలకు అనుగుణంగా నిర్వహించబడినట్లు అధికారులు తెలిపారు. మొత్తం దరఖాస్తులు 1958 రాగా ఎంపికైన 57 లైసెన్స్ దారులకు తగిన సూచనలు చేయడం జరిగింది. జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ మార్గదర్శకాలు, ఎక్సైజ్ శాఖ నిబంధనల ప్రకారం డ్రా పద్ధతి నిర్వహించబడిందని. అన్నారు. పూర్తిగా పారదర్శకంగా లైసెన్స్ దారుల ఎంపిక జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ ప్రొహిబిషన్ అధికారి అరుణ్ కుమార్, సహాయ ఎక్సైజ్ ప్రొహిబిషన్ అధికారి మురళీధర్, సిఐ రమేష్ చంద్ర,లైసెన్స్ దరఖాస్తుదారులు పాల్గొన్నారు.





# తెలంగాణ లో నాలుగు జిల్లాలకు ముందా తుఫాన్ ముప్పు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ముంచు కొస్తున్న మొంథా తుఫాన్ అలర్ట్ బంగాళాఖాతంలో బలపడుతున్న తీవ్ర తుఫాను నేడు తుఫానుగా బలపడనున్న తీవ్ర వాయుగుండం గంటకు 90 నుండి 110 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు తెలంగాణకు భారీ వర్ష సూచన ఎల్లుండి తెలంగాణలో నాలుగు జిల్లాలకు రెడ్ అలర్ట్ ములుగు, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్ జిల్లాలకు అతి భారీ వర్ష సూచన తెలంగాణలో మొక్కజొన్న, పత్తి పంటలకు తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలియజేసింది.



# ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర బంద్ ను జయప్రదం చేయండి

ఈనెల 30వ తేదీన జరిగే

డిగ్రీ పీజీ ,ఇంజనీరింగ్,

యూనివర్సిటీల రాష్ట్ర బంద్ ను

జయప్రదం చేయండి.

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల

శ్రీకాంత్

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్తబీ**

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ ) ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక మంకమ్మ తోట లోని జిల్లా కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది.లిఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్లి మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన జరిగే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర బంద్ ను జయప్రదం చేయాలని వారు కోరారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని విద్యార్థిని విద్యార్థులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని, యాజమాన్యాలకు రావాల్సిన బకాయిలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయవలసిందిగా బంద్ కార్యక్రమం నిర్వహించబోతున్నాం అని తెలియచేశారు. గత ఆరు సంవత్సరాలుగా బకాయిలు పెండింగ్లో ఉన్నావని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విడుదల చేస్తారని హామీ ఇచ్చి ప్రస్తుతం హామీని తుంగలో తొక్కే ప్రయత్నం చేస్తుందని అన్నారు. డిగ్రీ అండ్ పీజీ, ఇంజనీరింగ్, ప్రొఫెషనల్, ప్రభుత్వ యూనివర్సిటీల కళాశాలలు ఎస్ఎఫ్ఐ నిర్వహించే రాష్ట్ర విద్యా సంస్థల బంద్ ను మద్దతు తెలుపవలసిందిగా యజమాన్యాయలను విద్యార్థిని, విద్యార్థులను ఈ సందర్భంగా కోరడం జరుగుతుంది. స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థిని, విద్యార్థులు చదువులకు దూరం అయ్యే పరిస్థితి ఏర్పడుతుందని దీని ద్వారా చ ు విద్యార్థులు దూరమయ్యే స్థితి వస్తుంది, కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం వాగ్దానాల ప్రభుత్వంగా మాత్రమే మిగిలిపోతుందని హామీలను నెరవేర్చడంలో ఎక్కడ కూడా కనబడడం లేదని విద్యార్థులు , యువత కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లకు



మాత్రమే అవసరం వస్తారా అని ప్రశ్నించారు. ఒకవైపు రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఫీజు రీయింబర్స్మెంట్ రాక చదువులు సందిగ్ధంలో ఉంటే మరోవైపు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలవడమే లక్ష్యంగా వందలాది కోట్లు ఇస్తాను సారంగా ఖర్చు పెట్టుకుం టున్నారు.కానీ విద్యార్థుల కష్టాలు ప్రభుత్వానికి కనిపించడం లేదా అని వారు రాష్ట్ర ప్రభుత్వం పైన మండిపడ్డారు. ఈ బంద్ ద్వారా అయిన రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి విద్యార్థుల మరియు కళాశాల యజమాన్యుల బాధల్ని కష్టాల్ని చూసి వారికి రావలసిన రియంబర్స్మెంట్ విడుదల చేయాలని వారు కోరారు రాష్ట్ర వ్యాప్తంగా సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని లక్షలాది విద్యార్థులుగా ముట్టడిస్తాం అని వారు తెలియచేశారు..ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్,జిల్లా ఉపాధ్యక్షులు వినయ్ సాగర్,ఆకాష్,జిల్లా కమిటీ సభ్యులు సందేశ్, రాకేష్, నాయకులు నరేష్, సన్నీ, రఘు తదితరులు పాల్గొన్నారు..

# వేములవాడ నూతన ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన బింగి కీర్తన

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం బింగి కీర్తన నూతన ఎంపీడీవో గా పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారికి కార్యాలయ సిబ్బంది శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ వజీర్ సూపరిండెంట్ విజయేందర్ రెడ్డి సీనియర్ అసిస్టెంట్ చలపతి జూనియర్ అసిస్టెంట్ రాజన్ బాబుతో పాటు పంచాయతీ కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రాజన్న సిరిసిల్ల సెస్ కమిటీ ఏకగ్రీవం

యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ కొత్త సారథులు..

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాజన్న సిరిసిల్ల జిల్లా సెస్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జిల్లాలోని విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం వారి హక్కుల పరిరక్షణ లక్ష్యంగా కొత్త కమిటీ ప్రమాణ స్వీకారం చేసింది. యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే.ఈశ్వర్ రావు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నలవాల స్వామి ఈ కమిటీ ఎన్నికల వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన సభ్యులను వారు అభినందించారు.గౌరవ అధ్యక్షులుగా ఎల్లారెడ్డి (సీఐటీయూ) అధ్యక్షులుగా కర్నాల అనిల్ కుమార్ ఉపాధ్యక్షులుగా బి.సత్యయ్య, ఎ. శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ నర్ర శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ జనరల్ సెక్రటరీ టి. అనిల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎల్. కిషన్, కోశాధికారి ఎస్. రాంబాబు మరియు కమిటీ సభ్యులుగా పులి సింగ్ శివప్రసాద్ ఎల్లయ్య ఆంజనేయులు ప్రశాంత్ సంజీవరెడ్డి సతీష్, శ్రీహరి వెంకటస్వామి మల్లేష్ల ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు కే.ఈశ్వర్ రావు, నలవాల స్వామి మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన జిల్లా కమిటీ జిల్లాలోని విద్యుత్ ఉద్యోగుల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేయాలని కోరారు. యూనియన్ బలోపేతానికి, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఈ కొత్త కమిటీ కృషి చేస్తుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు





# పారదర్శకంగా మద్యం దుకాణాల టెండర్ లక్కీడ్రా

మైనర్లకు లిక్కర్ విక్రయించవద్దు

నిబంధనల మేరకు దుకాణాలు నిర్వహించాలి

ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్

ఐడీఓసీలో 4 మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా పారదర్శకంగా నిర్వహించామని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ స్పష్టం చేశారు జిల్లాలో 2025- 2027 సంవత్సరం వరకు కొనసాగనున్న మద్యం షాపుల టెండర్ల ఓపెన్ డ్రా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించగా ఇంచార్జి కలెక్టర్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. జిల్లాలో మొత్తం 48 దుకాణాలు ఉన్నాయని, వాటిలో గౌడ్లకు 9 ఎస్సీ లకు 5 రిజర్వేషన్ ప్రకారం కేటాయించామని వెల్లడించారు. సెప్టెంబర్ 26వ తేదీన టెండర్ నోటిఫికేషన్ అప్లికేషన్లు స్వీకరణ మొదలుపెట్టామని దరఖాస్తులు ఈ నెల(అక్టోబర్) 23వ తేదీ వరకు స్వీకరించామని తెలిపారు మొత్తం దరఖాస్తులు 1381 వచ్చాయని వెల్లడించారుడిసెంబర్ 01 వ తేదీ నుంచి నూతన లైసెన్సులతో మద్యం దుకాణాలు కొనసాగనున్నాయని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం దుకాణాలు నిర్వహించాలని ఆదేశించారు. షాపులకు సంబంధించిన లైసెన్స్ ఫీజు చెల్లించాలని సూచించారు కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారి రాధాకృష్ణారెడ్డి ఎక్సైజ్ సీఐలు శ్రీనివాస్ రాజేశ్వర్ రావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# లాటరీ ద్వారా మద్యం షాపుల కేటాయింపు ఖరారు

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 27:**

లాటరీ పద్దతి ద్వారా పారదర్శకంగా జిల్లాలో మద్యం షాపులు కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. సోమవారం స్థానిక సీక్వెల్ రిసార్ట్స్ లో నిర్వహించిన మద్యం (ఏ4) షాపుల కేటాయింపు ప్రక్రియలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 116 ఏ4 మద్యం షాపుల్లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు గౌడ కులస్థులకు 18, ఎస్సీలకు 14, ఎస్టీ లకు 8 రిజర్వ్ చేయగా, మిగతా 76 షాపులను ఓపెన్ టు ఆల్ గా కేటాయించి, అన్ని షాపులకు లాటరీ ద్వారా కేటాయింపులు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 116 ఏ4 మద్యం షాపులకు గాను 4430 దరఖాస్తులు వచ్చాయని, అధికంగా గెజిట్ సీరియల్ నెం. 27 నకు 75, అత్యల్పంగా గెజిట్ నెం.లు 73, 75 లకు 24 చొప్పున దరఖాస్తులు అందినట్లు తెలిపారు. దరఖాస్తుదారుల సమక్షంలో ప్రతి షాపుకు లక్కీ డ్రా తీస్తూ, పారదర్శకంగా లాటరీ పద్ధతిన మద్యం షాపుల కేటాయింపు ఖరారు చేశామన్నారు. ఎలాంటి అనుమానాలకు ఆస్కారం లేకుండా మద్యం షాపుల కేటాయింపు మొత్తం ప్రక్రియను వీడియోగ్రఫీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. లక్కీ డ్రాలో అదృష్టం వరించి, మద్యం షాపులను దక్కించుకున్నవారు నిబంధనలను అనుసరిస్తూ, లైసెన్స్ ఫీజు రూపేణా నిర్ణీత రుసుము చెల్లించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు, మద్దతుదారులు హాజరుకావడంతో టోకెన్ కలిగి ఉన్న వారినే లోనికి అనుమతించారు. వచ్చినవారికి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, మొబైల్ టాయిలెట్లు, వైద్య శిబిరం తదితర సదుపాయాల కల్పన చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తావులేకుండా రిసార్ట్ తో పాటు, పరిసర ప్రాంతాల్లోనూ పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశారు. మద్యం షాపుల కేటాయింపు లక్కీ డ్రా ప్రశాంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి. జనార్ధన్ రెడ్డి, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ జి. నాగేంద్ర రెడ్డి, సహాయ ఎక్సైజ్ సూపరింటెండెంట్లు వేణుగోపాల్ రెడ్డి, తిరుపతి, ఎక్సైజ్ సిఐ కృష్ణ, ఎక్సైజ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నదాత సుఖీభవ





కనపర్తి గోపి గారి జ్ఞాపకర్థం 486వ రోజు అన్నదానం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం దక్షణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో నిత్యం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా 486వ రోజు కనపర్తి గోపి జ్ఞాపకర్థం వారి అక్క చెల్లెల్లు దుర్శెట్టి పద్మ, వంగల శ్రీమతి, శ్రీరాంమోజు సుజాత, వంగల ఉమ, లొంకోజు శోభ అందించిన సహాయంతో మరియు శాశ్వత దాతలు నాగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు(భాను ఏజెన్సీస్) వారి మరియు సంవత్సర దాతలు తోట లక్ష్మి, కూరగాయల మధు మమత దంపతులు, పబ్బ విశాల పూర్ణిమ పవన్ కొండ కనుకయ్య కళావతి దంపతులు, మల్కపురం ప్రశాంత్ మమత దంపతులు, గంగపురం భరద్వాజ్(సూరజ్ టైలర్), కూరగాయల శాన్వాయ్ మౌర్య, గార్ల సహకారాలతో ఈ రోజు వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో ఉన్న మరియు పట్టణ పరిసర ప్రాంతాలలో ఉన్న అన్నార్తులకు యాచకులకు భోజనం ప్యాకెట్లు అందించడం జరిగిందని అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థ నిర్వాహకులు తోట లహరి అన్నారు అనంతరం వారు మాట్లాడుతూ ట్రస్ట్ తరుపున నిర్వహిస్తున్న సేవ కార్యక్రమాలకు గానూ మీ వంతు సహాయ సహకారాలు అందించాలను కునేవారు ట్రస్టు ను సంప్రదించాల్సిదిగా కోరారు, ఇట్టి సేవ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తోట లహరి రాజేష్, బల్లురి అఖిల్, మని, తదితరులు పాల్గొన్నారు,

# రాజన్న ఆలయ అభివృద్ధి, విస్తరణ పనులను పరిశీలించిన - జిల్లా ఇంఛార్జి కలెక్టర్



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వీటీఏడీఏ ఆధర్యంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో చేపడుతున్న అభివృద్ధి, విస్తరణ పనులను జిల్లా ఇంఛార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ క్షేత్ర స్థాయిలో సోమవారం పరిశీలించారు ఆలయ విస్తరణలో భాగంగా ప్రణాళిక ప్రకారం ఇప్పటివరకు చేపట్టిన కూల్చివేత పనులను ఆలయ, ఆర్%డ%బి అధికా రులు ఇంచార్జి కలెక్టర్ కు క్లుప్తంగా వివరించారు. ఆలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రచార రథం, ఆలయం ముందు రహదారి విస్తరణ, తదితర అభివృద్ధి పనులను పరిశీలించి, పనుల పురోగతిని సంబంధిత శాఖల అధికా రులను ఆమె అడిగి తెలుసుకున్నారు. పను లను వేగవంతం చేయాలని సూచించారు.

అనంతరం బద్దిపోచమ్మ ఆలయ విస్తరణ పనులను ఇంచార్జి కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రగతిలో ఉన్న పనుల వివరాలను, కల్పించబోయే సౌకర్యాల గురించి సంబంధిత అధికారులు ఇంచార్జి కలెక్టర్ కు వివరించారు. సందర్శనలో ఈఓ రమాదేవి, ఆర్డీఓ రాధాబాయి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, ఆర్%డ%బి ఈఈ నరసింహా చారి, వీటీఏడీఏ సీపీఓ అన్సారీ, నీటి పారుదల శాఖ ఈఈ కిషోర్, మున్సిపల్ కమీషనర్ అన్వేష్, తహశీల్దార్ విజయ ప్రకాష్ రావు, తదితరులు పాల్గొన్నారు.

**గుడి చెరువు బండ్ సందర్శన**

వీటీఏడీఏ ఆధ్వర్యంలో అభివృద్ధి చేస్తున్న వేములవాడ గుడి చెరువు బండ్ ను జిల్లా ఇంఛార్జి కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. బండ్ నిర్మాణ పనులు ఎప్పుడు ప్రారంభించారు అని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు జరిగిన పనులను పరిశీలించి, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సందర్శనలో పర్యాటక సంస్థ ఎస్ఈ సరిత, వీటీఏడీఏ సీపీఓ అన్సారీ, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహశీల్దార్ విజయ ప్రకాష్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు నేస్తం రైతుల భవిష్యత్తుకి మార్గదర్శక వేదిక

ప్రతి మంగళవారం రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ ముదిగొండ

రైతులు తప్పక పాల్గొనాలి. వ్యవసాయ శాఖ విజ్ఞప్తి.

**ముదిగొండ, అక్టోబర్ 27, నీలగిరి వార్త:**



రైతుల అభివృద్ధి, పంటల రక్షణ, సాంకేతిక అవగాహన కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన రైతు నేస్తం కార్యక్రమం ముదిగొండ మండలంలో మంచి స్పందనను సొంతం చేసుకుంటోంది. రైతుల ప్రయోజనార్థం ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది.ప్రతి మంగళవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమం జరుగుతుంది. వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు, అధికారులు ప్రత్యక్ష ప్రసారంలో పాల్గొని రైతులు అడిగే ప్రశ్నలకు వెంటనే సమాధానాలు ఇస్తారు.

**ఈ మంగళవారం ప్రధాన అంశాలు.**

రాబోయే నవంబర్ 28న జరిగే రైతు నేస్తం కార్యక్రమంలో రైతులకు కాపాస్ కిసాన్ యాప్ వినియోగం, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియపై పూర్తి వివరాలు అందించనున్నారు. అదేవిధంగా ప్రస్తుత పంటల పరిస్థితి, పురుగులుతెగుళ్ల నివారణ చర్యలపై నిపుణులు సూచనలు ఇవ్వనున్నారు.

**రైతులకు సూచన.**

“రైతు వేదికలకు ఎక్కువ మంది రైతులు హాజరై, నిపుణుల సలహాలు తీసుకుని తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలి. ఈ వేదికను సమర్థవంతంగా వినియోగించుకుంటే పంటల ఉత్పాదకత పెరుగుతుంది” అని మదిర డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్. విజయచంద్ర తెలిపారు.

**రైతులకు లాభాలు.**

రైతు నేస్తం కార్యక్రమం ద్వారా రైతులు పంటల సంరక్షణ, మట్టి పరీక్షలు, విత్తనాల ఎంపిక, మార్కెట్ ధోరణులపై శాస్త్రీయ అవగాహన పొందుతున్నారు. పంటలకు సరైన సమయానికి సలహాలు అందుకోవడంతో లాభాలు గణనీయంగా పెరుగుతున్నాయి.

# శ్రీ పంచముఖి హనుమాన్ దేవాలయంలో ఆకాశ దీపారాధన నిర్వహణలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయంలో కార్తీక మాసం పురస్కరించుకొని ఆకాశ దీపారాధన నిర్వహించారు. కామారెడ్డి పట్టణంలోని 41 వ వార్డులో శ్రీ పంచముఖి హనుమాన్ దేవాలయంలో ఆలయ డైరెక్టర్ దాసోజు బొట్టు శ్రీనివాస్ చారి ఆధ్వర్యంలో ఆకాశ దీపారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ వైద్య కిషన్ రావు,, ఈవో శ్రీధర్ రావు,, డైరెక్టర్ దాసోజు బొట్టు శ్రీనివాస్ చారి మాట్లాడారు. కార్తీక మాసం పురస్కరించుకొని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి, పంచముఖ హనుమాన్ దేవాలయంలో కార్తీక మాసం సందర్భంగా ప్రతిరోజు ఆకాశ దీపారాధన నిర్వహించడం జరుగుతుందని, మొట్టమొదటిసారిగా ఈ సంవత్సరం కార్తీకమాసం పురస్కరించుకొని ప్రతిరోజు ఆకాశ దీపారాధన నిర్వహించడం జరుగుతుందని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందగలరని కోరారు. అంతేకాకుండా కార్తీక పౌర్ణమి రోజు 2 వేల దీపాలతో దీపారాధన చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీనివాస వి, వి, కే, ప్రసాద్ , రంజిత్ శర్మ, డైరెక్టర్స్ శంకరయ్య , గంగామణి, భీమ్ రావు, భక్తులు పాల్గొన్నారు.









# తాగిన మైకంలో కాలువలో పడి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నిందితుడు మృతి..

### మృతుడి తల్లి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన కోనరావుపేట పోలీసులు.

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తి కొద్ది గంటల్లోనే కాలువలో శవమై తేలిన విషాద ఘటన కోనరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మల్కాపేట శివారులోని బ్రిడ్జి దగ్గర కాలువలో వ్యక్తి మృతదేహం లభ్యం కావడంతో కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సిరిసిల్ల చిన్న బోనాలకు చెందిన గోస్కుల పరశురాములు ఆదివారం చిన్నబోనాల నుండి తన భార్య, పిల్లలను చూడడానికి కోనరావుపేటలోని అత్తగారి గ్రామానికి వచ్చాడు. అక్కడ మద్యం సేవించి, తిరిగి చిన్నబోనాలకు వెళుతుండగా, మల్కాపేట శివారులో వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్‌లో అతనిని పట్టుకున్నారు. పోలీసులు వాహనం స్వాధీనం చేసుకుని పరశురాములు పరిస్థితి చూసి, పోలీసులు అతని వాహనాన్ని తమ అధీనంలోకి తీసుకొని, అతనిని మల్కాపేట గ్రామంలో సిరిసిల్లకు వెళ్లే బస్సు ఎక్కించినట్టు సమాచారం. బస్సు ఎక్కిన కొద్ది దూరం తర్వాత అతను దిగిపోయి, గ్రామంలో తూలుతూ, ఎక్కడ పడితే అక్కడ పడుతూ కనిపించాడని స్థానికులు తెలిపారు.

**ఉదయం కాలువలో మృతదేహం..**

పరశురాములు రాత్రికి ఇంటికి తిరిగి రాకపోవడంతో అతని తల్లి గోస్కుల కనకవ్వ, మల్కాపేటలో ఉండే అల్లుడు రాజు కలిసి వెతకడం ప్రారంభించారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం మల్కాపేట శివారులోని బ్రిడ్జి దగ్గర ఉన్న కాలువలో ఒక వ్యక్తి బోర్లా పడి కనిపించాడు. దగ్గరకు పోయి చూసేసరికి అది పరశురాములు మృతదేహంగా గుర్తించారు.

**కుటుంబ సభ్యుల అనుమానం..**

రాత్రి సమయంలో కలవర్టు మీద పడుకొని, క్రింద నీటిలో పడడం వల్ల ఊపిరి ఆడక చనిపోయాడా లేక మరేదైనా కారణం ఉందా అనే విషయంపై తమకు అనుమానాలు ఉన్నాయని పరశురాములు తల్లి గోస్కుల కనకవ్వ ఈ రోజు కోనరావుపేట పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేశారు.



**కేసు నమోదు, దర్యాప్తు..**

తల్లి ఫిర్యాదు మేరకు, కోనరావుపేట ఎస్సై కె. ప్రశాంత్ రెడ్డి కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో పట్టుబడిన వ్యక్తి మృతిచెందడం స్థానికంగా కలకలం రేపింది. మృతికి గల అసలు కారణాలు పోస్టుమార్టం నివేదిక, పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

# మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలి

### తంగళ్లపల్లి కేజీబీవీలో ఆకస్మిక తనిఖీ

### మంచిగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి విద్యార్థులతో కూర్చొని పలు అంశాలపై చర్చఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ ఆదేశించారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)ను ఇంచార్జి కలెక్టర్ సోమవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు ముందుగా స్టోర్ రూమ్ లో ఆహార సామగ్రి, కోడి గుడ్లు, కూరగాయలు పరిశీలించారు. కోడి గుడ్లపై స్టాంప్ ఉండేలా చూసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ సూచించారు ఈ సందర్భంగా విద్యార్థులతోపాటు కింద కూర్చుని మెనూ ప్రకారం చికెన్, మటన్, కోడి గుడ్లు ఇస్తున్నారా అని ఆరా తీశారు. పోషకాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని వివరించారు. పర్యావరణ భవిష్యత్ ప్రణాళికలు అంశాలపై చర్చించారు ఈ సందర్భంగా విద్యాలయం ఆవరణలో 9 వ తరగతి విద్యార్థులకు బయో సైన్సులోని ఫోటో సింథసిస్ పై వివరించారు ఇచట అధికారులు కేజీబీవీ ఎస్ఓ శ్యామల తదితరులున్నారు.



# గోలి సైజులో నాటుకోడిగుడ్లు.

### ఆశ్చర్యానికి గురైన గ్రామస్తులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం, నారాయణపురం గ్రామంలో వింత సంఘటన ఎదురయింది. నారా యణ పురం గ్రామానికి చెందిన రైతు కందికట్ల సోమయ్య కుటుంబం గత కొన్ని సంవత్సరాలుగా నాటు కోళ్లను వారి ఇంటి వద్ద పెంచుకు నేవారు. ఈ క్రమంలో కొన్ని రోజుల క్రితం నాటుకోడిని పొదిగేయగా ఆ కోడి తను అనుకున్న టైం లో గుడ్లను వేసే క్రమంలో చిన్న పిల్లలు ఆట ఆడుకునే గోలి సైజులో గుడ్లు పెట్టడాన్ని చూసి సోమయ్య కుటుంబ సభ్యులు ఆశ్చర్యానికి గురయ్యారు కోడికి చిన్నపిల్లలు ఆడుకునే గోలి సైజు అంత గుడ్లు పెట్టడం చూసి గ్రామస్తులు ఆశ్చర్యానికి గురయ్యారు. ఇది చూసిన వారంతా పూరేడు గుడ్ల సైజు అంత ఉంది,ఇవి కోడి గుడ్లు కావు అని చెపుతూ నవ్వుకున్నారు.ఇలా చూడడం మొదటి సారి అని చూసిన వారందరూ అనడం ఆశ్చర్యానికి గురి.

# మద్యం షాపుల కేటాయింపులో భాగంగా డ్రా ఆఫ్ లాట్ ప్రక్రియ విజయవంతం

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సమక్షంలో

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా పరిధిలో మద్యం షాపుల కేటాయింపులో భాగంగా సోమవారం కామారెడ్డి పట్టణంలోని రేణుకా దేవి కళ్యాణ మండపం లో ఏర్పాటు చేసిన మద్యం పాలసీ 2025-27 సంవత్సరాలకు సంబందించి లాటరీ పద్ధతిలో మద్యం దుకాణాల కేటాయింపు సోమవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వా న్ ఆధ్వర్యంలో లక్కీ డిప్ పద్ధతిలో షాపుల కేటాయింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్, అధికారులు, టెండర్ దాఖలు దారులు పాల్గొన్నారు. లక్కీ డ్రా కోసం ఎక్సైజ్ శాఖ అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది. కొత్త మద్యం దుకాణాలు డిసెంబర్ 1 , 2025 నుండి నవంబర్ 30 , 2027 వరకు కాల పరిమితి కలిగి ఉంది. 49 మద్యం దుకాణాలను 12 మంది మహిళలు 37 మంది పురుషులు లక్కీ డ్రా పద్ధతిలో పొందారు.



# కర్రలతో దాడి చేసిన నిందితులకు జైలు శిక్ష మరియు జరిమానా విధింపు

### నేరం చేసిన నేరస్తులు చట్టం నుండి తప్పించుకోలేరు

### లినిందితునికి శిక్ష పడేలా కృషి చేసిన అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఫిర్యాదుదారుడు అడ్డాల సాయి రెడ్డి తండ్రి నాగిరెడ్డి, చిన్నదడ్గి గ్రామం, ఫిర్యాదు దారుడి కుమారుడు యోగేష్ రెడ్డి తన స్నేహితుడు అర్జున్ రెడ్డి తో కలిసి 16.04.2019 న బాసర దర్శనానికి వెళ్లాడు. అనంతరం 16.04.2019 న సాయంత్రం అర్జున్ రెడ్డి అన్న కుశాల్ రెడ్డి మరియు వారి తండ్రి విఠల్ రెడ్డి ఫిర్యాదుదారుడి ఇంటికి వచ్చి "నీ కొడుకు మా అర్జున్ రెడ్డి తో స్నేహం చేసి అర్జున్ రెడ్డికి చెడు అలవాట్ల గురి చేస్తున్నాడని" అంటూ బూతు మాటలు తిట్టారు. తదుపరి 18.04.2019 సాయంత్రం 6 గంటల సమయంలో కుశాల్ రెడ్డి, విఠల్ రెడ్డి మరియు హనుమంత్ రెడ్డి లు కలిసి ఫిర్యాదుదారుడి ఇంటికి వచ్చి యోగేష్ రెడ్డిని కర్రలతో కొట్టారు. ఫిర్యాదుదారుడు అడ్డుకోవడానికి ప్రయత్నించగా అతనిని కూడా చేతులతో కొట్టగా, భార్య రాజవ ఃణిపై కూడా బూతు మాటలు తిడుతూ దాడి చేశారని ఫిర్యాదుదారుడు బిచ్కుంద పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, అక్కడ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగింది.పరిశోధనలో భాగంగా పిర్యాది ఇంటివారిని, చుట్టుపక్కల వారిని విచారించి సరియగు సాక్షాలను సేకరించి నేరస్తులు అయిన 1. ఇందుర్గారి కుశాల్ రెడ్డి హనుమంత్ రెడ్డి, 2. ఇందుర్గారి విఠల్ రెడ్డి హనుమంత్ రెడ్డి, 3. హనుమంత్ రెడ్డి లచ్చుమ రెడ్డి, చిన్నదడ్గి గ్రామం, బిచ్కుంద మండలం గార్లను అరెస్టు చేసి, తదుపరి కోర్టు యందు అభియోగ పత్రం వేయడం జరిగింది.. కేసులో సాక్షులను విచారించి, సాక్షాదారాలను పరిశీలించి కేసు రుజువు కావడంతో జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ (బిచ్కుంద) %జీ%. వినీల్ కుమార్, నిందితులకు ఆరు నెలల జైలు శిక్ష మరియు ఒక్కొక్కరికి ?2000 జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగింది. పోలీసు తరపున వాదనలు వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి. రాజేష్ గౌడ్, ఈ కేసును సరియగు పద్ధతిలో విచారణ చేసిన అప్పటి ఎస్ఐ కృష్ణ, ప్రస్తుత బిచ్కుంద ఎస్ఐ మోహన్ రెడ్డి, సి డి ఓ యన్. పవన్ (కానిస్టేబుల్) లను జిల్లా ఎస్పీ అభినందించారు.



# గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించుకోండి జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ రమణి సూచన.

**ముదిగొండ, నవంబర్ 27, (నీలగిరి వార్త):**

ముదిగొండ మండల పరిధిలోని చిరుమర్రి, వల్లపురం, ఖానాపురం గ్రామాల్లో గురువారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీ రమణి ఆకస్మికంగా పరిశీలించారు. డాక్టర్ రమేష్ బాబు, డాక్టర్ అశోక్ ఆధ్వర్యంలో టీకా కార్యక్రమం కొనసాగగా, రమణి గారు గ్రామాల్లో రైతులతో మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ, "గాలికుంటు వ్యాధి పశువులకు సోకితే పాలిచ్చే గేదెల పాల దిగుబడి తగ్గిపోతుంది. దున్నే పశువులు బలహీనమవుతాయి. కాబట్టి ప్రతి రైతు తప్పనిసరిగా గాలికుంటు నివారణ టీకాలు వేయించుకోవాలి'' అని సూచించారు. అలాగే పశువైద్య సిబ్బంది ప్రతి గ్రామానికి వచ్చినప్పుడు రైతులు పూర్తి సహకారం అందించాలని, ఎవరి పశువూ టీకా మిస్ కాకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశువైద్యులు డాక్టర్ రమేష్ బాబు, డాక్టర్ అశోక్, మండల పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# వేములవాడ రూరల్ పోలీస్ ల ఆధ్వర్యంలో హన్మాజిపేటలో లిసైకిల్ ర్యాలీ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

అమర పోలీసు వీరుల త్యాగాల ను అందరూ స్మరించుకోవాలి - వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం అమరుల త్యాగాలు వెళ్లకట్టలేనివి -వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్.

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) కార్యక్రమాల్లో భాగంగా వేములవాడ రూరల్ పోలీస్ ల ఆధ్వర్యంలో హన్మాజిపేట గ్రామం లో సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది అని ఎస్ ఐ వెంకట్రాజం తెలిపారు. హన్మాజిపేట హైస్కూల్ నుండి ప్రారంభం అయి గ్రామం అంతా సైకిల్ పై ర్యాలీ గా తిరుగుతూ మనకోసం అమరులు అయినా పోలీస్ లకు నివాళి గా నినాదాలు చేయటం జరిగింది.ఈ సందర్భంగా రూరల్ సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు ప్రజా రక్షణ కోసం విధి నిర్వహణ లో అసువులు బాసిన పోలీస్ లను స్మరించుకోవటం మన బాధ్యత పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) కార్యక్రమాల్లో భాగంగా వేములవాడ రూరల్ పోలీస్ ల ఆధ్వర్యంలో హన్మాజిపేట గ్రామం లో సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది అని ఎస్ ఐ వెంకట్రాజం తెలిపారు. హన్మాజిపేట హైస్కూల్ నుండి ప్రారంభం అయి గ్రామం అంతా సైకిల్ పై ర్యాలీ గా తిరుగుతూ మనకోసం అమరులు అయినా పోలీస్ లకు నివాళి గా నినాదాలు చేయటం జరిగింది ఈ సందర్భంగా రూరల్ సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు ప్రజా రక్షణ కోసం విధి నిర్వహణ లో అసువులు బాసిన పోలీస్ లను స్మరించుకోవటం మన బాధ్యత అని వారి త్యాగాలు వెలకట్టలేని వి అని సమాజం ఎప్పటికి వారి త్యాగాలు మరువబోదు అని అన్నారు ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు విద్యార్థులు మరియు వేములవాడ రూరల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# నిజాయితీతో పాటు అవినీతిని అడ్డుకోవాలి - బి.వెంకన్న..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

ప్రతీ ఒక్కరూ నిజాయితీగా ఉండటమే కాక తమ చుట్టూ ఏవైన అవినీతి, అక్రమాలు జరుగుతుంటే వాటిని ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని విజిలెన్స్ అనేది ఒక సమిష్టి బాధ్యత అని సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవ్ మెంట్ మరియు చీఫ్ విజిలెన్స్ అధికారి బి.వెంకన్న స్పష్టం చేశారు. హైదరాబాద్ సింగరేణి భవన్ కేంద్రంగా సోమవారం నిర్వహించిన విజిలెన్స్ అవగాహన వారోత్సవాల ప్రారంభ సమావేశంలో ముఖ్య అతిథిగా వెంకన్న హాజరై ప్రసంగించారు. దేశ అభివృద్ధికి అవినీతి ఒక పెద్ద అవరోధం అన్నారు. అవినీతిని ఎదుర్కోవటం ప్రతీ పౌరుడి ప్రథమ బాధ్యత అని పేర్కొన్నారు. సింగరేణి సంస్థలో అన్ని విభాగాలు, పారదర్శకంగా అవినీతి రహితంగా ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఏదైనా అక్రమం లేదా అవినీతి, సింగరేణి ఆస్తుల అన్యాక్రాంతం వంటి విషయాలు దృష్టికి వచ్చినట్లయితే వాటిని అరికట్టడం కోసం విజిలెన్స్ శాఖకు ఫిర్యాదు చేయాలన్నారు. అక్రమాలను అరికట్టడంలో కార్మికులు, ఉద్యోగులు, అధికారులు తమ వంతుగా సహకారం అందించాలని సహకారం అందించిన వ్యక్తుల సమాచారం గోప్యంగా ఉంచడం జరుగుతుంది అన్నారు. ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా వ్యవహరిస్తే అవినీతిరహిత భారతావని సాధ్యమేనని, భారతదేశం ఒక అభివృద్ధి చెందిన దేశం అనే స్వప్నాన్ని సహకారం చేసుకోగలరని తెలిపారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా ముందుగా హైదరాబాద్ కార్యాలయంలోని ఉద్యోగులు అధికారులతో కలిసి పౌరుల సత్య నిష్ఠ ప్రతిజ్ఞను సేకరించారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ అండ్ మార్కెటింగ్ తాడబోయిన శ్రీనివాస్, జీఎం ఈ.అండ్.ఏం విశ్వనాథ రాజు, జీఎం సివిల్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




# ఫీల్డ్ అసిస్టెంట్లకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలి

**ఫీల్డ్ అసిస్టెంట్ల నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న జీతాల విడుదల చెయ్యాలి**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట సోమవారం ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గత నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న జీతాల విడుదలతో పాటు ఫీల్డ్ అసిస్టెంట్ల భవిష్యత్తు పేస్కేల్ అంశాలపై చర్చించారు. ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేసి జీతాలు వెంటనే విడుదల చేయాలని సమావేశంలో కోరారు ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవునూరు వెంకటేష్ వేములవాడ రూరల్ అర్బన్ మండల గౌరవ అధ్యక్షులు దూలపల్లి బానయ్య అధ్యక్షులు పారేలి రమణ ఉపాధ్యక్షులు నారాయణ ప్రధాన కార్యదర్శి బైరగోని శ్రీనివాస్ ట్రెజరర్ రఘునందన్, సభ్యులు కొమ్ము రమేష్ చంద్రగిరి నవీన్ యేసు రత్నం మల్లేశం తదితరులు పాల్గొన్నారు.




# భార్య కాపురానికి రావడం లేదని మనస్తాపంతో ఏఆర్ కానిస్టేబుల్ ఆత్మహత్య

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

భార్య కాపురానికి రావడం లేదని మనస్తాపం చెందిన ఏఆర్ కానిస్టేబుల్ పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన కామారెడ్డి పట్టణానికి కూతవేటు దూరంలో సోమవారం చోటుచేసుకుంది.కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. మద్దికుంట గ్రామానికి చెందిన రేకులపల్లి జీవన్ రెడ్డి (37) ఏఆర్ కానిస్టేబుల్?గా పని చేస్తున్నాడు. అయితే జీవన్?రెడ్డికి ముస్తాబాద్ మండలం మొరాయిపల్లి గ్రామానికి చెందిన చందనతో వివాహం జరిగింది. వీరికి మోక్ష, కృతిక ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. అయితే భార్యాభర్తల మధ్య గత రెండు మూడేళ్లుగా గొడవలు జరుగుతున్నాయి. ఏడాది కిత్రం చందన తన పుట్టింటికి వెళ్లిపోయింది.విడాకుల నోటీసులు రావడంతో..అప్పటినుంచి ఎన్నిసార్లు అడిగినా కాపురానికి రాలేదు. ఇటీవల విడాకుల నోటీసులు కూడా రావడంతో జీవన్ రెడ్డి తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. సోమవారం ఉదయం 7:30 ప్రాంతంలో డ్యూటీకి వెళ్తున్నానని చెప్పి బైక్?పై ఇంట్లో నుంచి బయలుదేరాడు. ఇంట్లో నుంచి వెళ్లిన జీవన్ రెడ్డి కామారెడ్డి మండలం గర్గుల్ శివారులోని అడ్లూర్ గోదాం వద్ద ఉన్న రాధస్వామి సత్సంగ బ్యాగ్ ఆశ్రమం వెనకాల మృతదేహమై కనిపించడంతో గొర్రెల కాపరి పోలీసులకు సమాచారం అందించాడు.దాంతో కామారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పీ చైతన్య రెడ్డి , రూరల్ సీఐ రామన్ ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. కొద్దిసేపటి తర్వాత జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అక్కడికి చేరుకుని మృతుడి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఆత్మహత్యకు గల కారణాలపై ఆరా తీశారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# భారీ వర్షాలతో రైతులు నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

రానున్న మూడు రోజులు భారీ నుండి అతి భారీ వర్షాలు తుపాను ప్రభావంతో పడతాయని రైతులు నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.వరి ధాన్యం, పత్తి తడవకుండా టార్పాలిన్ ఏర్పాటు చేయాలిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సూచిం చారు. రానున్న మూడు రోజులు తుపాను ప్రభావం వల్ల భారీ వర్షాలు కురిసే అవ కాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరి కలు చేసిన నేపథ్యంలో రైతులకు నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యా లయాల సముదాయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సంద ర్భంగా కొనుగోలు కేంద్రాలకు రైతులు తరలిచిన వరి ధాన్యం నిల్వలతో పాటు ఆయా ప్రాంతాల్లో ఆరబెట్టిన పంట ధాన్యం వర్షానికి తడిసి నష్టపోకుండా రైతులకు టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని అన్నారు.తుపాను ప్రభావం గురించి రైతులకు తెలియజేస్తూ, అప్రమత్తం చేయాలని కలెక్టర్ సూచించారు. రానున్న మూడు రోజుల పాటు అవసరమైతే వరి కోతలు జరపకుండా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు.కాగా, కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యం పంపిన వెంటనే దిగుమతి చేసుకునేలా పర్యవేక్షణ జరపాలని, వెంట వెంటనే ట్రక్ షీట్లు తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేయించాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అన్నారు. అంతకు ముందు హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ అదనపు కలెక్టర్లు, జిల్లా పౌరసరఫరాలు, వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి, రవాణా శాఖల అధికారులతో వరి ధాన్యం,పత్తి కొనుగోలు, అకాల వర్షాల కారణంగా తీసుకోవలసిన జాగ్రత్తలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో వరి ధాన్యం, పత్తి కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని ఆన్నారుతుఫాను వల్ల అకాల వర్షాల నేపథ్యంలో వరి ధాన్యం,పత్తి కొనుగోలు ప్రక్రియకు ఎలాంటి అవాంతరాలు ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయని, ప్యాడి క్లీనర్లు, తేమ యంత్రాలు అవసరం మేరకు సమకూర్చాలని తెలిపారు.రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి మాట్లాడుతూ తుఫాను తీవ్రత అధికంగా ఉన్నందున అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. తుఫాను తీవ్రత తగ్గేవరకు హార్వెస్టింగ్ ప్రక్రియ నిలిపివేయాలని, హార్వెస్టింగ్ చేసిన ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రైతులు నష్టపోకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పత్తి కొనుగోలు కపాస్ కిసాన్ యాప్ ద్వారా చేయడం








జరుగుతుందని, ఈ యాప్ లో కౌలు రైతులు కూడా సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారుల సహాయంతో వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. వరి ధాన్యం, పత్తి రైతులు తేమ శాతం నిబంధనల ప్రకారం ఉండేలా చూసుకోవాలని, తేమ శాతాన్ని పెంచాలని కేంద్రానికి విజ్ఞప్తి చేయడం జరుగుతుందని తెలిపారు. సరిహద్దు జిల్లాల వారు అప్రమత్తంగా ఉండాలని, బయట రాష్ట్రాల నుండి వచ్చే వరి ధాన్యం,సోయాబీన్, కందులు, పెసలు అక్రమ రవాణా జరగకుండా పర్య వేక్షించాలని,రాష్ట్రంలోని అన్ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని, వర్షాల దృష్ట్యా ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి క్వింటాలుకు 2 వేల 369 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని, సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయలు అదనంగా అందించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పాలను కవర్లను అందుబాటులో ఉంచాలని, ధాన్యం తడవకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రెవిన్యూ విక్టర్, డిఎం శ్రీకాంత్,డి ఆర్ డి ఓ సురేందర్, మార్కెటింగ్ రమ్య, కో-ఆపరేటివ్ డిపార్ట్మెంట్ రామ్మోహన్, సివిల్ సప్లై వెంకటేష్, రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి లో 106 దరఖాస్తులు

**- జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ మండలాల నుండి వచ్చిన దరఖాస్తుదారుల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ స్వీకరించి సంబంధిత అధికారులకు ఇస్తూ అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి ఆయా శాఖలకు సంబంధించిన 106 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రక్తదానంతో ఆదర్శంగా నిలుస్తున్న దంపతులు వెన్నెల సృజన్

**రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవు**

**ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు**

**ఉమ్మడి జిల్లా ప్రతిని ధి నీలగిరి వార్త..**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కేబిఎస్ రక్తనిధి కేంద్రంలో పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు సృజన్ వెన్నెల దంపతులు రక్తదానం చేసి ఆదర్శంగా నిలవడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా విధులను నిర్వహిస్తున్న వెన్నెల ప్రతి సంవత్సరం తన జన్మదినం సందర్భంగా రక్తదానం చేయడమే కాకుండా దంపతులిద్దరూ రక్తదానం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని,రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని మానవతా దృక్పథంతో ఆపదలో ఉన్న వారికి సకాలంలో రక్తాన్ని అందజేయడానికి ముందుకు రావాలని, సకాలంలో రక్తం దొరకకపోతే ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు ఉంటాయని అన్నారు,రక్తదానం చేసిన దంపతులకు ప్రశంస పత్రాలను అభినందన జ్ఞాపికను అందజేసి అభినందించడం జరిగిందని, వీరిని స్ఫూర్తిగా తీసుకొని రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్యాతం సిద్ధరాములు,బ్లడ్ బ్యాంక్ సిబ్బంది వెంకటేష్,జీవన్ లు పాల్గొనడం జరిగింది.



# దళిత మహిళపై బీహార్‌కు చెందిన రైస్ మిల్ కార్మికులు అత్యాచారం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

పత్తి ఏరడానికి చేనులోకి నడుచుకుంటూ వెళుతున్న ఓ దళిత మహిళపై బీహార్ రాష్ట్రానికి చెందిన రైస్ మిల్‌లో పనిచేసే కార్మికులు అత్యాచారం చేసిన ఘటన కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం ఫర్ది పేట గ్రామంలో ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే... ఆదివారం మధ్యాహ్నం పత్తి చేనులో పత్తి ఏరడానికి వెళుతున్న దళిత మహిళను రైస్ మిల్‌లో పనిచేసే కార్మికులు రైస్ మిల్లుకు సమీపంలోనే కాపుకాసి రోడ్డు పక్క పొదల్లోకి లాక్కెళ్లి అత్యాచారానికి ఒడిగట్టారు. తీవ్ర రక్తస్రావంతో బాధపడుతున్న ఆమెను స్థానికులు కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తరలించారు. ఈ ఘటనపై సోమవారం ఉదయం దళిత సంఘాలు రైస్ మిల్లు వద్ద ఆందోళన నిర్వహించారు. అత్యాచారానికి ఒడిగట్టిన రైస్ మిల్ కార్మికులను అప్పగించాలని, బాధితురాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గతంలో కూడా బీహార్‌కు చెందిన రైస్ మిల్ కార్మికులు గ్రామంలో అమానవీయ ఘటనలకు పాల్పడ్డారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఘటనకు రైసుమిల్ యజమాని బాధ్యత వహించాలని వారు ఆందోళన చేశారు. దీంతో రైస్ మిల్లు యజమాని పోలీసులకు సమాచారం అందించడంతో బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీసులు ఘటన స్థలాన్ని సందర్శించి విచారణ ప్రారంభించారు.



# వారాల దేవయ్య నటనకు బంగారు నంది అవార్డు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

స్వాతి ఆర్ట్ క్రియేషన్స్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో సినిమా దూరదర్శన్ యూట్యూబ్ కళాకారులకు అవార్డుల ప్రధానం జరిగింది ఇందులో వేములవాడకు చెందిన వారాల దేవయ్య నటనకు గాను బంగారు నంది అవార్డు ప్రకటించారు కార్యక్రమంలో దర్శక నిర్మాత శ్రీ రేలంగి నరసింహారావు. సినీ దర్శకులు పసుపునురి శ్రీనివాస్ ప్రొడ్యూసర్ రామ్ సత్యనారాయణ మరియు అవార్డుల అధినేత కేవై గిరిరాజు ద్వారా వారాల దేవయ్య ను సత్కరించి బంగారు నంది అవార్డును అందజేశారు. ఇట్టి కార్యక్రమంలోఎంతో మంది పేద సినీ టీవీ కళాకారులకు అవార్డులు ఇచ్చి ప్రోత్సహిస్తు న్నందుకు గాను సంస్థ అధినేత కేవై గిరిరాజు కి వారాల దేవయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఘనంగా బిషప్ గెడ్డం విలియమ్స్ పుట్టినరోజు వేడుకలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం తుపాకలగూడెంలో, సంఘసంస్కర్త, ఎఫ్రాయిము గ్లోబల్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, క్రైస్తవ బోధకుడు డా. బిషప్ గెడ్డం విలియమ్స్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సేవే లక్ష్యంగా, కుల మతాలకు అతీతంగా, తమ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలను, విలియమ్స్ చేపడుతున్నారని, ప్రభుత్వ ఆసుపత్రికి ఆక్సిజన్ సిలిండర్లు, పేదలకు దుప్పట్లు, పాస్టర్లకు సహాయం, గ్రామంలో తాగునీటి వసతులు, పలు స్వచ్ఛంద కార్యక్రమాలు, చేస్తూ తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని, ఆయన సేవలకు గుర్తించి వివిధ సంస్థ నుండి అనేక అవార్డులను పొందారని తండ్రి ఆశయాలకు తగ్గట్టుగా, ఆయన కుమారుడు గెడ్డం మనిస్సే బాబు, కార్యచరణ ఉం దని,. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసు కున్న 4 విధానాన్ని వారు అమలు పరుస్తున్నారని, పోచవరం, రాగాలపల్లి, తుపాకులగూడెం, అభివృద్ధిలో వారు సహాయ సహకారాలు అందిస్తున్నారని వారి సేవలను కొనియాడారు. గెడ్డం బిషప్ విలియమ్స్ మాట్లాడుతూ తన పుట్టినరోజు కార్యక్రమానికి హాజరైన శాసనసభ్యులకు కూటమి నాయకులకు అభినందనలు తెలిపారు. తమ ట్రస్టు ద్వారా కొవ్వూరు నియోజకవర్గం లో అనేక సేవా కార్యక్రమాలు చేశామని భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని తమ ద్వారా కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి 17 డు ఆక్సిజన్ సిలిండర్ అందజేశామని నేను అన్ని వర్గాల అన్ని మతాలకు అన్ని



ప్రాంతాల వారికి చెందిన వాడిని అందరూ బాగుండాలి అందులో నేనుండాలి అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ట్రస్టు ద్వారా పదిమంది ఫ్యామిలీకి నియోజవర్గంలో పిహెచ్ఈ లకు వారి అవసరాలకు అనుగుణంగా రు 7 లక్షల అందజేశారు కార్యక్రమంలో, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరపనేని చిన్ని సొసైటీ అధ్యక్షులు అనపర్తి ప్రసాద్ గెడ్డం మధుబాబు గెడ్డం రాహుల్ హ్యూమన్ రైట్ కౌన్సిలర్ సభ్యురాలు కె. లక్ష్మి కూటమి నాయకులు, పలువుర్లు పాస్టర్లు భారీ సంఖ్యలో సంఘ సేవకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు ప్రజా ప్రయోజనాలకు ఉపయోగించాలి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి ప్రభుత్వ భూమి ని ప్రజా ప్రయోజనాలకు కాకుండా అన్యమత ప్రచార సంఘాలకు కట్టబెడితే సహించేది లేదని జిల్లా బిజెపి అధ్యక్షులు ఫిక్కీ నాగేంద్ర, నాయకులు పరిమి రాధ హెచ్చరించారు. తాళ్లపూడి మండల బిజెపి అధ్యక్షులు రామకృష్ణ పిలుపు మేరకు సోమవారం జిల్లా స్థాయి బిజెపి నాయకులు తాళ్లపూడి మండలం పోచవరం గ్రామానికి విచ్చేసారు. ఈ సందర్భం గా అన్యమతస్థులు వారి ట్రస్ట్ కోసం ఆక్రమించిన ప్రభుత్వ పోరంబోకు భూమి కొండ ప్రాంత స్థలాన్ని బిజెపి బృందం సందర్శించింది. అనంతరం వారు తాళ్లపూడి పోలీస్ స్టేషన్ కు, తహసీల్దారు కార్యాలయానికి వచ్చి అధికారులను కలిసి విషయాన్ని చర్చించారు. తాళ్లపూడి మండలం పోచవరం గ్రామం పంచాయతీ పరిధిలో ఉన్న రీ సర్వే నెంబర్ 264 కొండ భూమిలో 25 సెంట్ల లో మతపరమైన కట్టడం కట్టడం జరగగా, ఊరికి సేవ చేస్తాను కొండ పొలం రెండు ఎకరాలు ట్రస్ట్ కు ఇచ్చారని చేప్పి అక్కడ చెట్లు కొట్టి తొలగించేసారని దీనిపై గతంలో తహశీల్ధార్ కు ఓ పిర్యాదు చేశామని, మరోసారి కలిసి తక్షణ చర్యకు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. భూమి పై ఉన్న ఫిర్యాదును పరిశీలించాలని లేని పక్షం లో బిజెపి ఉద్యమ చేపడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా



ఉపాధ్యక్షులు బోడపాటి ముత్యాలరావు సీనియర్ నాయకులు కొమిరెడ్డి శ్రీనివాస్ మండల అధ్యక్షులు ఇండుగుల రామకృష్ణ వెలుగుబంటి బాలకృష్ణ గోకవరం జితేందర్ రవి కొండపాటి వెంకట సత్యనారాయణ మల్లిపూడి రాజేష్ ఉండవల్లి శ్రీను తిరుమల శెట్టి కృష్ణ మామ రంగయ్య బత్తుల విష్ణు బట్టు రమేష్ ఆర్.ఎస్.ఎస్ కార్యకర్త బొర్రా శ్రీరామ మూర్తి రాగోలపల్లి తుపాకులగూడెం పోచవరం గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరు నుండి కోసిగి రోడ్డు వేయాలని జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘం నాలుగోసారి కర్నూలు జిల్లా కలెక్టర్ కి వినతపత్రం

**కర్నూల్ అక్టోబర్ 27నీలిగిరి వార్త**

జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుమార్ మాదిగ నేడు కర్నూలు జిల్లా కలెక్టర్ గారిని కలిసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నుండి వయా గొల్లల దొడ్డి, జగ్గాపురం, కంపాడు, బాపురం, మురవని, కమ్మలదిన్నె, జాలవడి, మాలపల్లి,కోసిగిల వరకు 20 సంవత్సరాలనుండి గుంతల రోడ్డుతో ప్రయాణికులు నరకయాతన అనుభవిస్తున్న పట్టించుకోని ఎమ్మిగనూరు, మంత్రాలయం డిఈఏఈ లుపై చర్యలు తీసుకొని, తక్షణమే రోడ్డు వేసి, ప్రజా సమస్యల పరిష్కార అర్జీని బాధితులకు తెలియకుండా పరిష్కారం అయిందని తప్పుడు సమాచారం పంపిస్తున్న పైన పేర్కొన్న అధికారులపై విచారణ జరిపి సస్పెండ్ చేయాలని మాడ్లడి, కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నుండి వయా గొల్లల దొడ్డి, జగ్గాపురం, కంపాడు, బాపురం, మురవని,కమ్మలదీన్నే, జాలవడి, మాలపల్లి,కోసిగి వరకు గత 20 సంవత్సరముల నుంచి తారు రోడ్డు గుంతల మయంగా మారి, గర్భవతులకు, అత్యవసర చికిత్స పొందే వారికి, ఉరుకుంద ఈరన్న స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు, ఈ రోడ్డు చాలా శాపంగా మారి పోయింది. ఎంతోమంది ఈ రోడ్డు బాగా లేకపోవడంతో ప్రయాణానికి ఆల స్యమై, ఎన్నో ప్రమాదాలు జరిగి, చాలామంది కూడా మరణించడం జరిగింది.దీనిపైన పలుమార్లు ప్రజా సంఘాలు, నాయకులు, ధర్నాలు, అర్జీలు ఇచ్చినప్పటికైన ఎమ్మిగనూరు, మంత్రాలయం డి ఈ ఏఈ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తూ, మొద్దు నిద్రపోతూ, ప్రజా సమస్యల పరిష్కార అర్జీని బాధితులకు తెలియకుండా తప్పుడు సమాచారాన్ని అందిస్తూ,ఇటు వెళ్లే



ప్రయాణికులు వేలాదిమంది రోజు అయ్యే దేవుడా ఈ రోడ్డుకి ఎప్పుడు మోక్షం వస్తుందని, దేవుడే ఈ రోడ్డు నుండి రక్షించాలని మొరపెట్టుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ అయిన తమరు జోక్యం చేసుకొని ఎమ్మిగనూరు, మంత్రా లయం చర్యలు తీసుకొని, తక్షణమే ఎమ్మిగనూరు నుండి కోసిగికి వెళ్లే తార్ రోడ్డును వేసి, ప్రయాణికులు ప్రాణాలను కాపాడాలని మాట్లాడడం జరిగింది.

# ఎమ్మిగనూరు నవోదయ కోచింగ్ సెంటర్లపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్

## విద్యార్థి సంఘాల ఫిర్యాదు మేరకు పది రోజుల్లో కోచింగ్ సెంటర్లు ను మూసివేస్తామని హామీ ఇచ్చిన కలెక్టర్ సిరి

**కర్నూల్ అక్టోబర్ 27నీలగిరి వార్త**

ఎమ్మిగనూరు పట్టణంలో అక్రమంగా నిర్వహిస్తున్నటువంటి నవోదయ కోచింగ్ సెంటర్లపై విచారణ జరిగి నెలలు గడుస్తున్న పట్టించుకోని డీఈవో పై చర్యలు తీసుకుని నవోదయ కోచింగ్ సెంటర్లను మూసివేయాలంటూ ఈరోజు విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కర్నూల్ కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది కావున కలెక్టర్ గారు దీనికి స్పందించి డీఈఓ గారిని పిలిచి ఆయన పైన ఆగ్రహానికి గురి కావడం జరిగింది మీరు పది రోజుల్లో గా ఆ నవోదయ కోచింగ్ సెంటర్లలో ఎంతమందివిద్యార్థులు ఉన్నారో వారు ఏ ఏ పాఠశాలలో చదువుతున్నారో ఆయా పాఠశాల హెచ్ఎంలకు ఎంఈఓ ల ద్వారా నోటీసులు జారీ చేయమని అదేవిధంగా అక్రమంగా నడుపుతున్న ఆ కోచింగ్ సెంటర్ యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయమని ఆమె ఆదేశించడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు అఫ్రిది ఉదయ్ శేఖర్ రఘునాథ్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రాణాలతో వ్యాపారం చేస్తూ నా విక్టరీ,టాపర్, విన్నర్, గురు, సాయివిజ్ఞాన్, వి,ఆజాద్ తదితర నవోదయ కోచింగ్ సెంటర్లు విద్యార్థుల ప్రాణాలను హరించి వేస్తున్నారు అని కాకుండా ఈ కోచింగ్ సెంటర్లలో విద్యార్థులను చాలా మానసికా ఉల్లాసాన్ని దూరం చేసి తమ స్వలాభం కోసం తమ జేబులను నింపుకోవడానికి విద్యార్థుల ను ఇబ్బంది పెడుతూన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇవే కాకుండా విద్యార్థులకు సరైన వసతి మరియు నాణ్యమైనభోజనం కల్పించ కపోయిన విద్యార్థుల తల్లిదండ్రుల



దగ్గర నుండి 70 వేల నుండి 80 వేల వరకు వసూలు చేస్తూ విద్యార్థులు తల్లిదండ్రులను మోసం చేయడం జరుగుతుందని మరియు పాఠశాల సమయంలో పాఠశాలల్లో ఉండాల్సిన విద్యార్థులు ఈ కోచింగ్ సెంటర్ లో ఉండడం జరుగుతుందని ఇది ప్రభుత్వా నియమ నిబంధనల ప్రకారం బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలి అని ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలు చేస్తూ ఉంటే వారు మాత్రం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడడం సరికాదు అని వారు హెచ్చరించారు ఇకనైనా అధికారులు స్పందించి ఈ కోచింగ్ సెంటర్ల దందాను మరియు కోచింగ్ సెంటర్లను సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో మరిన్ని ఉద్యమాలకు పూనుకుంటామని వారు హెచ్చరించారు

# రుణ సదుపాయని ఉపయోగించుకోవాలి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



కొవ్వూరు మండలం ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం ద్వారా అర్హత ఉన్న వారికి ఇల్లు నిర్మించుకోవడానికి రుణ సదుపాయాన్ని ఉపయోగించుకోవాలని ఏఎంసీ డైరెక్టర్ జొన్న బాలకృష్ణ అన్నారు జొన్న బాలకృష్ణ మాట్లాడుతూ ఐ పంగిడి గ్రామంలో కొన్ని సంవత్సరాల నుండి ఇల్లు కట్టుకోలేని పరిస్థితుల్లో ఉన్నవారికి కేంద్రం మరియు కూటమి ప్రభుత్వం ద్వారా మంజూరు చేయబడిన గృహాలకు సచివాలయం సిబ్బందితో వెళ్లి అర్హులైన వారి ఇంటికి వెళ్లి రుణ సదుపాయం గురించి తెలియజేసి అప్లై చేయించడం జరిగింది అలాగే ఇంకా ఐ పంగిడి దేచర్ల గ్రామాలలో ఉన్నవారికి కూడా స్వయంగా దగ్గరికి వెళ్లి వారి కలలను నెరవేరుస్తామని కూటమి ప్రభుత్వం ద్వారా హామీ ఇవ్వడం జరిగింది అని అన్నారు ఈ కార్యక్రమంలోఐ పంగిడి దేచర్ల టిడిపి సీనియర్ నాయకులు కొవ్వూరు మండల తెలుగు యువత అధ్యక్షులు మరియు ఏఎంసి డైరెక్టర్ జొన్న బాలకృష్ణ బూత్ ఇంచార్జ్ పాలడుగుల శ్రీనివాస్ ఐటీడీపీ సిరిబొమ్మల నరేష్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చౌటుపల్లి వీర్రాజు జొన్నకూటి గంగాజలం కొనకళ్ళ సత్యనారాయణ పోలోతు రమేష్ కొనకళ్ళ రాజేష్ కోమటి శ్రీను ఆతుకూరి నాగేంద్ర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సత్రం వివాదం ఎట్టకేలకు ముగిసింది

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి లోని బస్టాండ్ లో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్య వైశ్య సత్రం విషయం లో పేరు మార్పు, ఆర్యవైశ్య సత్రం లో మాంసాహారం వండుతున్నారన్న విషయాలపై సంవత్సర కాలంగా వివాదం జరుగుతోంది. తాళ్లపూడి ఆర్య వైశ్య సంఘం, సత్రం కమిటీ సభ్యులు కలిసి ఏక అభిప్రాయానికి వచ్చి కుల దైవము వాసవి మాత పేరు, ఆర్యవైశ్యుల పేరు, విలువైన స్థలాన్ని దానం గా ఇచ్చిన కల్లూరి రామభద్ర ఛయనులు పేరు, నిర్వాహకులు కంకిపాటి వంశీకులు పేర్లు ఉండేలా గ్రామం లో అందరి సహకారం తో ముందుకు వెళ్లేందుకు అంగీకారం తో సమస్య పరిష్కారం అయ్యిందని ఆర్యవైశ్య గౌరవ అధ్యక్షులు సింహాద్రి,జనార్ధన్ రావు, తాళ్లపూడి సంఘ అధ్యక్షులు యాండపల్లి శేఖర్ మరియు సత్రం కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య యువజన సభ్యులు పాల్గొన్నారు.



# బియ్యం లోడ్ లారీ బోల్తా

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం కాపవరం సమీపంలో సోమవారం బియ్యం లోడుతో వెళ్తున్న లారీ బోల్తా పడింది. నల్గొండ నుండి కాకినాడ వైపుకు సోనా మైసూర్ రైస్ వేసుకుని వెళ్తున్న టీజీ 05 %ు%6359 16 చక్రాల లారీ డ్రైవర్ పి శీను నిద్రమత్తు కారణంగా సడన్ బేక్ వేయడం వల్ల లారీ అదుపుతప్పి బోల్తా పడింది డ్రైవర్ తలకు తీవ్ర గాయం అయిందని108 అంబులెన్స్ లో రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి తరలించినట్టు రూరల్ ఎస్సై శ్రీహరి తెలిపారు.



# కొవ్వూరులో గంజాయి పట్టివేత

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : గామన్ బ్రిడ్జి వద్ద భారీగా గంజాయి తరలిస్తుండగా ముగ్గురు వ్యక్తులను ఎక్సైజ్ అధికారులు , పోలీసులు దాడిచేసి పట్టుకుని అరెస్ట్ చేశారు. ఒరిస్సా లో కొనుగోలు చేసిన గంజాయిని తమిళనాడు కోయంబత్తూర్ కి తరలిస్తుండగా కొవ్వూరు గామన్ వంతెన పై కొవ్వూరు ఎక్సైజ్ శాఖ అధికారులు ఆదివారం పట్టుకున్నారు. కొవ్వూరు గామన్ వంతెన పై గంజాయిని మార్చుతున్నట్టు ఎక్సైజ్ జి. సత్యనారాయణ కు అందిన సమాచారంతో దాడులు నిర్వహించామని 86 ప్యాకెట్ లో ఉన్న 172 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని వీటి విలువ 8 లక్షలు ఉంటుందని అంచనా వేసామని ఎక్సైజ్ శాఖ అధికారి సిహెచ్ లావణ్య తెలిపారు. సీఐ సత్యనారాయణ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా వై రామవరం మండలం డొంకరాయి నుంచి కొవ్వూరు వరకు ఆటోలో గంజాయిని తరలించి గామన్ వంతెన పై ఆటో నుంచి లారీలో మారుస్తుండగా పట్టుకున్నామని లారీడ్రైవర్ ఎం మాణిక్యం క్లీనర్ రాయర్ దేవర ఆటో డ్రైవర్ బి కుమార్ ను అరెస్టు చేశామని లారీని, ఆటోని సీజ్ చేసామని తెలిపారు.



# తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి... ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మొంథా' తుఫాన్ తీవ్రత ఎక్కువగా ఉంటుందన్న నేపథ్యంలో ప్రజల రక్షణార్ధం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం కొవ్వూరు మండలం లోని లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను ఎమ్మెల్యే నేరుగా కలిసి అప్రమత్తం చేసారు. తుఫాన్ నేపథ్యంలో కొవ్వూరు మండలం వాడపల్లి, బంగారం పేట, మద్దూరు లంక, చిగురు లంక, బ్రిడ్జిపేట లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'మొంథా' తుఫాన్ ప్రభావంతో ఒక్క ప్రాణ నష్టం జరగకుండా, అన్ని జాగ్రత్తలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుందని, ప్రజలను అప్రమత్తం చేస్తూ అధికారులు విధులు నిర్వహిస్తున్నారని, తుఫాను ప్రభావంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా, ఆస్తి నష్టం వీలైనంత మేరకు తగ్గించేలా అన్ని చర్యలు తీసుకుంటాన్నామని తెలిపారు. ఎంపీపీ కాకర్ల నారాయుడు, సూరపనేని చిన్ని, ఎన్డీఏ కూటమి నాయకులు, ఎమ్మార్వో దుర్గాప్రసాద్, ఇతర ప్రభుత్వ శాఖ అధికారులు ఉన్నారు

